భర్తృహరి నీతి శతకము
రూ॥40/-
పేజీలు:48
నవచేతన పబ్లిషింగ్ హౌస్
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

బిజెపి దూకుడుకు 'పెద్దసారే' కారణమా?
జాతీయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం
కాళేశ్వరం ఎందుకు కూలిపోయిందో చర్చకు సిద్ధమా?
తెలంగాణపై బిజెపి మంత్రులకు పట్టింపు లేదు
లోపలి పేజీల్లో

సంపుటి 08, సంచిక: 90 | శుక్రవారం | 28-02-2025 | కరీంనగర్ Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00

## పుణేలో అత్యాచార ఘటనపై..

# నిరసన జ్వాల

### 26ఏళ్ల యువతిపై బస్సులో అత్యాచారం
### జాతీయ మహిళా కమిషన్ సీరియస్
### మహారాష్ట్ర డిజిపికి లేఖ



**న్యూఢిల్లీ :** పుణేలో వెలుగుచూసిన అత్యాచార ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఈ అత్యాచార ఘటనపై జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సిడబ్ల్యు) మహారాష్ట్ర డిజిపికి రాసిన లేఖలో మూడు రోజుల్లో పోలీసులు తీసుకున్న చర్యలపై ఒక నివేదికను అందజేయాలని కోరింది. మహారాష్ట్ర స్టేట్ ఆర్‌టిసి బస్సులోపల జరిగిన ఈ అత్యాచార నిందితుడి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపుచర్యలు చేపట్టారు. పరారీలో ఉన్న నిందితుడికి సంబంధించిన సమాచారం అందించిన వారికి రూ.ఒక లక్ష రివార్డును ప్రకటించారు. సంఘటన వివరాలలోకి వెళితే..మహారాష్ట్రలోని పుణేలో అత్యంత రద్దీగా ఉండే బస్ స్టేషన్‌లలో ఒకటైన స్వర్‌గేట్ బస్‌స్టాండ్‌లోని ఒక బస్సులో 26ఏళ్ల యువతిపై నేరచరితుడైన ఒక వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. మంగళవారం ఉదయం ఈ దారుణం జరిగింది. అత్యాచారానికి పాల్పడ్డ వ్యక్తి దత్తాత్రేయ రామ్‌దాస్ గాడే (36)అని పోలీసులు అనుమానిస్తున్నారు. బస్టాండ్‌లో స్వగ్రామానికి వెళ్లేందుకు సతారా జిల్లా ఫల్టాన్ బస్సుకోసం ఉదయం 5.45గంటలకు నిరీక్షిస్తున్న సమయంలో యువతి వద్దకు వచ్చిన నిందితుడు 'దీదీ' (సోదరి) అని సంబోధిస్తూ మాటలు కలిపాడు. బస్సు మరొక ప్లాట్‌ఫారం వద్ద ఆగుతున్నదని ఆమెను తీసుకువెళతానంటూ బస్‌స్టేషన్ ప్రాంగణంలోనే పార్కింగ్ చేసి ఉన్న 'శివ్ షాహి ఎసి' బస్సువద్దకు తీసుకెళ్లాడు. బస్సులో లైట్లు వెలగడం లేదని అనుమానంతో తటపటాయిస్తున్న యువతిని లోపల ప్రయాణికులు నిద్రపోతున్న కారణంగా లైట్లు వెలగడంలేదని, బస్‌ఫుట్‌బోర్డ్‌పైకి ఎక్కి లోపల టార్చ్ వేసి చూడండి నమ్మించడంతో లోపలకు వెళ్లింది. వెంటనే బస్సులోపలకు ఎక్కిన ఆ వ్యక్తి యువతిపై అత్యాచారం చేసి, అక్కడనుంచి పారిపోయాడని పోలీసులకు యువతి ఫిర్యాదు చేసింది. సిసిటివి ఫుటేజీ ఆధారంగా యువతితో పాటు నడుచుకుంటూ బస్సులోకి వెళ్లిన సదరు నిందితుడిని దత్తాత్రేయ రామ్‌దాస్ గాడేగా గుర్తించినట్లు డిసిపి సమర్తనా పాటిల్ విలేకరులకు తెలియజేశారు. గాడే పై అనేక చోరీ, చైన్‌స్నాచింగ్ తరువాయి 2లో

## చెరుకు తోటలో నిందితుడు డ్రోన్లతో గాలింపు



బస్సులో యువతిపై అత్యాచారం చేసిన నిందితుడి ఒక చెరుకు తోటలో దాక్కున్నట్లు సమాచారం అందడంతో డ్రోన్లు, జాగిలాలతో అన్వేషణ సాగిస్తున్నట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. పోలీసులు 13 ప్రత్యేక బందాలను ఏర్పాటు చేశారు. నిందితుడి ఫొటో విడుదల చేసిన పోలీసులు ఆచూకీ చెప్పిన వారికి రూ.లక్ష రివార్డు ప్రకటించారు. నిందితుడు దత్తాత్రేయ రాందాస్ కూరగాయల ట్రక్కులో దాక్కొని పోలీసుల నుంచి తప్పించుకొని స్వస్థలానికి వెళ్లి... అక్కడ దుస్తులు, బూట్లు మార్చుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. అతడి కుటుంబ సభ్యులు, తెలిసిన వారితోనూ మాట్లాడినట్లు సమాచారం. యువతిపై దారుణానికి పాల్పడిన నిందితుడిని వదలిపెట్టేది లేదని డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే అన్నారు.

## రాష్ట్రాలకు కేంద్రం షాక్?

41శాతం నుంచి 40శాతానికి తగ్గించే యోచన
16వ ఆర్థిక సంఘానికి సూచించనున్న కేంద్రం



### పన్నుల వాటాలో కోత దిశగా మోదీ సర్కార్ అడుగులు

**న్యూఢిల్లీ:** ఓపక్క పన్ను వాటాలను పెంచాలని రాష్ట్రప్రభుత్వాలు కోరుతుంటే... మరో పక్క కేంద్రంలోని మోదీ సర్కారు రాష్ట్రాలకు చెందాల్సిన పన్ను ఆదాయ వాటాలను తగ్గించాలని చూస్తోంది. సమాఖ్య పన్ను ఆదాయంలో రాష్ట్ర ప్రభుత్వాల వాటాను తగ్గించాలని కేంద్రప్రభుత్వం యోచిస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ మేరకు కేంద్రంలోని మోదీ సర్కారు ఆర్థిక సంఘానికి సూచించనున్నట్లు తెలిసింది. పన్ను వాటాలపై ఆర్థికవేత్త అరవింద్ పనగారియా నేతృత్వంలోని 16వ ఆర్థిక సంఘం 2026–27 ఆర్థిక సంవత్సరం నుండి అమలు చేయడానికి అక్టోబర్ 31 నాటికి దాని సిఫార్సులను సమర్పిస్తుంది. ఈ క్రమంలో రాష్ట్రాలకు వెళ్లే పన్నుల వాటాను ప్రస్తుత 41% నుండి కనీసం 40%కి తగ్గించాలని ఆర్థిక సంఘానికి కేంద్ర ప్రభుత్వం సిఫార్సు చేయనున్నట్లు తెలిసింది. మార్చి ఆఖరుకు కేంద్ర మంత్రివర్గం ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపి, ఆ తర్వాత ఆర్థిక సంఘానికి పంపే అవకాశం ఉంది. రాష్ట్రాల నుంచి వచ్చే పన్ను ఆదాయంలో 1% పెరుగుదల వల్ల ప్రస్తుత సంవత్సరానికి అంచనా వేసిన పన్ను వసూళ్ల ఆధారంగా కేంద్ర ప్రభుత్వానికి దాదాపు రూ.35వేల కోట్ల అదనపు ఆదాయం రావచ్చు. వ్యక్తిగత వార్షికాదాయ తరువాయి 2లో

## ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

- రెండు టీచర్ ఎమ్మెల్సీ స్థానాల్లో భారీగా ఓటింగ్
- నల్లగొండ–వరంగల్–ఖమ్మంలో 93.55శాతం
- కరీంనగర్–మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్‌లో 85.12 శాతం
- పట్టభద్రుల నియోజకవర్గంలో 64 శాతం

ప్రజాపక్షం/నల్లగొండ/కరీంనగర్



రాష్ట్ర వ్యాప్తంగా మూడు శాసనమండలి నియోజకవర్గాలకు గురువారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం శాసనమండలి ఉపాధ్యాయ నియోజవర్గంలో 93.55 శాతం ఓట్లు పోలయ్యాయి. ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో రెండు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యాయ నియోజకవర్గంలో 85.12 శాతం ఓట్లు పోలవ్వగా, పట్టభద్రుల నియోజకవర్గంలో 63.09 శాతం ఓటింగ్ వేశారు. రెండు ఉపాధ్యాయ నియోజకవర్గాలలో కూడా ఉపాధ్యాయులు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం నాలుగు గంటలకు ముగిసింది. ప్రాధాన్యతా క్రమంలో ఓటింగ్ ఉండడంతో ఓటు వేసేందుకు కొంత సమయం పట్టింది. మార్చి మూడవ తేదీన మూడు శాసనమండలి నియోజవర్గాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు జరగనుంది. ఆ రోజు అర్ధరాత్రి వరకు ఫలితాలు వెలువడే అవకాశం ఉంది.



## రెస్క్యూ ఆపరేషన్ మూడు రోజుల్లో పూర్తి

### రెండు, మూడు నెలల్లో ఎస్‌ఎల్‌బిసి పనులు పునఃప్రారంభిస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ ప్రతినిధి

దేశంలోని నిష్ణాతులతో రెండు, మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేయనున్నట్లు, మూడు నెలల్లో తిరిగి సొరంగ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్ ఎల్ బి సి క్యాంప్ కార్యాలయం దగ్గర అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావుతోకలిసి గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గురువారం ఉదయం దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కటింగ్ నిపుణుల బృందాన్ని తరువాయి 2లో

### ఎమ్మార్ ప్రాపర్టీస్ వివాదాల పరిష్కారానికి

## న్యాయ నిపుణులతో కమిటీ

### అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం



ప్రజాపక్షం / హైదరాబాద్

తెలంగాణలో వివిధ ప్రాజెక్టులపై సుదీర్ఘ కాలంగా పెండింగ్ ఉన్న ఎమ్మార్ ప్రాపర్టీస్ కేసులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించేందుకు 2015లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఆనాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన మరో కమిటీ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ ప్రాజెక్టులలో న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్యపూర్వకంగా పరిష్కారం చేసుకోవడానికి యుఎఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని ఎఎంఆర్ సంస్థ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి అమోదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ తరువాయి 2లో

## బిజెపి నేతలవి పచ్చి అబద్ధాలు

### 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అడిగితే కేంద్రం ఇచ్చింది 7.29 లక్షల మెట్రిక్ టన్నులే
### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ప్రజాపక్షం/హైదరాబాద్



రాష్ట్ర బిజెపి నేతలు పచ్చి అబద్ధాలను మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేస్తున్నారని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం రాష్ట్రానికి కేటాయించిన మేర యూరియాను సరఫరా చేయకుండా రాష్ట్ర రైతాంగాన్ని ఇబ్బందుల పాలు చేస్తుంటే ఒత్తిడి తేవాల్సిన రాష్ట్ర బిజెపి నాయకులు కేంద్రానికే వత్తాసు పలుకుతూ రాష్ట్ర ప్రభుత్వంపై తప్పుడు ప్రచారానికి పాల్పడడం, ఇందుకు బిఆర్ఎస్ వంత పాడుతూ రైతులను అయోమయానికి గురి చేయడం విచారకరమన్నారు. యాసంగి 2024 సీజను ప్రారంభం మొదలు ఇప్పటి వరకు కేంద్రం రాష్ట్రానికి పంపించిన యూరియా పూర్తి వివరాలను మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ యాసంగి సీజన్‌కు రాష్ట్ర వ్యాప్తంగా 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాఅవసరమవుతాయని తరువాయి 2లో



## ఎస్‌ఎల్‌బిసికి బిఆర్‌ఎస్ నేతలు

### టన్నెల్‌లోకి అనుమతించని పోలీసులు
### సలహాలిస్తాం : హరీశ్‌రావు
### హరీశ్ సలహాలు అవసరం లేదు : మంత్రి ఉత్తమ్

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ ప్రతినిధి

ప్రమాదం జరిగిన ఎస్‌ఎల్‌బిసి టన్నెల్‌లోపలికి వెళ్ళేందుకు ప్రయత్నించి బిఆర్‌ఎస్ నాయకులు హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి, వి.శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డిలతో పాటు పలువురిని గురువారం నాడు పోలీసులు అనుమతించలేదు. ఎస్‌ఎల్‌బిసి బయట హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ టన్నెల్‌లోకి వెళ్లేందుకు, అక్కడున్న మంత్రిని కలిసి మాజీ ఇరిగేషన్ మంత్రిగా సలహాలు ఇచ్చేందుకు తమకు అనుమతి ఇవ్వలేదన్నారు. ఆరు రోజుల తర్వాత తీసింది కేవలం తట్టెడు మట్టి మాత్రమేనని, 8 మంది ప్రాణాలు కాపాడటం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. దీనికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రతిస్పందిస్తూ హరీశ్‌రావు సలహాలు అవసరం లేదని, ఆయన నీటిపారుదల మంత్రిగా ఉన్నప్పుడు సరిగా పనిచేస్తే ఎస్‌ఎల్‌బిసి ఎప్పుడో పూర్తయ్యేదన్నారు. బిఆర్‌ఎస్ నేతలు పొలిటికల్ డ్రామా చేసి పోయారని అన్నారు.

## ముందు తాగునీటికి ప్రాధాన్యం

### ఉభయ రాష్ట్రాలకు కృష్ణానదీ యాజమాన్య బోర్డు సూచన

ప్రజాపక్షం/హైదరాబాద్

తమకు 63 టిఎంసిలు నీరు కావాలని తెలంగాణ అధికారులు, 55 టిఎంసిల నీరు కావాలని ఆంధ్ర ప్రదేశ్ అధికారులు పట్టుబట్టారు. అయితే ఎండకాలం నేపథ్యంలో ముందు తాగునీటికి ప్రాధాన్యతను ఇవ్వడంతో పాటు ఇరు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న పంటలను దృష్టిలో ఉంచుకొని ఉన్న నీటిని జాగ్రతగా సద్వినియోగంచేసుకోవాలని ఉభయ రాష్ట్రాల అధికారులకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్ సూచించారు. హైదరాబాద్ లోని జలసౌధలో తరువాయి 2లో

## ఉత్తమ యూనివర్సిటీగా వీరనారి చాకలి ఐలమ్మ వర్సిటీ

### తీర్చిదిద్దుతామని డిప్యూటీ సిఎం భట్టి ఉద్ఘాటన

ప్రజాపక్షం/హైదరాబాద్



వీరనారీ చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించనున్న భవనాలు రాబోయే తరాలకు వారసత్వ కట్టడాలుగా చరిత్రలో మిగిలిపోయేలా ఉండాలని, అందుకు వీలుగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న హెరిటేజ్ బిల్డింగ్స్‌ను పరిరక్షించి, పునరుద్ధరిస్తామన్నారు. 'వీరనారీ చాకలి ఐలమ్మ యూనివర్సిటీ'ని దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దుతామన్నారు. హైదరాబాద్‌లోని 'వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ'ని (కోటి ఉమెన్స్ కాలేజ్) ఆయన సందర్శించారు. మహిళా విద్యార్థులకు కావాల్సిన తరగతి గదులు, తరువాయి 2లో

### కేరళ సిపిఐ నేత, మాజీ ఎమ్మెల్యే

## పి.రాజు మృతి



**కొచ్చి:** సిపిఐ సీనియర్ నాయకుడు, కేరళ మాజీ శాసనసభ్యుడు పి.రాజు (73) మృతి చెందారు. ఆయన కొచ్చిలోని రినై మెడిసిటీలో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. రాజు సిపిఐ కేరళ రాష్ట్ర సమితి సభ్యుడు. ఎర్నాకులం జిల్లా కార్యదర్శిగా అనేక సంవత్సరాలు పనిచేశారు. 1951 జులై 18న ఎన్.శివన్ పిల్లయ్ (మాజీ ఎమ్మెల్యే), సి.చెల్లమ్మ దంపతులకు రాజు జన్మించారు. పార్టీలో తరువాయి 2లో

## వికసిత్ భారత్‌తో ప్రజల జేబులు ఖాళీ

### మోదీ సర్కారుపై ఖర్గే విమర్శలు



**న్యూఢిల్లీ :** మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని మోదీ చెబుతున్న వికసిత్ భారత్ ద్వారా దేశ ప్రజల జేబులు ఖాళీ అవుతున్నాయని ఆరోపించారు. కొందరు సంపన్నుల ఖజానా నింపుతోందన్నారు. ఖర్చు చేసేందుకు కోట్లాది మంది ప్రజల వద్ద అదనపు ఆదాయం లేదని ఖర్గే చెప్పారు. భారత్ సుంకాలు, వాణిజ్య అడ్డంకులను ఎదుర్కొంటోందని ఆయన వ్యాఖ్యానించారు. 'మోదీజీ... ఖర్చు చేయడానికి కోట్లాది భారతీయులకు అదనపు ఆదాయం లేదు. దేశ జీడీపీలో 60 శాతం ప్రజలు ఖర్చు చేయడంపైనే ఆధారపడి ఉంది. కానీ, దేశంలో 10 శాతం మంది మాత్రమే ఆర్థిక వద్ధి, వినియోగాన్ని పెంచుతున్నారు. మిగిలిన 90 శాతం మంది నిత్యం అవసరమయ్యే వస్తువులను కొనుగోలు చేయలేకపోతున్నారు' అని 'ఎక్స్' వేదికగా ఖర్గే పేర్కొన్నారు. 'పన్ను చెల్లిస్తున్న ప్రజల్లో 50 శాతం మందికి దశాబ్ద కాలంలో వేతన పెరుగుదల ఆగిపోయింది. గ్రామీణ వేతనాల పెరుగుదలలోనూ అంతే. కేంద్రంలోని ఎన్డీయే విధానాలు అందరి ఆదాయాలు పెంచడంలో విఫలమయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా భారత్ సుంకాలతో పోరాడుతోంది. వాణిజ్యంలోనూ అడ్డంకులున్నాయి. నిరుద్యోగం ఊబిలో యువత చిక్కుకుపోయింది. ద్రవ్యోల్బణం పీడిస్తోంది. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సామాన్యులకు ఎలాంటి ప్రయోజనాలు దక్కలేదు. మీరు చెబుతున్న వికసిత్ భారత్ సాధారణ ప్రజల జేబులు ఖాళీ చేస్తోంది. కొంతమంది సంపన్నుల ఖజానా నింపుతోంది' అని మల్లికార్జున ఖర్గే విమర్శించారు.

### పిసి ఘోష్ కమిషన్ విచారణ

## తిరిగి ప్రారంభం

### రిటైర్డ్ ఈఎన్‌సిలపై ప్రశ్నల వర్షం
### మురళీధర్ రావుపై ఛైర్మన్ అసహనం

ప్రజాపక్షం/హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పిసిఘోష్ కమిషన్ విచారణను మరింత వేగవంతం చేసింది. హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణభవన్‌లో కమిషన్ కార్యాలయంలో గురువారం బహిరంగ విచారణ పునఃప్రారంభమైంది.ఇందులో భాగంగా రిటైర్ట్ ఈఎన్‌సి మురళీధర్ రావు, కాళేశ్వరం మాజీ ఈఎన్‌సి నల్ల వెంకటేశ్వర్లు, గజ్వేల్ ఈఎన్‌సి హరి రామ్, మాజీ ఈఎన్‌సి సిడిఓ తరువాయి 2లో

# నాటో సభ్యత్వం గురించి మర్చిపోండి

## ఉక్రెయిన్‌కు షాకిచ్చిన ట్రంప్

**వాషింగ్టన్ :** నాటోలో సభ్యత్వం పొందాలన్న విషయాన్ని ఇక ఉక్రేన్ మరచి పోవాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నారు. ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో వైట్‌హౌస్‌లో సమావేశం కావడానికి కొద్దిగంటల ముందుగా ట్రంప్ పాత్రికేయుల ప్రశ్నలకు జవాబిస్తూ పైవిధంగా చెప్పి షాక్ ఇచ్చారు. నాటో సభ్యత్వం ఉక్రేన్‌కు ఇవ్వకూడదని రష్యా అధ్యక్షుడు పుతిన్ డిమాండ్ చేస్తున్నారు. ఉక్రేన్‌కు పూర్తి భద్రత కావాలంటే నాటోలో సభ్యత్వం ఉండాలని జెలెన్స్కీ కోరుకుంటున్నారు. నాటోను రష్యా సరిహద్దుల దిశగా విస్తరించడం కోసమే యూరోపియన్ యూనియన్ కుట్ర చేస్తోందన్నది పుతిన్ ప్రధాన వాదన. ఉక్రేన్‌లో యుద్ధ విరమణకు జెలెన్స్కీ జోక్యం, యూరోపియన్ యూనియన్ భాగస్వామ్యం లేకుండా పుతిన్–ట్రంప్ మధ్య జరుగుతున్న సంప్రదింపులు, సన్నాహాలు ఒకవైపు జరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ పాత్రికేయులతో మాట్లాడుతూ నాటోలో చేరేవిషయం మరచిపోవాలని జెలెన్స్కీతో భేటీకి ముందుగానే చెప్పేశారు. నాటో సభ్యత్వం ఇస్తే, తన పదవికి రాజీనామా చేస్తాననీ, శాంతి ఏర్పడుతుందనుకుంటే అధ్యక్ష పగ్గాలను వదులుకుంటాననీ ఉక్రేన్‌లో యుద్ధం మూడేళ్ళు పూర్తయిన సందర్భంగా జరిగిన సదస్సులో జెలెన్స్కీ చెప్పారు. ''నాటో గురించి మీరు మర్చిపోండి. అసలు ఈ యుద్ధమంతా దీని గురించే మొదలైంది'' అన్నారు. రష్యా స్వాధీనంలో ఉన్న భూభాగంలో సాధ్యమైనంత ఎక్కువే ఉక్రెయిన్ తిరిగి అప్పగించేందుకు సహకరిస్తారని ట్రంప్ చెప్పారు. ఐతే మరోవైపు రష్యామాత్రం ఇందుకు భిన్నంగా స్పందించింది. ఒకసారి స్వాధీనంమైన భూభాగం ఇక తమదేననీ, దానిని తిరిగి ఎవ్వరికీ ఇచ్చే ప్రసక్తిలేదని స్పష్టం చేసింది.

**నేడు ట్రంప్–జెలెన్స్కీ భేటీలో ఉక్రేన్ నిక్షేపాలపై సంతకాలు!**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్స్కీ శుక్రవారం నాడు వైట్‌హౌస్‌లో సమావేశం కానున్నారు. ఉక్రేన్‌లో విలువైన ఖనిజ నిక్షేపాలను అమెరికా కార్పొరేట్ సంస్థలకు స్వాధీనం చేసే ఒక ఒప్పందంపై ఈ సమావేశంలో సంతకాలు జరుగుతాయని అందరూ అంచనావేస్తున్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని ఉక్రేన్ ఉపప్రధానమంత్రి చూచాయిగా ఖరారు చేశారు. ట్రంప్ కూడా ఈ వారంలోనే ఖనిజ నిక్షేపాలను తమకు స్వాధీనం చేసే ఒప్పందంపై దాదాపు ఒప్పందం కుదురుతుందని సంకేతాలు ఇచ్చారు. ఉక్రేన్ భద్రతకు సంబంధించి యూరప్ దేశాలు భరోసా ఇవ్వాలని ట్రంప్ అంటున్నారు. ప్రస్తుత పరిస్థితులు, పరస్పరం ప్రయోజకర అంశాలపై ఇద్దరు అధినేతలు చర్చిస్తారు. ఉక్రెయిన్ ఖనిజ సంపదపై భాగస్వామ్య ఒప్పందం, ఉక్రెయిన్‌కు మద్దతు, భద్రతాపరమైల హామీలు తదితర కీలకాంశాలు ఈ సమావేశం అజెండాలో ఉన్నాయి. కాగా, 'అమెరికా సహాయం ఆగరాదు. ఇది మాకే కాదు మొత్తం ప్రపంచానికి ముఖ్యం. శాంతి పథంలో బలంగా ముందుకు సాగడం అవసరం' అని జెలెన్స్కీ ఈ సందర్భంగా వక్కాణించారు.

# బంగ్లాదేశ్ 'జులై ఉద్యమ' విద్యార్థుల కొత్తపార్టీ

# నేడే ఆవిర్భావం



**ఢాకా :** బంగ్లాదేశ్ ప్రధానమంత్రి ఖలీదాజియాను పదవీచ్యుతురాలిని చేయడానికి ప్రధానకారకులైన 'జులై ఉద్యమ విద్యార్థులు' కొత్త జాతీయ పార్టీని ప్రారంభిస్తున్నారు. ''జాతీయ నాగరిక్ పార్టీ'' అనే పేరు (నేషనల్ సిటిజన్స్)తో కొత్తపార్టీని శుక్రవారంనాడు ప్రారంభిస్తున్నారు. దీంతో ఇప్పుడు అందరూ ఈ పార్టీవైపే ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఢాకాలోని మానిక్ మియా ఎవెన్యూలో కొత్త పార్టీ ఆవిర్భవించాక తమ లక్ష్యాలను, దేశాన్ని ఎటు తీసుకువెళ్ళాలన్న భవిష్యత ప్రణాళికను పార్టీ ప్రకటిస్తుంది. జులై ఉద్యమ విద్యార్థులు గురువారంనాడు తమ కొత్త పార్టీ పేరును ఖరారు చేశారు. ప్రస్తుతం తాత్కాలిక ప్రభుత్వంలో పోస్ట్స్–టెలికమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ ఇన్‌ఛార్జిగా ఉన్న నహిద్ ఇస్లామ్ 'జులై ఉద్యమ' సమన్వయకర్తలలో ప్రధాన నాయకుడు. కొత్త పార్టీ కన్వీనర్‌గా నహిద్ ఇస్లాం పేరు ఖరారైంది. ఈ కొత్తపార్టీకి బంగ్లాదేశ్ దక్షిణవిభాగం నాయకుడుగా అబ్దుల్లా, నార్త్ రీజియన్ చీఫ్ ఆర్గనైజర్‌గా సర్జిస్ అలాం, ప్రధాన సమన్వయకర్తగా నసిర్దీన్ పట్వారీల పేర్లు ఖరారయ్యాయి. బంగ్లాదేశ్‌లో స్వాతంత్ర్య సమరయోధుల సంతతికి ఉద్యోగాల్లో 30 శాతం కోటాను పునరుద్ధరించడంతో విద్యార్థుల్లో ఆందోళన ప్రారంభమైంది. ఉద్యోగాల కోటాను సంస్కరించాలని కోరుతూ విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు ''శాడ్'' (స్టూడెంట్స్ ఎగినెస్ట్ డిస్క్రిమినేషన్) గ్రూపు జులైలో నెలలో బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఉద్యమాన్ని లేవదీసింది. దీంతో ఆమె ప్రభుత్వం పతనమైంది. తాత్కాలిక దేశనాయకుడుగా ఆరునెలల క్రితం మహ్మద్ యూనుస్ అధికార పగ్గాలు చేపట్టారు. ఈ ఏడాది చివరిలో బంగ్లాదేశ్ పార్లమెంటుకు ఎన్నికలు జరుగుతున్న పూర్వరంగంలో తొమ్మిదినెలలు ముందుగా ''శాడ్'' గ్రూపు తమ పార్టీపేరును ''జాతీయ నాగరిక్ పార్టీ''గా ఖరారు చేసి శుక్రవారంనాడు ప్రజల్లోకి ప్రవేశిస్తున్నది. ఈ ఉద్యమంలో 1400 మంది మరణించారు. వేలాదిమంది గాయపడ్డారు. ఈ జులై రివల్యూషన్‌ను ''జులై అప్‌రైజింగ్'' అని కూడా పిలుస్తారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు హసీనా ప్రభుత్వంపై తిరగబడ్డారు. ఇప్పుడు ఆ దిశగానే యూనుస్ ప్రభుత్వం హసీనా హయాంలో జరిగిన తప్పులను వెలికితీసే పనిలో నిమగ్నమై ఉంది. హసీనా ప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘించిందని ఐక్యరాజ్య సమితి మానవహక్కుల విభాగం కూడా ఇప్పటికే తన నివేదికలో తప్పుపట్టింది.

## నాలుగు మృతదేహాలు, 46 మంది ఖైదీలు

### ఇజ్రాయెల్–హమాస్ పరస్పర మార్పిడి





**ఖాన్‌యూనిస్ :** ఇజ్రాయెల్ ఆలస్యంగా ఎట్టకేలకు 24 మంది పిల్లలతోసహా 46 మంది పాలస్తినా ఖైదీలను విడుదల చేసింది. గురువారం పొద్దునే ఇజ్రాయెల్ బందీలుగా పేర్కొంటూ నాలుగు మృతదేహాలను హమాస్ సంస్థ రెడ్ క్రాస్‌కు స్వాధీనం చేసింది. ఆ తర్వాత మృతదేహాలను తనిఖీచేశాక ఖైదీలను నేతన్యాహూ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నాలుగు మృతదేహాలను ఒహద్ యహ్లోమీ, త్సాచీ ఇడాన్, ఇట్జిక్ ఎల్గరాట్, ష్లోమో మంత్జుర్‌గా ఇజ్రాయెల్ గుర్తించింది. ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జాంగ్ ఒక ప్రకటన చేస్తూ తమ సోదరులు తిరిగి ఈ విధంగా మృతజీవులుగా తిరిగి వచ్చారని పేర్కొన్నారు. బందీలందరినీ విడుదల చేయాలని ఇజ్రాయెల్ హోస్టేజస్ ఫోరం డిమాండ్ చేస్తున్నది. బందీలపట్ల హమాస్ అతిక్రూరంగా దారుణంగా ప్రవర్తించిందనీ, ఒప్పందాన్ని పదే పదే ఉల్లంఘించిందనీ, బందీలను స్వాధీనం చేసే ప్రక్రియనను కూడా ఇజ్రాయెల్‌కు అత్యంత అవమానం కలిగించే పద్ధతులలో నిర్వహించిందని నేతన్యాహూ మండిపడ్డారు. ఈ కారణంగానే గడచిన శనివారం నుండీ ఇప్పటివరకూ 620 మంది పాలస్తినా ఖైదీలను విడుదల చేయడంలో నేతన్యాహూ తీవ్ర జాప్యం చేస్తూ వచ్చారు. మొదటిదిశ కాల్పుల విరమణ ఒప్పందం మార్చి రెండోతేదీతో ముగుస్తుంది. తాజాగా విడుదలై ఖాన్‌యూనిస్‌కు చేరుకున్న పాలస్తినా ఖైదీలను తమ బిడ్డలను చూసి మురిసిపోయారు. తీవ్ర భావోద్వేగ వాతావరణం అక్కడ ఏర్పడింది.




## ఇజ్రాయిల్ ప్రతిపాదనకు ఈజిప్టు తిరస్కృతి

**కైరో :** గాజా స్ట్రిప్‌ను తాత్కాలికంగా పరిపాలించాలని ఇజ్రాయిల్ ప్రతిపాదించడాన్ని ఈజిప్టు తిరస్కరించింది. తాము గాజా పగ్గాలు చేపట్టబోమని తేల్చిచెప్పింది. ఇజ్రాయిల్‌పలస్తీనా మధ్య ఘర్షణకు శాశ్వత పరిష్కారానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపింది. ఈజిప్టు, అరబ్ స్థానాలను అధిగమించేలా ఉన్న ఏ ప్రతిపాదననూ ఆమోదించబోమని స్పష్టంచేసింది. ఈ మేరకు ఈజిప్టు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి తమీమ్ ఖలాఫ్ వెల్లడించినట్లు అధికారిక వార్తా సంస్థ మిడిల్ ఈస్ట్ న్యూస్ ఏజెన్సీ నివేదించింది. ఈ సమస్యకు సమగ్రశాశ్వత పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని, సగం సగం పరిష్కారాలను ఒప్పుకోబోమని, ఇలాంటి ప్రతిపాదనలను తిరస్కరిస్తామని ఖలాఫ్ చెప్పినట్లు వార్తా నివేదిక పేర్కొంది. పలస్తీనా భూభాగాల మధ్య విడదీయలేని స్వభావం ఉండటాన్ని ఆయన వక్కాణించినట్లు తెలిపింది. గాజా స్ట్రిప్, వెస్ట్ బ్యాంక్‌తో పాటు తూర్పు జెరూసలేం మధ్య అనుసంధానం ఉండటాన్ని ఖలాఫ్ నొక్కిచెప్పారు. ఇవి భావి పలస్తీనా దేశ భూభాగాలు... పలస్తీనా స్వయంప్రతిపత్తికి సంబంధించినవన్నారు. కాగా, ఈజిప్టు విదేశీ అప్పు ప్రోత్సాహకంగా ఇంటర్నేషనల్ కమ్యూనిటీ సెటిల్‌మెంట్‌తో గాజాను ఈజిప్టు కనీసం ఎనిమిదేళ్లు పాలించేలా ఇజ్రాయిల్ విపక్ష నేత యైర్ లాపిడ్ మంగళవారం ప్రతిపాదించారు.



## కాంగో ఎం–23 ర్యాలీలో పేలుళ్ళు అనేకమంది మృతి?

**బకావు :** డి.ఆర్.కాంగో కీలక నగరం బకావు సహా పలు ప్రాంతాలలో జరిగిన పేలుళ్ళలో గురువారంనాడు అనేకమంది మరణించారు. పెద్దసంఖ్యలో ప్రదర్శకులు గాయపడ్డారు. ఎం–23 గ్రూపు మొదటిసారి బకావులో భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో మొదటిసారి ఎం–23 నాయకులు పాల్గొన్నారు. ఐతే ఈ పేలుళ్ళకు కాంగో సైన్యమే కారణమని ఎం–23 తిరుగుబాటుదారులు ఆరోపించారు. బకావులో మొదటిపేలుడు సంభవించింది. ఎం–23 కమాండర్ కార్నెయిల్ నంగా మొదటిసారి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ పేలుళ్ళలో ఆయన కూడా గాయపడ్డారని తొలుత వార్తలు వెలువడ్డాయి. ఐతే తానుగానీ, తన ముఖ్య సహాయకులుగానీ గాయపడలేదని వార్తాసంస్థలకు ఆయన స్వయంగా ఫోన్‌లో చెప్పారు. డి.ఆర్.కాంగోలో ఎం–23 ఉగ్రవాదులు దాడులు, ఆక్రమణలకు పాల్పడానికి రువాండా ప్రభుత్వం, రువాండా సైన్యం అండదండలు ఉన్నాయని ఐక్యరాజ్యసమితి ఇప్పటికే ఆరోపించింది. గడచిన కొద్దివారాలుగా ఎం–23 దురాక్రమణ దారుల కారణంగా డి.ఆర్.కాంగోలో 7,000 మంది మరణించారు. అనేక మంది పిల్లలపై కూడా వారు అత్యాచారాలకు పాల్పడ్డారు.

## 90 శాతం యూఎస్ ఎయిడ్ రద్దు

**న్యూయార్క్ :** యూఎస్ ఎయిడ్‌పై వివాదానికి తెరతీసిన ట్రంప్ ఇప్పుడు మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. విదేశీ సహాయ నిధికి సంబంధించిన 90 శాతం కాంట్రాక్టులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా సహాయ నిధి 60 బిలియన్ డాలర్లను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ప్రపంచ దేశాలకు అమెరికా అందించే అభివృద్ధి, మానవతా సాయాన్ని పూర్తిగా ఆపే దిశగా అడుగులు వేస్తున్నారు.

### ఇక ఈయూ పైనా సుంకాలు

ఇకపై యూరోపియన్ యూనియన్ (ఈయూ)పై సుంకాలు విధించబోతున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈయూపై 25శాతం అదనపు సుంకాలు విధిస్తామన్నారు. దీనిని మరింత పెంచే ఆలోచన కూడా ఉన్నదని చెప్పారు. అమెరికాను కట్టడి చేసేందుకూ ఈయూ ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ఈయూ దిగుమతి చేసుకొంటున్న కార్లపై 10శాతం సుంకం విధిస్తోంది. అలాగే వ్యాట్, ఇతర పన్నులు కలిపి 17.5శాతానికి చేరుతోంది. అమెరికా 2.5శాతం మాత్రమే వసూలు చేస్తోంది.

### ట్రంప్ నిర్ణయం సరికాదు: ఈయూ

ట్రంప్ తాజా ప్రకటనను ఈయూ తీవ్రంగా ఖండించింది. యూరోపియన్ యూనియన్‌ది ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్ అని, దీనిని అమెరికా ఓ వరంగా చూడాలని, సుంకాలు విధిస్తామంటూ ప్రకటించడం ఆమోదయోగ్యం కాదని పేర్కొంది. 'స్వచ్ఛ, పారదర్శక వాణిజ్యానికి ఆటంకం కలిగించడమే కాకుండా చట్టాలను, వివక్షరహిత విధానాలను సవాలు చేసేవిగా ట్రంప్ నిర్ణయాలు ఉన్నాయని దుయ్యబట్టింది.

## న్యాయ నిపుణులతో కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

ఆ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి తదుపరి సూచనలు, సలహాలు అందిస్తుందని సిఎం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులపై సుదీర్ఘ కాలంగా పెండింగ్ ఉన్న కేసులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించాలని ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దుబాయ్‌కి చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ ప్రతినిధులు సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో సమావేశమయ్యారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జీ షీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. 2001లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయ్‌కి చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్‌లో కన్వెన్షన్ సెంటర్, హోటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాల నిర్మాణం తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది. ఆనాటి ఎపిఐఐసితో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సిబిఐ, ఈడి కేసులు నమోదయ్యాయి. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015 అక్టోబర్‌లో అప్పటి ప్రభుత్వం ఎమ్మార్ సంస్థకు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సారథ్యంలో అయిదుగురు కార్యదర్శుల స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు కేంద్ర విదేశాంగ శాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా కూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలీ రషీద్ అలబ్బర్ నేతృత్వంలో భారత్‌లో యుఎఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సిఈఓ అమిత్ జైన్, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ అఫైర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నిరసన జ్వాల

(మొదటి పేజీ తరువాయి)

కేసులు నమోదై ఉన్నాయని స్వర్‌గేట్ పోలీస్ స్టేషన్ అధికారి ఒకరు చెప్పారు. నిందితు డి గురించి సమాచారం ఇచ్చిన వారికి రూ.ఒక లక్ష రివార్డ్ అందజేయనున్నట్లు చెప్పారు. నిందితుడిని పట్టుకునేందుకు 13పోలీస్ బృందాలు రంగంలోకి దిగాయని పుణే పోలీస్ కమిషనర్ అమితేష్ కుమార్ చెప్పారు.

**అత్యాచార ఘటనపై నిరసనల వెల్లువ...** 26ఏళ్ల యువతిపై స్వర్‌గేట్ బస్‌స్టేషన్‌లో దారుణ అత్యాచారం వార్త క్షణాలలో నగరం అంతటా వ్యాపించి నిరసనలు తీవ్రస్థాయిలో వెల్లువెత్తాయి. తక్షణమే జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయ రహత్కర్ స్పందించి మహారాష్ట్ర డిజిపికి లేఖరాసిన లేఖలో మూడు రోజుల్లో ఎఫ్ఐఆర్ కాపీతో పాటు తీసుకున్న చర్యలపై నివేదిక అందజేయాలని కోరారు.శివ్‌షాహి బసులో 26ఏళ్ల యువతిపై జరిగిన అత్యాచారాన్ని ఘోరమైన నేరమని జాతీయ మహిళా కమిషన్ ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో గట్టిగా ఖండించింది. రహత్కర్ డిజిపికి రాసిన లేఖలో నిర్దిష్ట గడువులో సంఘటనపై నిష్పక్షపాత విచారణ జరపాలని, ఎలాంటి ఆలస్యంకాకుండా, నిర్లక్ష్యానికి తావులేకుండా ఈ ఘటనపై చర్యలు చేపట్టాలని ఆదేశించింది. బాధితురాలికి అవసరమైన అన్ని రకాల మద్దతు అందించాలని, వైద్యసదుపాయం, సైకలాజికల్ కౌన్సిలింగ్, బాధితురాలి రక్షణ కోసం తగిన భద్రత కల్పించాలని ఆదేశించింది. బహిరంగ ప్రదేశాలలో మహిళల రక్షణకు తీసుకోవాల్సిన గట్టి చర్యలను ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు తీసుకోవాలని కోరింది.

**పుణే అత్యాచార ఘటన సిగ్గుచేటు : మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్‌పవార్**

పుణే నగరంలోని స్వర్‌గేట్ బస్‌స్టేషన్‌లో పార్కింగ్ చేసి ఉన్న ఎంఎస్‌ఆర్‌టిసి బస్సులో యువతిపై దారుణఅత్యాచారం జరగడం సిగ్గుచేటు అని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్‌పవార్ వ్యాఖ్యానించారు. 'ఈఘటన బాధాకరం, ఆగ్రహం కలిగించేది, అవమానకరమైనది' అని తెలిపారు. వెంటనే విచారణ జరిపి నిందితులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పుణే పోలీస్ కమిషనర్‌ను ఆదేశించారు. నిందితుడు చేసిన నేరం క్షమించరానిదని, అతడికి మరణశిక్ష తప్ప మరొకటి ఉండదని అజిత్‌పవార్ వ్యాఖ్యానించారు. హోం శాఖను నిర్వహిస్తున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ నేరంపై గట్టి చర్యలు తీసుకునేలా పోలీసులను ఆదేశించాలని అజిత్‌పవార్ కోరారు.

**ఇది స్వర్‌గేట్ ఎంఎస్‌ఆర్‌టిసి బస్‌డిపో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల లోపమే :**

**మహారాష్ట్ర హోం శాఖ సహాయమంత్రి యోగేష్ కదం**

బస్‌స్టేషన్‌లో యువతిపై అత్యాచార ఘటన జరగడం వెనక స్వర్‌గేట్ ఎంఎస్‌ఆర్‌టిసి బస్‌డిపో ప్రైవేట్ గార్డుల భద్రతా లోపమేనని మహారాష్ట్ర హోం శాఖ సహాయమంత్రి యోగేష్ కదం ధ్వజమెత్తారు. అయినప్పటికీ నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని మంత్రి ప్రకటించారు. అయితే ఇలాంటి సంఘటనలను నిరోధించడంలో పోలీసుల పాత్ర ఏమీలేదని తాను వాదించబోనని ఆయన మాటజారారు. 24గంటల పాటు గట్టి భద్రత ఏర్పాటుచేసి తనిఖీలు నిర్వహించాల్సిన బాధ్యత ఎంఎస్‌ఆర్‌టిసి సెక్యూరిటీ గార్డులపైన ఉందని, అందుకోసం వారికి జీతాలు చెల్లిస్తున్నాం కదా అని యోగేష్ కదం వాదించారు.

**నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలి : ప్రతిపక్ష శివసేన (యుబిటి)**

పోలీసులు అనేక బృందాలుగా ఏర్పడి నిందితుడు దత్తాత్రేయ రామ్‌దాస్ గాడేను పట్టుకోవాలని శివసేన (యుబిటి) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ ఘటనకు హోంశాఖ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ బాధ్యత వహించాలని ఆయన్ను లక్ష్యంగా చేసుకున్నారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే స్థానిక శివసేన (యుబిటి)నాయకులు స్వర్‌గేట్ బస్‌స్టేషన్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. సెక్యూరిటీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారు.

ఎన్‌సిపి (ఎస్‌పి) నేత, ఎంపి సుప్రియా సూలే మాట్లాడుతూ బిజెపి నేతృత్వంలోని మహయుతి ప్రభుత్వంపై విమర్శల దాడి చేశారు. మహారాష్ట్ర స్టేట్ కాంగ్రెస్ చీఫ్ హర్షవర్ధన్ సప్కల్ మాట్లాడుతూ మహారాష్ట్రలో అత్యాచార ఘటనలు పెరిగిపోవడం సిగ్గుచేటన్నారు.

## పచ్చి అబద్ధాలు

(మొదటి పేజీ తరువాయి)

అంచనా వేయగా ప్రారంభ నిల్వలతో కలిపి ఇప్పటీ వరకే 9.08 లక్షల టన్నుల యూరియాను రైతులు కొనుగోలు చేశారని చెప్పారు. తాము 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపగా ఇందులోఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వము కేటాయించింది 8.54 లక్షల మెట్రిక్ టన్నులు కాగా నేటి వరకు సరఫరా చేసింది కేవలం 7.27 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అని తెలిపారు. ఈ ఏడాదియాసంగి సీజను ముందస్తుగా ప్రారంభం కావడం, మొక్కజొన్న, వరి పంటల విస్తీర్ణము గత సీజను కంటే 6.25 లక్షల ఎకరాలు అధికంగా సాగు జరగిందన్నారు. దీంతో గత యాసంగి సీజన్‌తో పోలిస్తే, ఈ యాసంగి సీజన్ లో 1.99 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అధికంగా రైతులు కొనుగోలు చేశారన్నారు. అయితే కేంద్రం కేటాయించి యూరియా సరఫరాలో ప్రణాళిక లోపం కారణంగా గా రాష్ట్రానికి 1.27లక్షల మెట్రిక్ టన్నుల యూరియా తక్కువ సరఫరా జరిగిందన్నారు. వాస్తవాలు ఈ విధంగా ఉంటే బిజెపి నాయకులు మాత్రం రాష్ట్రానికి కేంద్రం అధికంగా యూరియాను కేటాయించిందని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తుతే రైతులు వెంటనే సమీప వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాల్సింది మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు విజ్ఞప్తి చేశారు.

## మూడు రోజుల్లోగా పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

చర్యల్లో భాగం చేసినట్లు సహాయక చర్యలు వేగవంతం అయ్యాయని వివరించారు. రెండు ,మూడు నెలల్లో ఎస్ఎల్‌బిసి సొరంగ పనులను పునః ప్రారంభించడం తన దృఢ సంకల్పం అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాద ఘటనలో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గాన్వేషణను ముమ్మరం చేసినట్లు చెప్పారు. టన్నెల్ లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తీసి వేయడం, ద్వారా టిబిఎం ముందుభాగం చెరుకోనున్నట్లు తెలిపారు. టిబిఎం చివరి భాగాలను గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లతో తొలగించనున్నట్లు మంత్రి వివరించారు.రెండు ,మూడు రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తి చేయనున్నట్లు, తిరిగి సొరంగ పనులు రెండు మూడు నెలల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆర్మీ ,నేవీ,ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్,బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, రాబిన్సన్ మైనింగ్ ప్రతినిధులు, మెగా, నవయుగ, కంపెనీల బృందాలు నిరంతరం సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. టిబియం మిషన్, శిథిలాలను, బురదను సొరంగంలో ప్రమాద స్థలం నుండి బయటికి తీస్తున్నట్లు తెలిపారు. ప్రమాదం జరిగినప్పటి నుండి రాష్ట్ర మంత్రులు నిరంతరం సహాయక చర్యలపై సమీక్షలు నిర్వహిస్తూ సహాయక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఉత్తమ్ వివరించారు. సహాయక చర్యలకు ఆటంకంగా మారిన బురద నీటిని తొలగించే ప్రక్రియను మరింత స్పీడ్ పెంచారన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ వర్సిటీ

(మొదటి పేజీ తరువాయి)

ల్యాబ్స్, లైబ్రరీ, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉండేందుకు కావాల్సిన వసతి గృహాలు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కార్యాలయం, అతిథి గృహం, ఆడిటోరియం, పరిపాలన విభాగానికి సంబంధించిన భవనాల నిర్మాణాలకు సంబంధించిన ప్రదేశాలను భట్టి విక్రమార్క పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి యోగితా రానా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పూజారి గౌతమి, తెలంగాణ రాష్ట్ర విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ ఎం.డి గణపతిరెడ్డి, యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్ సూర్య ధనుంజయ్, ప్రిన్సిపల్ లోక పావని తదితరులు పాల్గొన్నారు.

## పి.రాజు మృతి

(మొదటి పేజీ తరువాయి)

కీలక పదవులు చేపట్టారు. 1991 నుంచి 2001 వరకు రెండు సార్లు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. కేరళ అసెంబ్లీ అంచనాల కమిటీ (1998–2001)కి చైర్మన్‌గా వ్యవహరించారు. ఏఐవైఎఫ్ ఎర్నాకులం జిల్లా కమిటీ అధ్యక్షుడిగా, సీయూఏ స్‌ఏటీ సెనేట్ సభ్యుడిగా, ఏఐటీయూసీ కేరళ రాష్ట్ర సమితి ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. మత్స్యకారుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించారు. సీపీఐ అధికారిక పత్రిక జనయుగం కొచ్చి శాఖ మేనేజర్‌గానూ పనిచేశారు. రాజు భౌతికకాయాన్ని శుక్రవారం పరువూరు నియోజకవర్గానికి తరలిస్తారు. అదేరోజు సాయం త్రం ఆయన నివాసం ఆవరణలో అంత్యక్రియలు జరుగుతాయి. రాజుకు భార్య, కుమార్తె ఉన్నారు.

## తిరిగి ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

నరేందర్ రెడ్డిలను కమిషన్ మరోసారి విచారించింది. వీరంతా ఇప్పటికే కమిషన్ ముందు విచారణకు హాజరు కాగా అప్పట్లో అడిగిన ప్రశ్నలకు వారు ఇచ్చిన స్టేట్ మెంట్‌కు సమర్పించిన అఫిడవిట్లకు ఎక్కడ పొంతన లేకపోవడంతో వారిని జస్టిస్ పిసి ఘోష్ మరోసారి విచారించారు. ఈ సందర్భంగా కమిషన్ ఛైర్మన్ పిసి ఘోష్ ముందుగా నల్ల వెంకటేశ్వర్లను విచారించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ప్రదేశాలను ఎందుకు మార్చారంటూ ఆయనను పీసీ ఘోష్ ప్రశ్నించారు. దీంతో నల్లా వెంకటేశ్వర్లు సమాధానమిస్తూ.. గ్రావిటీ కెనాల్ పొడవు తగ్గించడం, కెపాసిటీ పెంచడం, అటవీ భూముల సేకరణ తగ్గించడం, ఎత్తిపోతలు, విద్యుత్ భారం తగ్గించడానికి బ్యారేజిల నిర్మాణ స్థలాలను మార్చినట్లు కమిషన్‌కు ఆయన వివరించారు. అలాగే ఎవరి సూచనల మేరకు లొకేషన్ మార్చారంటూ మరో ప్రశ్నకు సీఈ నుంచి వచ్చిన సూచనల మేరకే బ్యారేజ్ నిర్మాణ స్థలాలు మార్చినట్లు తెలిపారు. ఇక ఎవరి ఆదేశాల మేరకు బ్యారేజీలో నీరు స్టోర్ చేశారంటూ కమిషన్ ప్రశ్నించగా.. నాటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు సూచనల మేరకే నీటిని స్టోర్ చేశామని పేర్కొన్నారు. ఆ తర్వాత రిటైర్డ్ ఈఎన్‌సి మురళీధర్ రావును కమిషన్ ఛైర్మన్ పిసిఘోష్ విచారించారు .ఈ సందర్భంగా తనకేం గుర్తులేదని ఆయన అనడంతో మీరు ఎప్పుడు విధుల నుంచి రిటైర్ అయ్యారంటూ మురళీధర్ రావును సూటిగా ప్రశ్నించారు. తాను 2024, ఫిబ్రవరిలో రిటైర్డ్ అయ్యానంటూ మురళీధర్ రావు సమాధానమిచ్చారు. తాను ఇచ్చిన తీర్పులు ఇప్పటికీ తనకు గుర్తు ఉన్నాయని, మీరు అప్పుడే మరిచిపోయారా? అంటూ జస్టిస్ పీసీ ఘోష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తాను జ్ఞాపకశక్తిని కోల్పోయనంటూ మురళీధర్ రావు సమాధానం ఇవ్వడంతో పుస్తకాలు చదవితే జ్ఞాపకశక్తి పెరుగుతుందంటూ కమిషన్ ఛైర్మన్ ఘోష్ సూచించారు.

## రాష్ట్రాలకు కేంద్రం షాక్?

(మొదటి పేజీ తరువాయి)

పన్ను వసూళ్ల ఆధారంగా తుది సంఖ్య మారుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలకు వెళ్లే పన్నుల వాటా 1980లో 20% నుండి ఇప్పుడు 41%కి పెరిగింది. కానీ కేంద్ర ప్రభుత్వానికి ఖర్చులు భారీగా పెరిగాయని... ముఖ్యంగా ఆర్థిక మాంద్యం నెలకొన్న కాలంలో ఇది ఎక్కువగా ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దీనివల్ల రాష్ట్రాలకు వెళ్లే పన్ను ఆదాయంలో వాటా కోసం డిమాండ్లు వస్తున్నాయని ఆ వర్గాలు తెలిపాయి. 2024–25 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ ద్రవ్య లోటు స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)లో 4.8%గా అంచనా వేయబడింది. అయితే రాష్ట్రాలు జాతీయ జిడిపిలో 3.2% ద్రవ్య లోటును కలిగి ఉన్నాయి. ఆర్థికవ్యవస్థలో మొత్తం ప్రభుత్వ వ్యయంలో రాష్ట్రాలు 60% కంటే ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయి. సాధారణంగా ఆరోగ్యం, విద్య వంటి సామాజిక మౌలిక సదుపాయాలపై ఎక్కువ ఖర్చు చేస్తాయి. అయితే కేంద్ర ప్రభుత్వ వ్యయం భౌతిక మౌలిక సదుపాయాలపై ఎక్కువగా ఉంటుంది. అయితే, జులై 2017లో జిఎస్టీ అమలు చేసినప్పటి నుండి రాష్ట్రాలకు ఆదాయాన్ని పెంచడం పరిమితంగానే ఉంది. కోవిడ్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో పంచుకోని సెస్‌లు, సర్‌చార్జీల ఆదాయ వాటాను మొత్తం పన్ను ఆదాయంలో అంతకుముందున్న 9% 12% నుండి 15% కంటే ఎక్కువకు పెంచింది. ఇక రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలు నగదు విరాళాలు, రుణ మాఫీలు, ఇతర ఉచితాలను ఇవ్వకుండా నిరుత్సాహపరిచే మార్గాలను కూడా కేంద్ర ప్రభుత్వం సూచించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఉదాహరణకు కేంద్రం రాష్ట్రాలకు ఇచ్చే గ్రాంట్ల కోసం కొన్ని షరతులను విధించడం. ఆ షరతులను నెరవేర్చిన తర్వాతే రాష్ట్రాలు అటువంటి గ్రాంట్లకు అర్హులు అవుతాయని ఆ వర్గాలు తెలిపాయి. ఉచిత పథకాలను అమలు చేస్తున్న రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం గ్రాంట్లను నిరాకరిస్తుందో లేదో స్పష్టత లేదు. గత ఐదేళ్లలో ఈ ఆదాయ లోటు గ్రాంట్లు 2021/22లో 1.18 ట్రిలియన్ రూపాయల నుండి 2025–26 బడ్జెట్‌లో అంచనా వేయబడిన 137 బిలియన్ రూపాయలకు తగ్గాయి.

## ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

గురువారం కెఆర్ఎంబి ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా , ఈఎన్‌సి అనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ ఈఎన్‌సి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతం శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో ఉన్న నీటిపై చర్చ జరిగింది. 63 టీఎంసీలు నీరు కావాలని తెలంగాణ, 55 టీఎంసీలు కావాలంటూ ఆంధ్ర ప్రదేశ్ అధికారులు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్‌కు వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల్లో కనీస వినియోగ మట్టానికి ఎగువన 60 టిఎంసిలకు పైగా నీరు ఉందని, ప్రస్తుతం ఉన్న కొద్దిపాటి నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని బోర్డు సూచించింది. తాగు నీటికి ప్రాధాన్యం ఇస్తూ.. మిగిలిన నీటిని పంటలకు వాడుకోవాలని తెలిపింది. ప్రతి 15 రోజులకు ఒకసారి నీటి మట్టం పరిస్థితులను సమీక్షించుకుంటూ ముందుకు వెళ్లాలని ఇరు రాష్ట్రాలకు బోర్డు సూచించింది.

# కాళేశ్వరం ఎందుకు కూలిపోయిందో చర్చకు సిద్ధమా?



టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి.మహేష్‌కుమార్‌గౌడ్ సవాల్

ప్రజాపక్షం / హైదరాబాద్: బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏ సమన్వయంతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందో, అంత సమన్వయంతో నిర్మించిన కాళేశ్వరం ఎందుకు కూలిపోయిందో చర్చించేందుకు బిఆర్‌ఎస్ మాజీ మంత్రి హరీష్‌రావు సిద్ధమా అని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి.మహేష్‌కుమార్‌గౌడ్ సవాల్ చేశారు. దేశంలో అనుభవం ఉన్న అన్ని రంగాల రెస్క్యూ టీమ్స్‌ను పిలిపించి యుద్ధ ప్రాతిపదికన పని చేయిస్తుంటే ఏమి చేయాలో అర్థం కాక చేష్టలూడిగి కోడుగుడ్డుపై ఈకలు పీకే పని హరీష్‌రావు చేస్తున్నారని, అందులో భాగంగానే ఎస్‌ఎల్‌బిసి పనులలో సమన్వయం లేదని హరీష్‌రావు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎస్‌ఎల్‌బిసి ప్రమాదంపై మాజీ మంత్రి హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై గురువారం గాంధీభవన్‌లో మహేష్‌కుమార్ గౌడ్ స్పందిస్తూ ప్రతి అంశాన్ని రాజకీయం చేయడం, శవాలపై పేలాలు ఏరుకోవడం బిఆర్‌ఎస్‌కు పరిపాటిగా మారిందన్నారు. ప్రమాదం జరిగిన అనంతరం రెస్క్యూ టీమ్స్ 24 గంటలు కష్టపడుతున్నాయని, నిరంతరాయంగా మంత్రులు, అధికారులు పర్యవేక్షిస్తున్నారని, మీడియా కూడా పారదర్శకంగా ఎప్పటికప్పుడు వార్తలు అందిస్తున్నదని ఆయన అన్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్ళి హడావిడి చేసి సహాయ చర్యలకు ఆటంకం కలిగించకూడదనే ఇంగితం కూడా లేకుండా ఇరిగేషన్ మంత్రిగా పనిచేసిన హరీష్‌రావు మాజీ మంత్రులను, ఎమ్మెల్యేలను వెంట బెట్టుకుని మంది మార్బలంతో వెళ్లి హడావిడి చేయడమే కాకుండా రోడ్డుపై బైఠాయించడం సిగ్గుచేటన్నారు. ఏ నిపుణులను అడిగి కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టారో, ఎందుకు కూలిపోయిందో చెప్పగలరా?, లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం సందర్భంలో ప్రాణాలు పోలేదా?, లక్ష కోట్లు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం బాహుబలి మోటార్లు వరద నీటిలో ఎందుకు మునిగాయో హరీష్‌రావు చెప్పగలరా అని మహేష్‌కుమార్ నిలదీశారు. అర్థంపర్థం లేకుండా ప్రభుత్వంపై ఏది పడితే అది మాట్లాడటం మాజీ మంత్రి హరీష్‌రావుకు అలవాటైందన్నారు. ఎస్‌ఎల్‌బిసి దగ్గరకు వెళ్లి హడావిడి చేసి పత్రికలకు ఫోజులిచ్చిన మాజీ మంత్రి హరీష్‌రావు బృందం కాళేశ్వరం నిర్మాణ దశలో ఏ ఒక్క మీడియానైనా ఒక్క మీడియా ప్రతినిధినైనా అక్కడికి అనుమతి ఇచ్చారా! కిలోమీటర్ల దూరంలో ఆపేసిన బిఆర్‌ఎస్ చరిత్రపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు.

# జాతీయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్



ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం గతంలో మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిన సమయంలో దేశ వ్యాప్తంగా ఈ చట్టాలను వెనక్కి తీసుకోవాలని 13 నెలల పాటు ఢిల్లీ సరిహద్దులను మూసివేసి పోరాడిన ఫలితంగా ఈ దేశ ప్రజలకు రైతులకు క్షమాపణలు చెప్పి దేశ ప్రధాని మోదీ ఆ చట్టాలను వెనక్కి తీసుకోవడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ పేర్కొన్నారు. గురువారం స్థానిక మగ్దూమ్ భవన్‌లో రైతు సంఘం నల్లగొండ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పశ్య పద్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 2024 నవంబర్ చివరి వారంలో జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం ముసాయిదాని ప్రకటించి గతంలో ఉపసంహరింప చేసిన రైతు వ్యతిరేక చట్టాలలో రెండు చట్టాలను దొంక తిరుగుడుగా వ్యవసాయ మార్కెట్ విధానం ద్వారా అమలు చేయటానికి మోదీ పూనుకున్నాడు. కేరళ, పంజాబ్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ నిర్ణయాలు పోరాడుతున్న రైతాంగానికి వెన్నుదన్ను. మన రాష్ట్రంలో కూడా మార్చి ఒకటి నుంచి 5వ తారీఖు వరకు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఉపసంహరించుకోవాలని తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి పంటకు దేశవ్యాపితంగా ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో ధర చాలా దారుణంగా పడిపోవడం వల్ల రైతాంగం గగ్గోలు పెడుతున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.11600 క్వింటాకు మద్దతు ధర నిర్ణయించామని ప్రకటించడం జరిగిందని ఇది కేవలం కంటితుడుపు చర్య మాత్రమే అన్నారు. మిర్చి పంటకు ఎకరాకు పెట్టుబడి ఖర్చు దాదాపు రెండు లక్షలు పడుతుంది అమెరికాతో సహా 20 దేశాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మిర్చి ఎప్పుడు ఎగుమతి చేస్తారు అని ఎదురు చూస్తూ ఉంటే ఎగుమతి చేసి రైతులకు క్వింటాకు 25 వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ సంవత్సరం మిర్చి పంట మీద 100 కోట్ల రూపాయల ఆదాయం కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుంటే మిర్చి రైతు లేమో మద్దతు ధర లేక ఆత్మహత్యలపాలు కావాలా? మిర్చి పంటకు 25000 రూపాయలు క్వింటాకు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ వ్యవసాయ సీజన్లో రైతులకు కావలసినటువంటి యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల రైతుల ఇబ్బందులు పడుతున్నారని వ్యాపారస్తులు చేస్తున్నటువంటి యూరియా కృత్రిమ కొరతను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా రైతు భరోసా కేవలం మూడు ఎకరాల రూపంలో రైతులకు మాత్రమే మాకు కావడం జరిగిందని, రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలన్నారు. జిల్లా అధ్యక్షులు ఎండి మొహినోద్దీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతు జిల్లా కార్యదర్శి గురజ రామచంద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు దెప సుదర్శన్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా కనకయ్య, కోశాధికారి బుర్ర శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు దొటి పాండరి, పల్లా రంగారెడ్డి, బండిమీద వెంకన్న, యాదయ్య, పాండు, తీగల మల్లారెడ్డి, నర్ర శేఖర్ రెడ్డి, ఏ పద్మ, అంజన్ రావు, శ్రీశైలం, మాధవరెడ్డి, కృష్ణయ్యలు పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తిని నేటి యువత పుణికిపుచ్చుకోవాలి

ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా 94వ వర్ధంతి



ప్రజాపక్షం/హైదరాబాద్ : బ్రిటిష్ ముష్కరుల బానిస సంకెళ్ల నుండి మాతృదేశ విముక్తి కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా త్యాగం చేసిన చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తిని నేటి యువత పుణికిపుచ్చుకోవాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్‌లు అన్నారు. చంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతి వేడుకలను గురువారం అఖిల భారత యువజన సమాఖ్య హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణ రెడ్డి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి ఎఐవైఎఫ్ నాయకలు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర, శ్రీకాంత్‌లు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే దేశభక్తిని పెంపొందించుకొని విప్లవ వీర యోధుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని విప్లవం వర్ధిల్లాలి అంటూ నినాదం అందించిన గొప్ప విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో నేడు దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో విప్లవ యోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి దేశానికి స్వతంత్రం సాధిస్తే నేటి పాలకులు దేశాన్ని అంగడి సరుకుగా చేసి దేశంలో ఉన్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేసి దేశ సంపదను ప్రైవేట్‌పరం చేస్తూ నిరుద్యోగుల సంఖ్యను పెంచుకుంటూ పోతున్నారన్నారు. దేశ భవిష్యత్తును మార్చే యువతను పబ్బులు, క్లబ్బులు పాశ్చాత్య సంస్కృతికి అలవాటు చేసి మద్యం మాదకద్రవ్యాలకు బానిసలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అందుకే దేశంలో జరుగుతున్న విధ్వంసకర పాలనకు వ్యతిరేకంగా చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తితో దేశభక్తిని నేటి యువత ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, ఎఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఎఐవైఎఫ్ ఖైరతాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు కళ్యాణ్, నేతలు అనిల్ కుమార్, వంశీ, బాలు, విజయ్, అరుణ్, లక్ష్మణ్, శరత్, ఎఐటియూసి నేత చెట్టుకింది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఐ సాంకేతికతతో అందుబాటులోకి 'బిల్డ్ నౌ' అప్లికేషన్

బిల్డ్ నౌతో వేగంగా భవన నిర్మాణ అనుమతులు : జిహెచ్‌ఎంసి కమిషనర్ డాక్టర్ కె.ఇలంబర్తి



ప్రజాపక్షం/హైదరాబాద్ : ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఎఐ)తో రూపొందించిన 'బిల్డ్ నౌ' అప్లికేషన్‌తో భవన నిర్మాణాల అనుమతులు ఇక నుండి వేగవంతంగా మంజూరు అవుతాయని జిహెచ్‌ఎంసి కమిషనర్ డాక్టర్ కె.ఇలంబర్తి అన్నారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సాంకేతికతతో రూపొందించిన 'బిల్డ్ నౌ'పై జోనల్, డిప్యూటీ కమిషనర్‌లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ బిల్డ్ నౌ అప్లికేషన్ అప్‌లోడ్ చేసే విధానంపై పలువురికి శిక్షణ ఇప్పించామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మార్చి 9 వరకు నిర్వహించి, మార్చి 10వ తేదీ నుండి బిల్డ్ నౌ అప్లికేషన్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా జిహెచ్‌ఎంసి జోనల్, డిప్యూటీ కమిషనర్‌లకు బిల్డ్ నౌ అప్లికేషన్‌పై అవగాహన కల్పించేందుకు ఓరియంటేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీతో రూపొందించిన నేపథ్యంలో ప్లాన్ అప్‌లోడ్ చేసే సమయంలో అందులో ఉన్న లోపాలను గుర్తిస్తుందని తెలిపారు. మొత్తం ప్లాన్ మొదటి నుండి పరిశీలించాల్సిన అవసరం ఉండదని, గుర్తించిన అంశాన్నే సవరించి అప్‌లోడ్ చేసే వెసులుబాటు ఉంటుందన్నారు. అప్లికేషన్ పరిశీలన చేసే సందర్భంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్లాన్, చెరువుకు ఎంత దూరంలో ఉంది, కోర్టు కేసులు ఉన్నాయా, అప్లికేషన్‌లోనే పొందుపర్చడం జరుగుతుందన్నారు. వాటిని పరిశీలించి, త్వరగా ఇచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. దరఖాస్తు చేసే వారు చివరగా కోర్టు కేసులు కానీ, ఇతర ఎలాంటి కేసులు లేవని ఏదైనా సమస్య ఉంటే మొత్తానికి తానే బాధ్యత వహిస్తానని ధృవీకరణ సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీప్లానర్ కె.శ్రీనివాస్, జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంత్, హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ చౌహాన్, ఎన్. రవి కిరణ్, వెంకన్న, అదనపు చీఫ్ సిటీప్లానర్లు ప్రదీప్ కుమార్, గంగాధర్, రజిత్ కుమార్, సిటీప్లానర్ ఉమాదేవి, అసిస్టెంట్ సిటీప్లానర్ శిరీష, పలువురు డిప్యూటి కమిషనర్లు పాల్గొన్నారు.

# మోదీ డైరెక్షన్‌లోనే సిఎం రేవంత్ రెడ్డి : ఎమ్మెల్సీ కవిత



ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రధాని మోదీ డైరెక్షన్‌లోనే సిఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. అహంకారానికి, కుటుంబ పాలనకు కేరాఫ్ అడ్రస్‌గా ఎనుముల రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబం అంటే కట్టుబాట్లతో కూడిన కుటుంబం అని, తాము ఎప్పుడూ ప్రొటోకాల్‌ను ఉల్లంఘించలేదని తెలిపారు. రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రధానిని కలిసిన తర్వాత తన సోదరుడు తిరుపతి రెడ్డి తన నియోజకవర్గ ఇన్‌చార్జి అని సిఎం చెప్పుకున్నారని, ఆయన ఇన్‌చార్జి అయితే తమకు ఎటువంటి ఇబ్బంది లేదని, కానీ అధికారిక సమావేశాల్లో ఎందుకు పాల్గొంటున్నారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఆర్‌ఎస్‌ఎస్ ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య వంటి మహోన్నతమైన వ్యక్తిని గేటు బయట నిలబెట్టి సిఎం రేవంత్ రెడ్డి తన అహంకారాన్ని ప్రదర్శించారన్నారు. ప్రతి నెలా రూ 6500 కోట్ల వడ్డీని చెల్లిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి చెబుతున్న లెక్కలు వాస్తవం కాదని, కాగ్ నివేదిక ప్రకారం ఏ నెల కూడా రూ.2600 కోట్లకు మించి వడ్డీని చెల్లించలేదని కవిత వివరించారు.

# బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నేడు రౌండ్ టేబుల్ సమావేశం

ముఖ్య అతిథులుగా కూనంనేని సాంబశివరావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం చట్టసభలతో పాటు విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూంభవన్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, సహాయ కార్యదర్శి చింతకింది కుమారస్వామి, కడియాల సురేష్ తెలిపారు. సమగ్రమైన బిసిల ఎజెండా రూపొందించుకోవడానికి చేపట్టాల్సిన కార్యాచరణకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరు కానున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈ సమావేశంలో ఐఎఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టి.చిరంజీవులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, సామాజిక న్యాయ జెఎసి చైర్మన్ ప్రొఫెసర్ వై.ప్రభంజన్ యాదవ్, బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్, మేకపోతుల నరేందర్ గౌడ్ బిసి సంక్షేమ సంఘం, తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు టిఆర్ చందర్, బిసి సమాజ్ అధ్యక్షులు బిసి టైమ్స్ సూర్యారావు, బిసి ఆజాదీ బత్తుల సిద్దేశ్వర్, రాష్ట్ర బ్యాక్ వర్డ్ క్లాస్ ఫెడరేషన్ చైర్మన్ దేవుళ్ళ సమ్మయ్య పాల్గొంటారని వారు వెల్లడించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బిసి సంఘాలు, నేతలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజాకవి జయరాజు తాడిత, పీడిత ప్రజల గొంతుక



కూనంనేని సాంబశివరావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : కవిగా, గాయకుడిగా తాడిత, పీడిత ప్రజల గొంతుకై నినదిస్తున్న గొప్ప ప్రజా కవి జయరాజ్ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రశంసించారు. హైదరాబాదులోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో గురువారం సింగరేణి కార్మికుడు, ప్రజాకవి జయరాజు పదవి విరమణ కార్యక్రమంలో కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయరాజు సింగరేణి కార్మికుడిగా పని చేస్తునే అట్టడుగు వర్గాల ప్రజల సమస్యలను, బాధలను తన పాటల రూపంలో అటు ప్రభుత్వాల ముందు, ఇటు ప్రజల ముందు ఆవిష్కరింపజేశారన్నారు. ఈ సందర్భంగా జయరాజును కూనంనేని సాంబశివరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె.షాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రమావత్ అంజయ్య నాయక్, న్యాయవాది ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత రైతుల ప్రయోజనాలే

ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత రైతుల ప్రయోజనాలేనని వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, సంచాలకులు గోపిలు తెలిపారు. రాష్ట్రంలో యూరియాకు ఎలాంటి కొరత లేదని ఈ యాసంగి సీజన్‌లో ఇప్పటివరకు 10.36లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉంచామని వారు వెల్లడించారు. ఎరువుల సరఫరా, పంపిణీకి సంబంధించి గురువారం సచివాలయంలో వారు సంబంధిత అధికారులు, ఏజెన్సీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

యాసింగి సీజన్‌కు సంబంధించి ఇప్పటివరకు 10.36 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచగా, ఇప్పటి వరకు రైతులు 9.21 లక్షల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశారని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రాష్ట్రానికి కావాల్సిన ఎరువులను ఎప్పటికప్పుడు రైతులకు సరఫరా చేసేందుకుగాను కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నట్టు తెలిపారు. వివిధ కంపెనీలకు చెందిన సుమారు 41వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి రానుందని, అదికాక త్వరితగతిన మరో 30వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. అయితే కొంతమంది స్వప్రయోజనాల కోసం కొన్ని వేదికలను ఆధారంగా చేసుకొని రైతాంగాన్ని ఆందోళన గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అలాంటి వారికి చిన్న అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు పూర్తి సమాచారంప్రతి ఒక్కరి దగ్గర అందుబాటులో ఉండే విధంగా చర్య లు తీసుకోనున్నామని రఘునందన్ రావు, గోపిలు వెల్లడించారు.

# తెలంగాణపై బిజెపి మంత్రులకు పట్టింపు లేదు

బిసి, రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ వ్యాఖ్యలు




ప్రజాపక్షం/హుస్నాబాద్:తెలంగాణ అభివృద్ధిపై కేంద్ర మంత్రులకు ఏమాత్రం పట్టింపు లేదని గత 10 ఏళ్లుగా కేంద్రంలో అధికారం ఉండి కూడా రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం నిధులు తేలేదని రాష్ట్ర బిసి, రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గురువారం ఆయన హుస్నాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ తన సతీమణి మంజులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరంతరం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో రాష్ట్రానికి రావలసిన నిధులను ప్రధాని మోదీతో నివేదికలను సమర్పిస్తున్నారని అన్నారు. గత 10ఏళ్ల బిఆర్‌ఎస్ ప్రభుత్వం కేంద్రంతో సఖ్యత లేకపోవడంతోనే ప్రభుత్వానికి రావలసిన నిధులు ఇవ్వలేకపోయినట్లు ప్రధాని సిఎంకి తెలిపినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రానికి, కేంద్రానికి మంచి సంబంధాలు ఉన్న దృష్ట్యా మనకు రావలసిన అన్ని ప్రాజెక్టుల నిధులను అడుగుతున్నామని అన్నారు. రాష్ట్రానికి రావలసిన ఏ ప్రాజెక్టులు రాకున్న కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లే బాధ్యులుగా ప్రజలు భావిస్తారని అన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు మలిదశ, మూసీనది, ఓఆర్‌ఆర్, ట్రిబుల్ ఆర్ తాగునీటి సమస్య లాంటి అనేక విషయాలపై కేంద్రానికి వివరించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న బిసి సర్వేతో దేశంలోనే తెలంగాణను ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని అభిప్రాయం వ్యక్తం చేశారు. మాకు రాష్ట్రప్రజల ప్రయోజనాలు ,అభివృద్ధి తప్ప మత రాజకీయాలు చేసి పబ్బం గడుపుకోవడం కాదన్నారు. మా ప్రభుత్వం తాగునీరు, సాగునీరు ఎలాంటి కష్టాలు రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సహకార సంఘం చైర్మన్ బి శివయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు, కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు, చిత్తారి పద్మ రవిందర్, కె.సత్యనారాయణ, సరోజన, వల్లపు రాజు, నర్సగౌడు, మైదం శెట్టి వీరన్న, గుర్రాల లింగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం పనులు నిలిపివేయడమే ప్రమాదానికి కారణం

సిపిఆర్ఒ అయోధ్యరెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: ప్రస్తుత ఎస్‌ఎల్‌బిసి ప్రమాదానికి గత ప్రభుత్వం సొరంగం పనులను నిలిపివేయడమే కారణమని, ఈ విషయాన్ని అధికారం కోల్పోగానే మర్చిపోతే ఎలా అని ముఖ్యమంత్రి ముఖ్య ప్రజా సంబంధాల అధికారి (సిపిఆర్ఒ) బొర్రెడ్డి అయోధ్యరెడ్డి బిఆర్‌ఎస్‌ను ప్రశ్నించారు. పనులను నిలిపివేడమే ఈ ప్రమాదానికి కారణమైందని అప్పటి నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు అంతరాత్మ ఘోషిస్తలేదా అని మండిపడ్డారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పలు ప్రమాద ఘటనలపై అప్పటి సిఎం, మంత్రులు సందర్శించిన దాఖలాలు లేవని ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు సిపిఆర్ఒ బొర్రెడ్డి అయోధ్యరెడ్డి తన ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పలు ఘటనలకు సంబంధించి పలు పత్రికలలో ప్రచురితమైన క్లిప్పింగ్‌లను కూ డా పోస్ట్ చేశారు. మాసాయిపేటలో చిన్నారులు, పసికూనలు ప్రాణాలు కోల్పాయారని, శ్రీశైలం విద్యుత్ ప్లాంటు ప్రమాదం, కాళేశ్వరం, కొండపోచమ్మసాగర్, కొండగట్టు దగ్గర బస్సు ప్రమాదంలో ప్రజలు ప్రాణాలు కోల్పోతే అప్పటి ముఖ్యమంత్రి ఎందుకు పోలేదని నిలదీశారు. అప్పటి మంత్రి కెటిఆర్ పడవలో పర్యటిస్తే, ఎందుకు ప్రశ్నించలేదని హరీశ్‌రావును ప్రశ్నించారు. ఎస్‌ఎల్‌బిసిలో చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడాలనే తపనతో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అధికారులు, వివిధ రంగాల నైపుణ్య ము కలిగిన 9 బృందాలు శ్రమిస్తుంటే బిఆర్‌ఎస్‌కు కనిపించడం లేదా అని ఆయన మండిపడ్డారు.

# కేదార్ మృతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ : యెన్నం డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్: దుబాయ్‌లో టాలీవుడ్ ప్రముఖ నిర్మాత కేదార్ అనుమానాస్పద మృతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో గురువారం యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వ్యవహారంలో నిందితులు ఎవరైనా సరే కఠినంగా శిక్షించాలన్నారు. కేదార్ గతంలో జూబ్లీ హిల్స్‌లో పబ్‌లను నడపడమే కాకుండా డ్రగ్స్‌లో కేసులో సైతం పట్టుబడ్డారన్నారు. అసలు రాష్ట్రంలో సంపాదించిన వేల కోట్ల రూపాయల అక్రమ సంపాదన దుబాయ్‌కి తరలించబడిందని, అవి ఎవరివో తెలంగాణ ప్రజలకు తెలియాలన్నారు. వేల కోట్ల రూపాయలు విదేశాలకు తరలిపోతుంటే రాష్ట్రంలోని విచారణ సంస్థలు ఏమి చేస్తున్నాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా విచారణ సంస్థలు ఇప్పటివరకు ఒక్క హవాలా వ్యక్తిని కూడా పట్టుకోలేకపోయిందన్నారు. సినీ ప్రముఖులు బ్రాండ్ అంబాసిడర్ పేరుతో విదేశాల్లో పెట్టుబడులు పెడుతున్నారని, తర్వాత ఆ చీటర్స్ చేతిలో సూపర్ స్టార్స్ మోసపోతున్నారని తెలిపారు. సంపాదించిన సొమ్ములో కొంత తెలంగాణ విద్యానిధికి కేటాయించి తెలంగాణ పిల్లల భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని శ్రీనివాస్‌రెడ్డి కోరారు.

# 'నేడు' టిపిసిసి విస్తృత కార్యవర్గ సమావేశం



ప్రజాపక్షం / హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) విస్తృత కార్యవర్గ సమావేశం శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు గాంధీభవన్‌లో జరగనుంది. టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన ఈ సమావేశంలో ఎఐసిసి నూతన ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తొలిసారిగా పాల్గొననున్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు, నామినేటెడ్ పోస్టుల భర్తీ, పార్టీ బలోపేతం, నూతన కార్యవర్గం నియామకం తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
కాప్రా సర్కిల్-1

NIT No. GHMC/KC/E/1/29/2024-25 ప్రకటన తేది: 27.02.2025

**పని పేరు:** అభివృద్ధి & నిర్వహణ పనులు - 11, **అంచనా విలువ:** రూ.388.80 లక్షలు, **ప్రారంభ తేది:** 28.02.2025న మ.3.00గం.ల నుండి, **బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం:** 07.03.2025న మ.3.00గం.ల వరకు. **అధికారి పేరు & చిరునామా:** శ్రీ ఎల్. నాగేందర్, ఇ.ఇ., కాప్రా సర్కిల్-1, జిహెచ్‌ఎంసి. సెల్: 9989930401. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.eprocurement.gov.inలో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కాప్రా సర్కిల్-1, జిహెచ్‌ఎంసి.

DIPR R.O. No. : 10706-PP/CL/ADVT/1/2024-25, Date: 27-02-2025

**CHANGE OF NAME**

I, **Boga Srinivas** (Old Name), **S/o. Boga Bhumanna,** H.No. 2-66, Vill: Kadthal, Mandal: Soan, Dist: Nirmal, Telangana - 504105. here by declare that I have changed my name **Boga Srikanth** (New Name), **S/o. Boga Bhumanna** for all purpose.

ప్రజాపక్షం
శుక్రవారం, ఫిబ్రవరి 28

# గొంతెమ్మ కోర్కెలేమీ కావు

తెలంగాణ ఆర్థికాభివృద్ధిని మరో కక్ష్యలోకి తీసుకెళ్ళేందుకు ఐదు కీలక ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. అవి హైదరాబాద్ మెట్రో రెండవ దశ; ప్రాంతీయ రింగ్ రోడ్డు దక్షిణ భాగం; రీజినల్ రింగ్ రైల్వే, హైదరాబాద్ డ్రైపోర్టు నుంచి బందర్‌పోర్టుకు గ్రీన్‌ఫీల్డ్ హైవే, రైల్వే కనెక్టివిటీ; సబర్మతి, గంగా,యమున తరహాలో మూసీ పునరుద్ధరణ; రాష్ట్రానికి సెమీ కండక్టర్ యూనిట్ కేటాయింపు. వీటిలో అధికం మౌలికవసతుల కల్పనకు సంబంధించినవే. ఇవి ముందుకు కదలాలంటే కేంద్ర ప్రభుత్వ సహాయం అవసరం. అందుకే బుధవారం ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలిసినప్పుడు ఐదు ప్రాజెక్టులకు చేయూతనివ్వాలని విన్నవించారు. ఇవేవీ గొంతెమ్మ కోర్కెలేమి కావు. దేశ జనాభాలో 2.9 శాతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం అంతకు సుమారు రెట్టింపు అంటే 5 శాతం వరకు దేశ స్థూల జాతీయోత్పత్తి(జిడిపి)కి తన వంతుగా అందజేస్తుంది. ఇక్కడ నుంచి కేంద్ర ప్రభుత్వానికి చేరే ఒక్క రూపాయి నుంచి తిరిగి వచ్చేది 40 పైసలే. కేంద్ర ఖజానాకు మరింత బలిమినిచ్చే సత్తా తెలంగాణ రాష్ట్రానికి ఉంది. అయితే, గత ప్రభుత్వ అప్పుల భారంతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల లేమి కాళ్లకు బంధనాలేస్తోంది. కాబట్టి ప్రధాని నరేంద్రమోదికి రేవంత్‌రెడ్డి చేసిన వినతులను సత్వరామోదం కల్పించి, శ్రీఘ్రంగా నిధులిస్తే, కేంద్రానికి అంతే త్వరగా అధిక నిధులను సమకూర్చేందుకు తెలంగాణ సిద్ధమే.

ప్రధానితో ముఖ్యమంత్రి గంట పాటు భేటీ సందర్భంగా ఆసక్తికరమైన అంశం తెరపైకి వచ్చింది. ఎప్పుడైనా ప్రధానులతో భేటీ సందర్భంగా రాష్ట్రానికి కావాల్సిన వాటిపై ముఖ్యమంత్రులే ఏకరువు పెట్టడం సహజం. అందుకు భిన్నంగా ఈసారి మోదీ మాత్రం రేవంత్‌రెడ్డికే ఎదురు చిట్టా ఇచ్చి, పెండింగ్ పనులు పూర్తి చేస్తే కేంద్రం వంతు ఇస్తామనడం ఆశ్చర్యమే. ఇది గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, తాత్సార ధోరణికి దర్పణం పడుతుంది. ప్రధాని చెప్పిన వాటిలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ) కింద 2016–17, 2017–18లో తెలంగాణకు కేంద్రం కేటాయించిన 70,674 ఇళ్ళు ఆచరణలోకి రాలేదు. 2018 నుంచి రాష్ట్ర ప్రభుత్వం సర్వే, లబ్దిదారుల ఎంపిక చేయనే లేదు. ఈ పథకాన్ని రేవంత్ సర్కార్ ఉపయోగించుకుంటే, తమ ప్రభుత్వ లక్ష్యమైన ఏడాదికి 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ళ పథకానికి వేన్నీళ్ళకు చన్నీళ్ళలా తోడవుతాయి. అయితే , కేంద్ర ప్రభుత్వం తన వంతుగా పిఎంఎవై కింద ఇస్తున్న యూనిట్‌కు రూ.1.2 లక్షలు, కొండ ప్రాంతంలో రూ.1.3 లక్షలు అనే మొత్తాన్ని నిర్ధారించి చాలా కాలమైందని, పెరిగిన ధరలకు అవి ఏ మూలకు రావని, వాటిని సవరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఇటీవల సప్తగిరి శంకర ఉలక చైర్మన్‌గా ఉన్న గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ పార్లమెంటరీ స్థాయీ సంఘం చేసిన సిఫార్సును కేంద్ర ప్రభుత్వం ఆమోదించి, యూనిట్ ధరను పెంచాల్సిన అవసరమెంతైనా ఉన్నది. మోదీ లేవనెత్తిన మరో పెండింగ్ అంశం ప్రాజెక్టులకు సంబంధించినది. యుపిఎ ప్రభుత్వ హయాంలో ఆక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్ స్కీమ్ (ఎఐబిపి) కింద రూ.18,190 కోట్ల విలువైన దేవాదుల, బీమా ఎత్తిపోతల పథకాలు, ఎస్‌ఆర్‌ఎస్‌పి రెండో దశ నిర్మాణాలకు కేంద్రం నాలుగింట ఒక వంతు చెల్లిస్తుంది. వీటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వైపున భూసేకరణ, వివాదాల పరిష్కారం, సవరించిన అంచనాలను ఆమోదం తెలపాల్సి ఉంది. అలాగే శంషాబాద్‌లో వంద పడకల ఇఎస్‌ఐ ఆసుపత్రికి నిర్మాణానికి ప్రభుత్వ భూమి అప్పగించి, రూ.150 కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఇవ్వాలి. మనోహరాబాద్ – కొత్తపల్లి రైల్వేలైన్, కాజీపేట– విజయవాడ ట్రిప్లింగ్ కోసం భూసేకరణ, అటవీ అనుమతుల కోసం తెలంగాణ ప్రభుత్వం 2020 నుంచి రూ.3, 113 కోట్లు చెల్లించాల్సి ఉన్నది. మోదీ కోరిన మరో అంశమేమిటంటే, వామపక్ష తీవ్రవాద ప్రాంతాలలో మొబైల్ కనెక్టివిటీ కోసం గ్రామాలలో రూ.32,797 కోట్ల విలువైన రిలయన్స్ జియో 5జీ / 4 జీ విస్తరణ ప్రాజెక్టులకు సంబంధించింది. దీనికి 2020 నుంచి అటవీ అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని సిఎంతో చెప్పారు. ఈ కోర్కె వెనుక గ్రామాలకు మొబైల్ కనెక్టివిటీ లేదనే బాధ కంటే వచ్చే ఏడాది నాటికి దేశంలో మావోయిస్టులను అంతమొందించాలనే కేంద్ర ప్రభుత్వం లక్ష్యం కనపడుతుంది.

ఆసక్తికరమైన విషయమేమిటంటే తెలంగాణలో మూడు టీచర్, గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి స్థానాలకు పోలింగ్ జరిగే ముందు రోజు ప్రధాని, ముఖ్యమంత్రి భేటీ కావడం. ఆ సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్రానికి రావాల్సిన జాబితాను ముందుంచితే, ప్రధాని కౌంటర్‌గా పెండింగ్ జాబితాను ఎదురుంచారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి ప్రత్యేక పథకాలు, నిధులేవి రావడం లేదనే వాదన బలంగా ఉన్న తరుణంలో మేమిచ్చేందుకు సిద్ధంగా ఉన్నా రాష్ట్రం వైపే పెండింగ్ ఉందనే సంకేతాలివ్వదలిచారు ప్రధాని మోదీ. ఆయన పెండింగ్ జాబితాలోనివన్నీ తెలంగాణకు ఇతర రాష్ట్రాలతో పాటుగా రొటీన్‌గా వచ్చేవే తప్ప ప్రత్యేకమైనవేమీ కావు. నిజంగా కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణపై ప్రేమే గనుక ఉంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగిన ఐదు ప్రాజెక్టులకు నిధులిస్తే ప్రధాని రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నారని నమ్మొచ్చు. లేదంటే ఎన్నికలు రాబోయే రాష్ట్రాలకు, ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాలకే మోదీ ప్రభుత్వ నిధులు, పథకాలనే వాస్తవం చెరిగిపోదు. ఇప్పటికే గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికలు జరుగుతున్న నిజామాబాద్ పరిధిలో ఇటీవలనే పసుపు బోర్డును కేంద్రం ప్రారంభించడం అందుకు సాక్ష్యం. ప్రధాని, సిఎంల భేటీ జరిగిన రోజునే తన స్వంత నియోజకవర్గంలో కేంద్ర నిధులతో చేపట్టి సుదీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న అంబర్‌పేట్ ఫ్లైఓవర్‌పై(కింద రోడ్డు నిర్మాణం జరగకుండానే) వాహనాలు రాకపోకలను అనుమతించేందుకు కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆదేశించడం కొసమెరుపు.

# బిజెపి దూకుడుకు 'పెద్దసారే' కారణమా?



ఎస్‌కె. జకీర్
సీనియర్ జర్నలిస్ట్

గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం కెసిఆర్ చారిత్రిక తప్పిదం. 2014 నుంచి తెలంగాణలో రాజకీయ బలాబలాలను సమీక్షిస్తే, బిజెపి మునుపటికన్నా బలం పుంజుకుంది. తెలంగాణ రణరంగంలో 'నిలదొక్కుకునే' ఒక స్పేస్ ను బిజెపికి కెసిఆర్ పరోక్షంగా, ప్రత్యక్షంగా విడిచి పెట్టినట్టు విమర్శలున్నవి. పాలు పోసి పెంచిన బిజెపి ఇప్పుడు తుంచివేయలేని స్థితికి చేరుకున్నది.''ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో అధికారం మాదే''! అని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రకటనలు చేస్తున్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నుంచి 'గెలుపు గుర్రాల'ను లాగివేయడానికి బిజెపి గట్టిగా ప్రయత్నిస్తోంది. అదృష్టవశాత్తు 2018,2023 ఫలితాల తర్వాత కెసిఆర్ పార్టీలో పొటెన్షియల్ నాయకుడు ఎవరూ సాహసించి 'షిండే'గా అవతరించ లేదు. అలాంటి పరిస్థితులు ఎదురైతే బిజెపికి పంట పండేది. బిజెపిలో కెసిఆర్‌తో, ఇప్పుడు రేవంత్‌తో తలపడగలిగే నాయకులు ఎవరూ లేరు. పైగా కాంగ్రెస్ సంస్కృతి లాగా 'ముఠా' కుమ్ములాటలూ కనిపిస్తున్నవి.

''ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్, కెటిఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదని'' కేంద్రమంత్రి బండి సంజయ్ అంటున్నారు. ''ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రధాన నిందితుడు అమెరికాలో ఉన్న ప్రభాకర్ రావు ను ఎందుకు తీసుకురాలేకపోతున్నారు. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను ఎప్పుడు తీసుకువస్తారో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ చెప్పాలి. బిఆర్ ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడంలేదు. కాంగ్రెస్‌ను ఓడించాలని బిఆర్‌ఎస్ నేతలు కెటిఆర్, హరీష్‌రావు ప్రచారం చేస్తున్నారు. ఢిల్లీలో జరిగిన మంతనాలు ఏమిటో బిఆర్‌ఎస్ నేతలు చెప్పాలి. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ డిపాజిట్లను పోగొట్టుకుని ఎనిమిది చోట్ల బిజెపి ఎంపిలను గెలిపించారు. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణను కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు. మూసీ ప్రక్షాళనకు అనుమతి ఇవ్వడం లేదు. రీజనల్ రింగ్ రోడ్డు పూర్తి కాకుండా ఎంపి ఈటల రాజేందర్, కిషన్ రెడ్డి కలిసి అడ్డు పడుతున్నారు'' అని సిఎం రేవంత్‌రెడ్డి ఫిబ్రవరి 24న ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. బిజెపి, బిఆర్‌ఎస్ మధ్య తెరచాటు స్నేహంపై మరోసారి జరుగుతున్న చర్చకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆజ్యం పోశారు. బిఆర్‌ఎస్, బిజెపి మధ్య అసెంబ్లీ ఎన్నికలకు ముందునుంచే చక్కటి అవగాహన ఉందన్న విమర్శలున్నాయి. అయిదు పార్లమెంట్ సీట్లకు బిఆర్‌ఎస్ బలహీనమైన అభ్యర్థులను నిలబెట్టింది. నిన్నటిదాకా నల్లగొండ జిల్లా హుజూర్ నగర్ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న శానంపూడి సైదిరెడ్డిని బిజెపిలోకి పంపించి, నల్లగొండ పార్లమెంటు టికెట్ ఇప్పించినట్టు ప్రచారం ఉన్నది. సైదిరెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి కుడి భుజం. జగదీశ్ రెడ్డి కెసిఆర్‌కు కుడి భుజం. మరి అటువంటి భుజం ఎన్నికలై నెల తిరగకుండానే బిజెపిలో చేరడం అంటే వాళ్ల మధ్య ఉన్న ఒప్పందం, రహస్య స్నేహమే కారణం. ఈ విషయం హుజూర్ నగర్, నల్లగొండ ప్రాంతాల్లో సాధారణ ఓటర్లు చెప్పుకుంటూ ఉంటారు.

కెసిఆర్ తాను బలంగా ఉన్న హైదరాబాద్ సిటీలో ఉన్న నాలుగైదు సీట్లలో బిజెపికి మార్గం సుగమం చేయడానికి, బలహీనమైన అభ్యర్థులను నిలబెట్టినట్టు ప్రచారంలో ఉన్నది. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ఎక్కువ ఓట్లు సీట్లు వస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ఇద్దరు కలిసి కూలదోయాలని, పరస్పర అవగాహనతో రెండు పార్టీలు అధికారం దక్కించుకోవాలని పథకం వేసినట్లు జనంలో ఒక టాక్ ఉన్నది. బిఆర్‌ఎస్ సహకారంతోనే 8లోక్‌సభ సీట్లను బిజెపి గెల్చుకోగలిగినట్టు అప్పట్లో మజ్లిస్ పార్టీ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. దీనికి దాదాపు నాలుగు సంవత్సరాలుగా బిజెపి, బిఆర్‌ఎస్ మధ్య స్నేహం చిగురించి, వికసించిందని చెప్పడానికి ఎన్నో సాక్ష్యాలు, ఆధారాలు ఉన్నాయని కొందరు విశ్లేషకుల మాట.ఆ స్నేహం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతూ ఉందని చెప్పడానికి బండి సంజయ్‌ను రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా తొలగించడంతోనే తేటతెల్లమైందని వారంటున్నారు.

రేవంత్ రెడ్డి లాంటి ఓ సాధారణ ఎమ్మెల్యే తమను ఓడించడం కెటిఆర్‌కు, కెసిఆర్ కు మింగుడు పడడం లేదు. ఉన్నపళంగా రేవంత్‌ను దించి అవసరమైతే బిజెపి నయినా గద్దెనెక్కించాలన్నది వాళ్ళ పన్నాగం అనే ఆరోపణలూ ఉన్నవి. ఫోన్ టాపింగ్ కేసులో చిక్కుకొని, తండ్రి కొడుకులు జైల్లోకి పోవడం ఖాయమని విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఆ భయం కొంత ఉంటే రేవంత్ రెడ్డిని భరించలేకపోవడం

వాళ్ళను

> కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తమది ప్రాంతీయపార్టీయో, జాతీయపార్టీయో తేల్చుకోలేక కెసిఆర్ సతమతమవుతున్నారు. ఆయనకు 'ఇగో' అన్నది సహజసిద్ధంగా మైనస్ పాయింటు. ఒకసారి జాతీయపార్టీగా ప్రకటించినందున దాన్నుంచి వెనక్కి రాలేరు. ముందుకు పోలేరు. ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి, వైఎస్‌ఆర్‌సిపి రెండూ ఒకటే అన్న ప్రచారం ఉధృతంగా సాగింది.జనం నమ్మారు కూడా బిజెపి ఖండించనే ఖండించలేదు. తెలంగాణలో కూడా తన ప్రధాన ప్రత్యర్థిగా ఉన్న బిఆర్‌ఎస్, బిజెపి రెండూ వేర్వేరు కావని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రచారాన్ని ఉధృతం చేశారు.

మరికొంత వేధిస్తున్నది. అధికార దా హంతో ఉన్న కెసిఆర్, కెటిఆర్ సామాన్య ఎమ్మెల్యేలుగా ఉండడం జీర్ణించుకోలేకపోతున్నారు. మరికొన్ని రోజులు గడిస్తే తమ ఎమ్మెల్యేలు తమ చేతి లో ఉండరని కెసిఆర్ అంచనా కావచ్చు. అందుకోసం అతిపెద్ద శత్రువు, బలమైన శత్రువు అయిన రేవంత్ రెడ్డిని ఓడించేందుకు బిజెపి ఇనుప కౌగిలిని, కెసిఆర్ ఆలింగనం చేసుకుంటున్నట్టు పరిశీలకులంటున్నారు. రేపు అది ధృతరాష్ట్ర కౌగిలిగా మారినప్పుడు కెసిఆర్‌కు తెలుస్తుందంటున్నారు.

బిజెపికి ఉన్న 8మంది ఎమ్మెల్యేలతో బిజెపి ఎలాంటి ప్రయోగం చేసినా విఫలమవుతుంది. అలాగే 28 మంది ఎమ్మెల్యేల బలంతో కెసిఆర్ చేయగలిగింది కూడా ఏమీ లేదు. బిజెపితో కలిసి పనిచేస్తే కర్ణాటక కుమారస్వామి గతి ఏమైందో చూడాలి. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ఆచితూచి పది సీట్లు ఇచ్చింది. 50 సీట్లు ఇస్తే 30 మందిని బిజెపి లాగేయగలదని చంద్రబాబు ముందుగానే అంచనా వేశారు. ప్రస్తుతం కేంద్రంలో బిజెపి అధికారంలో కొనసాగుతున్నందున ఆ పార్టీకి తాత్కాలికంగా తలవంచుతున్నారు. తెలంగాణలో 60 సీట్లు వస్తే తప్ప బిజెపి అధికారం అందుకోజాలదు.

'నరేంద్ర మోదీ జాతీయవాదంతో ముందుకు సాగుతున్నాడు. కనుక జాతీయవాదాన్ని మించిన నినాదమేదైనా చేపట్టేదాకా కాంగ్రెస్ పార్టీకి నరేంద్ర మోదీని గద్దె దించటమనేది అసాధ్యం' అని ప్రశాంత్ కిశోర్ ఒక సందర్భంలో వ్యాఖ్యానించారు. అయితే ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న కొన్ని రాష్ట్రాలలో బిజెపిని నిలువరించగలుగుతున్నవి. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ఇందుకు ఉదాహరణ. టిఆర్‌ఎస్ నుంచి బిఆర్‌ఎస్‌గా మారిపోవడంతో తెలంగాణలో పరిస్థితులు భిన్నంగా మారిపోయాయి. రాష్ట్రంలో రాజకీయ బలాబలాల్లోనూ అందుకు తగినట్లే అనూహ్యంగా మార్పులు కనిపిస్తున్నవి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తమది ప్రాంతీయపార్టీయో, జాతీయపార్టీయో తేల్చుకోలేక కెసిఆర్ సతమతమవుతున్నారు. ఆయనకు 'ఇగో' అన్నది సహజసిద్ధంగా మైనస్ పాయింటు. ఒకసారి జాతీయపార్టీగా ప్రకటించినందున దాన్నుంచి వెనక్కి రాలేరు. ముందుకు పోలేరు. ఆంధ్రప్రదేశ్ లో బిజెపి, వైఎస్‌ఆర్‌సిపి రెండూ ఒకటే అన్న ప్రచారం ఉధృతంగా సాగింది.జనం నమ్మారు కూడా బిజెపి ఖండించనే ఖండించలేదు. తెలంగాణలో కూడా తన ప్రధాన ప్రత్యర్థిగా ఉన్న బిఆర్‌ఎస్, బిజెపి రెండూ వేర్వేరు కావని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఈ ప్రచారం జనంలోకి వెళుతోంది. తెలంగాణ రాష్ట్ర సాకారంకోసం పని చేసిన ఉద్యమ కారులెవరికీ బిజెపి పొడగిట్టదు. చావో రేవో బిఆర్‌ఎస్ ఒంటరిగానే రంగంలోకి దిగాలి కానీ మతతత్వ బిజెపితో చేతులు కలపరాదని వారంటున్నారు. అలాగే బిజెపి కూటమిలో భాగస్వామి అయిన తెలుగుదేశం పార్టీ బిఆర్‌ఎస్ ను కూటమిలోకి రానివ్వకుండా అడ్డు తగలడం గ్యారంటీ. ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కెసిఆర్ ల మధ్య వైరం 'సిల్వర్ జూబ్లీ' గడుస్తోంది.

2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ బిజెపి, బిఆర్‌ఎస్, మజ్లీస్ ఒక్కటేనన్న ప్రచారం కాంగ్రెస్ పార్టీకి వర్కవుట్ అయ్యింది. దీన్ని బిజెపి సకాలంలో ఖండించలేదు. ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేసింది. అవే ఆరోపణల్ని సకాలంలో ఘాటుగా ఖండించి, తిప్పికొట్టిన మజ్లీస్ పార్టీ తమ 7 సీట్లనూ నిలబెట్టుకుంది. భారతీయ జనతా పార్టీ చేసే 'డబుల్ ఇంజన్ సర్కార్' కాన్సెప్ట్ ప్రకారం, ఒకే పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉంటే, అభివృద్ధి వేగంగా జరుగుతుంది. కేంద్రం, రాష్ట్రం ఒకే పార్టీ ఆధ్వర్యంలో ఉంటే, కేంద్ర ప్రభుత్వ నిధులను అడ్డంకులు లేకుండా విడుదల చేయడం సులభమని బిజెపి నమ్మిస్తుంది. ప్రభుత్వాలు ప్రజా అవసరాలను అర్థం చేసుకుని పనిచేయా లి కానీ, కేవలం ఒకే పార్టీ ఉండటం వల్లే అభివృద్ధి జరుగుతుందని భావించడం అతిశయోక్తి.

ఇక తెలంగాణలో అధికారం కోసం బిజెపి 'స్పెషల్ ఆపరేషన్'కు శ్రీకారం చుట్టింది. ఇందులో 1.పార్టీకి చెందిన అనుబంధ సంఘాలు, ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్, హిందూవాహిని, భజరంగ్ దళ్ తదితర సంస్థలు, వ్యవస్థలన్నింటినీ ఇటీవలి కాలంలో 'యాక్టివేట్' చేశారు. హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో ఇటీవల దాదాపు 2000 మందితో జరిగిన 'కవాతు' ఒక సాక్ష్యం. 2. టిడిపి, జనసేన, బిజెపి పొత్తులు పెట్టుకున్న ఎపి లాగా తెలంగాణలోనూ కూటమి' గా బరిలోకి దిగడం. ఈ సమీకరణాల్లో బిఆర్‌ఎస్‌ను కూడా కలుపుకొని పోవాలని ఢిల్లీలో వ్యూహరచన జరుగుతోంది. ఈ మేరకు ఢిల్లీలో బిఆర్‌ఎస్, బిజెపిల మధ్య 'రహస్య మంతనాలు' జరిగాయని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.ఇక ఒంటరిగా వెళితే కాంగ్రెస్ పార్టీని ఢీ కొనగలమా, లేదా అనే అంశంపై కెసిఆర్ అధ్యయనం చేస్తున్నట్టు తెలియవచ్చింది.

ముందుగా తమకు ప్రధాన శత్రువు ఎవరో కెసిఆర్ తేల్చుకోవలసి ఉన్నది. ఇది చాలా సున్నితమైన వ్యవహారం. బీహార్‌లో నితీష్ సారథ్యంలోని యునైటెడ్ జనతాదళ్, ఎపిలో తెలుగుదేశం వంటి పార్టీలు సెక్యులర్ పార్టీలే. ఎన్నికల అవసరార్థం బిజెపితో జతకట్టాయి. అలాంటి ఉదాహరణలను చెప్పి జనాన్ని కన్విన్సు చేయడం కష్టం కాదని కెసిఆర్ మద్దతుదారులంటున్నారు. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్రంలో 2028 ఎన్నికల నాటికి మూడు ప్రధాన పార్టీల పాత్ర కీలకం.

# 'వికసిత్ భారత్' కలలు యువ సైంటిస్టులు సాకారం చేయాలి

మానవజాతి పరిణామక్రమంలో నాటి పాత రాతి యుగం నుండి నేటి డిజిటల్ ఏఐ యుగం వరకు మానవ ప్రగతి ప్రయాణం అద్భుతంగా కొనసాగింది, కొనసాగుతుంది కూడా. మనిషి చూపని విచిత్రాలు లేవు, సృజించని అంశాలు కానరావు. అంతర్జాలం ప్రపంచాన్ని చుట్టేసి భూమినే కుగ్రామంగా మార్చివేసింది. ఒకనాటి ల్యాండ్ ఫోన్, రేడియో, టేప్ రికార్డర్, సిడి ప్లేయర్ లాంటివి నేడు అంతరించిన జాబితాలో చేరిపోయాయి. అన్నింటి సమాధానంగా మన శరీరంలో స్మార్ట్‌ఫోన్ ఓ అదనపు అంగమై తిష్టవేసింది. కమ్యూనికేషన్ విప్లవంతో విశ్వ సమాచారం అంతా మన అరచేతుల్లో బందీ అయ్యింది. మన జీవితాల్లో విలక్షణ మార్పులు చోటు చేసుకున్నాయి. మానవాళి సాధించిన ఈ అపూర్వ విజయాలకు పునాదిగా వైజ్ఞానిక శాస్త్రం లేదా సైన్స్ ఆవిష్కరణలు నిలుస్తున్నాయి. వైజ్ఞానిక పరిశోధనల ఫలితాల అనువర్తనాలుగా సాంకేతిక లేదా టెక్నాలజీ పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. సైన్స్ అనేది వేర్లు, కాండం అయితే శాఖలు, పూలు, పండ్లు టెక్నాలజీ అవుతాయి. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంతో భూమి కుగ్రామంగా మారి దూరాలు రేఖామాత్రంగా మిగిలిపోయాయి.




**నోబెల్ పురస్కారం తెచ్చిన రామన్ ఎఫెక్ట్ :** భారతదేశంలో వైజ్ఞానిక శాస్త్రం విరజిమ్మడానికి, ఆధునిక పరిశోధనల పల్లకిని మోసిన ప్రఖ్యాత శాస్త్రజ్ఞులు ఎందరో మనకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు. ఈ సర్వోత్తమ భారత శాస్త్రవేత్తల శ్రేణిలో ముందు వరుసలో నిలిచిన నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ చేసిన సైన్స్ పరిశోధనలు ప్రపంచానికే దారిదీపంగా నిలిచాయి. 28ఫిబ్రవరి 1928న సర్ సి వి రామన్ భౌతికశాస్త్ర పరిశోధన ఫలితాలుగా రామన్ ఎఫెక్ట్ (రామన్ ప్రభావం)ను ప్రతిపాదించి ప్రయోగాత్మకంగా రుజువు చేయడంతో ఆయనకు 1930లో నోబెల్ పురస్కారం దక్కింది. ఈ అద్భుత ఆవిష్కరణకు గుర్తుగా 28 ఫిబ్రవరిన ప్రతి ఏటా దేశవ్యాప్తంగా జాతీయ వైజ్ఞానిక శాస్త్ర దినోత్సవం లేదా నేషనల్ సైన్స్ డే పాటించడం జరుగుతున్నది. నేటి సైన్స్ పరిశోధన ఫలితాలపైన సిద్ధాంతాలు/సూత్రాలు/ప్రతిపాదనలు/ఆవిష్కరణలు రేపటి టెక్నాలజీకి ఊపిరి పోస్తున్నాయి. వైజ్ఞానిక శాస్త్రం నుంచి సాంకేతికశాస్త్రం పుట్టుకొచ్చింది. ఈ రెండు విభాగాలు కలిసిపోయి శాస్త్ర సాంకేతిక శాస్త్రంగా లేదా సైన్స్ అండ్ టెక్నాలజీగా ఆవిర్భవించింది.

**జాతీయ వైజ్ఞానిక శాస్త్ర దినోత్సవం–2025 ఇతివృత్తం:** అంతరిక్ష లోతులు చూడాలన్నా, వ్యవసాయం యంత్రీకరణ రూపులు సంతరించుకున్నా, విద్యలో విప్లవాత్మక మార్పులు రావాలన్నా వైజ్ఞానిక శాస్త్ర ఆవిష్కరణలే ఆధారంగా నిలుస్తున్నాయి. 2025 జాతీయ వైజ్ఞానిక శాస్త్ర దినోత్సవ ఇతివృత్తంగా వికసిత్ భారత్ సాధనకు వైజ్ఞానిక శాస్త్ర ఆవిష్కరణలతో యువ భారతం 'ప్రపంచ సైన్స్‌కు నాయకత్వం వహించాలి' అనబడే అంశాన్ని తీసుకున్నారు. జాతీయ వైజ్ఞానిక శాస్త్ర దినోత్సవం వేదికగా సైన్స్‌పట్ల యువతలో అవగాహన కల్పించడం, సైన్స్ రంగాల వైపుకు యువత అడుగులు వేయించడం, పరిశోధనలను ప్రోత్సహించడం, విద్యాలయాల్లో పలు పోటీలను నిర్వహించడం, ప్రయోగశాలలు, ప్లానిటోరియం, జంతు ప్రదర్శనశాలల సందర్శనలు లాంటి అంశాలను నిర్వహించవచ్చు. నేటి యువతలో టెక్నాలజీ వైపు ఉన్న మక్కువతో పోల్చితే సైన్స్ పట్ల ఆదరణ తగ్గుతున్నది. అర్హులైన యువత కెరీర్‌గా సైన్స్‌రంగంలోకి రావడానికి మరింత కృషి జరగాలి. సైన్స్ అనబడే కత్తికి ఇరువైపుల పదును ఉంటుంది. సైన్స్‌ను మానవాళి సంక్షేమానికి లేదా విధ్వంసానికి కూడా వినియోగించవచ్చని నేటి డిజిటల్ యుద్ధాలు రుజువు చేస్తున్నాయి. సి వి రామన్ చూపిన వైజ్ఞానిక శాస్త్ర బాటన యువభారతం నడుస్తూ ప్రపంచ దేశాలకే మన సైన్స్ పరిశోధనలు స్ఫూర్తి నింపాలని కోరుకుందాం, వికసిత్ భారత్ లక్ష్యాలను 1947 లోపు చేరుకుందాం.

# చికిత్సకు లొంగని వ్యాధులు ఎన్నో!

ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరణ ప్రకారం మహమ్మారి తరహా వ్యాధులను అరుదైన వ్యాధులు లేదా రేర్ డిసీజెస్ అని పిలుస్తారు. ప్రతి పదివేల మందిలో దాదాపు పది మందివరకు అరుదైన వ్యాధులతో బాధ పడుతున్నట్లు గమనించారు. అరుదైన వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఫిబ్రవరి చివరి రోజున అనగా 28, ఫిబ్రవరి 2025న నిర్వహించ డం జరుగుతున్నది. అరుదైన వ్యాధిగ్రస్తులకు భరోసా కల్పించడంతో పాటు వాటి నిర్ధారణ, చికిత్సల గూర్చి చర్చించ డం జరుగుతుంది. అ రుదైన వ్యాధుల దినా న్ని వందకు పైగా దేశాలు నిర్వహిస్తూ వాటి పట్ల అవ గాహనలు, పరిశోధనలు, నిర్ధారణలు, చికిత్సలు, పాలసీ నిర్ణయాలు చేయడం కొనసాగుతుంది. అధిక అరుదైన రోగాలకు సరైన చికిత్సలు లేవు. ఉపశమన చికిత్సలు మాత్ర మే అందుబాటులో ఉన్నాయి.



**అరుదైన వ్యాధులు:** ప్రపంచవ్యాప్తంగా 6000 అరుదైన వ్యాధులు ఉన్నాయి. ఈ వ్యాధుల్లో 72 శాతం వరకు క్రోమోజోములకు సంబంధించినవని, దాదాపు 300 మిలియన్లమంది అరుదైన వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు తెలుస్తుంది. అరుదైన వ్యాధుల జాబితాలో నాడీ, నాడీ కండర, జీర్ణక్రి య, క్రోమోజోమ్, చర్మ, ఎముకల, అస్థిపంజర, గుండె, రక్తం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, ఇతర శరీర అవయవాలు లేదా వాటి వ్యవస్థలను ప్రభావితం చేసే రోగాలు వస్తా యి. అరుదైన వ్యాధులకు సూచనగా గులాబీ, ఆకుపచ్చ, నీలం రంగుల బ్యాడ్జిలు లేదా లైట్లు ఉపయోగిస్తారు. భారత్‌కు సంబంధించిన స్వచ్ఛంద సంస్థ అధ్యయనం ప్రకారం ఇండియాలో దాదాపు 263 అరుదైన రోగాలు ఉన్నాయని, ఏడాదికి కనీసం 5,000 మంది వీటి బారిన పడుతున్నారని తేలింది. ముఖ్యమైన అరుదైన వ్యాధుల్లో అకాంతోసైటోసిస్ కొరి యా, అచలేసియా కార్డియా, అక్రోమెసోమెల్క్ డిస్ప్లాజియా, అక్యూట్ ఇన్‌ఫ్లమేటరీ పాలీన్యూరోపతి, లుకేమియా, అడిసన్, ఏఎల్డీ, అలజిల్లే సిండ్రోమ్, బ్లాక్ యూరియా వ్యాధులు వస్తాయి.

**అరుదైన వ్యాధుల దినం–2025 ఇతివృత్తం:** 2025 అరుదైన వ్యాధుల ఇతివృత్తంగా మోర్ ద్యాన్ యు కెన్ ఇమాజిన్ : ఆన్ ఆంథాలజీ ఆఫ్ రేర్ ఎక్స్‌పీరియన్స్ అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. అరుదైన వ్యాధిగ్రస్తులకు ధైర్యాన్ని ఇవ్వడం, వారికి అవసర సహాయం చేయడం, వ్యాధుల గూర్చి పరిశోధనలు చేయడం, కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించడం లాంటివి చేయవచ్చు. అరుదైన వ్యాధిగ్రస్తుల అనుభవాలను ఆన్‌లైన్ వేదికలుగా వివరించడం, వ్యాధు ల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకోవ డం లాంటివి చేయడం జరుగుతోంది. పూర్తిగా అవగాహన లేని, అపార్థం చేసుకున్న అరుదైన వ్యాధులతో నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. పుట్టుకతో వచ్చే ఈ వ్యాధులకు తగు చికిత్సలు లేనందున జాగ్రత్తగా ఉండడం మాత్రమే మన చేతుల్లో ఉన్నదని గమనించాలి.

**(28 ఫిబ్రవరి అరుదైన వ్యాధుల దినం సందర్భంగా)**

# విద్యార్థులకు మానసిక ప్రశాంతత అవసరం

విద్యార్థులకు పరీక్షలు అనగానే ఆందోళన చెందడం, మానసిక ఒత్తిడికి, మానసిక ఆందోళనకు గురవుతుంటారు. మార్చి 5,2025నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరపు పరీక్షలు, మార్చి 6,2025 నుంచి పదవ తరగతి ప్రీఫైనల్ పరీక్షలు, మార్చి 21,2025 నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి.

ఇంటర్మీడియట్‌కు తొమ్మిది లక్షలకు పైగా, పదవతరగతి పరీక్షలకు పదిలక్షలకు పైగా విద్యార్థులు హాజరవుతుండడంతో అధికారులు ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షలకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. విద్యార్థులకు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి వెబ్‌సైట్‌లను అందరికీ అందుబాటులో ఉంచారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టుల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు వరుసగా నోటిఫికేషన్‌లు జారీ చేస్తుండడంతో పాటు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంతో ఎన్నో సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న వారికి మానసిక ఒత్తిడికి గురౌతున్నారు.

విద్యార్థులు పరీక్షలు అనగానే భోజనాలు మానివేయడం, నిద్ర లేకుండా రేయింబవళ్ళు కష్టపడుతూ చదవడం వల్ల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. అనేకమంది విద్యార్థులకు జ్వరం రావడం, కొంతమంది విద్యార్థులకు నీరసంగా ఉండటం, మరికొంతమంది విద్యార్థులకు తల తిరగడం, వాంతులు చేసుకోవడం చేస్తున్నారు. మానసిక శాస్త్ర వేత్తలు, వైద్య నిపుణులు, డాక్టర్‌లు విద్యార్థులకు పరీక్షల సమయంలో కనీసం 6నుండి 7 గంటల వరకు నిద్ర అవసరమని అంటున్నారు. ఎంత ప్రతిభ కలిగిన విద్యార్థులైన నిద్రలేమి వల్ల చదివిం ది మరచిపోవడం, చదివినది జ్ఞాపకం రాక సమయం వృథా కావడం జరుగుతుంది. పరిక్ష హాల్‌లో నిద్ర పోవడం లాంటివి జరుగుతుంటాయి. కంటినిండా నిద్ర, కడుపు నిండా భోజనం చేయడం వల్ల పరీక్ష లోని ఇన్విజిలేటర్ పేపర్ ఇవ్వగానే గబగబా రాయకుండా మొత్తం ఒకసారి ప్రశాంతంగా చదవాలి. ప్రశ్నపత్రం చేతికి రాగానే ముందు మంచి గా వచ్చిన ప్రశ్నలను టిక్కు పెట్టుకోవాలి. తర్వాత మిగిలిన ప్రశ్నలను రాయాలి. ఈ విధంగా పూర్తి గా ప్రశ్నలు పూర్తి చేయాలి. 20 మార్కుల కోసం అర్థగంట ముందు ఆబ్జెక్టివ్ ప్రశ్నలతో కూడిన ప్రశ్న పత్రం ఇస్తారు. ఆబ్జెక్టివ్ ప్రశ్న పత్రం ఇవ్వగానే మెయిన్ పేపర్ కు కట్టి రాయాలి. చివరి నిమిషం లో ఆబ్జెక్టివ్ ప్రశ్న పత్రం ను కట్టకపోవ డం వలన కంగారు ఎక్కువవుతుంది. అసలు పేపర్లు కిందికి మీదకు అవుతాయి. తల్లిదండ్రులు విద్యార్థులకు మార్కు లు, ర్యాంకులు అంటూ మానసిక ఒత్తిడికి గురి చేయరాదు. తల్లిదండ్రులు తమ పిల్లలను వేరే పిల్లలతో పోల్చడం సరికాదు. విద్యార్థులలో ఆత్మన్యూనతా భావం కలుగుతుంది.



**చివరి నిమిషం వరకు చదవడం శ్రేయస్కరం కాదు**

కొంతమంది విద్యార్థులు బస్సులలో వెళ్తూ, ఆటోలలో వెళ్తూ, స్కూటర్ మీద వెళ్తూ చదువుతూనే ఉంటారు. పరీక్షహాల్ లో వెళ్లే నిమిషం ముందువరకు చదువుతూ ఆందోళన పడుతుంటారు. పరీక్షకు వెళ్ళే అర్థగంట ముందు చదవడం ఆపివేసి ప్రశాంతంగా ఉండాలి.

**పరీక్షలకు ఏమేమి తీసుకెళ్ళాలి**

పదవ తరగతి, ఇంటర్మీడియట్, పోటీ పరీక్షలు దేనికైనా వెళ్లే ముందు హాల్ టికెట్ తప్పకుండా తీసుకొని పోవాలి. రెండు పెన్నులు, మంచినీటి బాటిల్, దస్తీ (చిన్న టవల్ లాంటిది) తీసుకొని పోవాలి. పరీక్షా సమయం కంటే అర్థగంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవడం మంచిది. పరీక్షా కేంద్రంలో ప్రశాంతంగా ఉండాలి. ప్రశ్న తీరును బట్టి జవాబులు రాయాలి.

ప్రశ్నల మార్కులకు తగినట్లు సమాధానం ఉండాలి. కేవలం ఒకే ప్రశ్నను పట్టుకొని సమయం వృథా చేయకుండా ఏ ప్రశ్నకు ఎన్ని మార్కులు కేటాయించారు ఎంత సమయం కేటాయించుకోవాలి అనేది ప్రణాళికలు రూపొందించుకోవాలి.

**పరీక్షల ముందు ఎలా చదవాలి ?**

పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్య అనేది విద్యార్థులకు భవిష్యత్తును నిర్ణయించే పరీక్షలు. పరీక్షల ముందు ఎలా చదవాలి అనే ప్రశ్న అనేకమందిని వేధిస్తుంటుంది. ఇప్పటికే దాదాపు అన్ని పాఠాలను పూర్తి చేసుకొని పరీక్షలకు సిద్ధం అయి ఉంటారు. దాదాపు అకడమిక్ పరీక్షలలో గత ఐదు, ఆరు సంవత్సరాల నుండి వచ్చిన ప్రశ్నలు మళ్ళీ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గతంలో జరిగిన పరీక్ష పేపర్లు ఒక్కసారి క్షుణ్ణంగా చదవాలి. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎక్కువగా చేసే తప్పు ఏమిటంటే ప్రశ్నలను సరిగ్గా చదవకపోవడ, చదివిన అర్థం చేసుకోవడంలో తొందరపాటు, ఆతృత వలన తెలిసిన విషయాలను కూడా తప్పుగా జవాబులు రాసే అవకాశం ఉంది. వివరించండి?సమర్థించండి? విశదీకరించండి? మీరు ఏకీభవిస్తారా? విభేదిస్తారా? అంటూ రకరకాలుగా అడిగే అవకాశం ఉంది. సమయం అనేది కూడా చాలా ముఖ్యం. చిన్న ప్రశ్నలకు చిన్నగా, వ్యాసరూప ప్రశ్నలకు పెద్దగా జవాబులు రాయాలి. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలలో వ్యాకరణం, ఉత్తరాలు రాసే విధానం తెలుసుకోవాలి. గణితంలో చాలామంది బెంబేలెత్తి పోతారు. ప్రణాళిక ప్రకారం ప్రతిరోజు ఐదు, ఆరు చిన్న లెక్కలు, ఐదు, ఆరు పెద్ద లెక్కలను చేస్తుండడంతో పరీక్షల సమయంలో ఒత్తిడిని తగ్గించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. భౌతిక,రసాయన, బయోలజీ సబ్జెక్ట్ లలో ఎక్కువగా ఫార్ములాలు, ఈక్వేషన్స్, దయాగ్రామ్స్, రియాక్షన్ ప్రత్యేకంగా నోట్స్ రాసుకొని చదివితే మంచి మార్కులు సాధించడానికి అవకాశాలు ఉంటాయి. సాంఘిక శాస్త్రంలో భారత దేశం, ప్రపంచం పటాలను, తేదీలు, సంఘటనలు, సమకాలీన అంశాలతో ముడిపెట్టి చదవడం కథల మాదిరిగా చదివితే మంచి మార్కులు సాధించడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కష్టపడి చదివే కన్నా ఇష్టపడి చదివితే ఏ సబ్జెక్టైన సులభంగా కనిపిస్తుంది.

పరీక్ష హాల్‌లోకి వెళ్ళగానే ప్రశాంతంగా ఉండండి. పక్కవారు తమ కంటే ఎక్కువ చదివారనో? లేదా పక్కవారు ఏమి చేస్తున్నారో అని సమయం వృథా చేసుకోకుండా పరీక్ష పేపర్ ఇవ్వగానే క్షుణ్ణంగా చదవండి. తెలిసిన ప్రశ్నలను మొదలు నెంబరు వేసి రాయండి. కొట్టివేతలు, రాసిన దానిమీద తిరిగి రాస్తూ దిద్దడం లాంటివి జవాబు పత్రాలలో లేకుండా చూడాలి. పరీక్షలకు సమయం చాలా తక్కువగా ఉన్నందున ఇంట్లో సెల్ ఫోన్ వాడటం, వాట్సాప్, ట్విట్టర్, ఇంటర్నెట్, స్నాప్ షాట్ లని సమ యం వృథా చేసుకోకుండా చదువుపై దృష్టి పెట్టడం అన్ని రకాల శ్రేయోస్కరం. టి.విలు, సినిమాలు పరీక్షలు పూర్తి అయ్యేవరకు దూరం పెట్టండి. కొత్త విషయాలను, చదవని విషయాలను చదివే కంటే గతంలో చదివిన మీకు ముఖ్యమనుకున్న విషయాలను నోట్స్ రూపంలో రాసుకున్నవి, గత ఐదు, ఆరు సంవత్సరాల పరీక్ష పేపర్లను మాత్రమే చదవడం వల్ల ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు వీలుగా ఉంటుంది. పరీక్షలను మానసిక ప్రశాంతతతో రాయండి.

డాక్టర్ ఎస్ విజయ భాస్కర్, 9290826988

# ఢిల్లీ అసెంబ్లీ ఎదుట ఆప్ ఎమ్మెల్యేల నిరసన

## బారికేడ్లతో అడ్డుకుంటున్నారు: ఆతిశీ



**న్యూఢిల్లీ:** ప్రతిపక్ష నేత ఆతిశీ సహా సస్పెన్షన్‌కు గురైన ఆప్ ఎమ్మెల్యేలు గురువారం ఢిల్లీ అసెంబ్లీ ఎదుట నిరసనకు దిగారు. తమను అసెంబ్లీలోకి ప్రవేశించకుండా భద్రతాబలగాలు అడ్డుకున్నాయని ఆరోపించారు. బారికేడ్లతో ప్రధాన ప్రవేశ ద్వారాన్ని మూసివేశారని అన్నారు. దిల్లీలో అధికారం చేపట్టిన బిజెపి నియంతత్వం హద్దులు దాటిపోయిందని ఆతిశీ మండిపడ్డారు. తమను అసెంబ్లీలోకి ప్రవేశించకుండా ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. జై భీమ్ నినాదాలు చేసినందుకే తమను మూడు రోజల పాటు సభ నుండి సస్పెండ్ చేశారని ఆరోపించారు. ఆప్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ ఆవరణలోకి కూడా అనుమతించడం లేదని, ఢిల్లీ అసెంబ్లీ చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదని అన్నారు. సస్పెన్షన్‌కు గురయ్యారంటూ ఎన్నికైన సభ్యులను అసెంబ్లీ ఆవరణలోకి కూడా అనుమతించలేదని ఆప్ ఎమ్మెల్యే సంజీవ్ ఝా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆప్ ఎమ్మెల్యేలను బిజెపి సర్కారు అడ్డుకోవడంపై ఆతిశీ ఎక్స్ వేదికగా స్పందించారు. 'బిజెపి నేతలు అధికారంలోకి రాగానే నియంతత్వంలో అన్ని హద్దులు దాటేశారు. సభలో జై భీమ్ అని నినాదాలు చేసినందుకు మా పార్టీ ఎమ్మెల్యేలను మూడు రోజుల పాటు సస్పెండ్ చేశారు. ఇప్పుడు విధాన సభ ప్రాంగణంలోకి రాకుండా మమ్మల్ని అడ్డుకుంటున్నారు. ఢిల్లీ అసెంబ్లీ చరిత్రలో ఇలాంటి దారుణం ఎన్నడూ చోటుచేసుకోలేదు' అని ఆమె దుయ్యబట్టారు. మద్యం కుంభకోణంపై కాగ్ నివేదికను నిరసిస్తూ ఇటీవల ఆప్ ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఆతిశీ సహా 21 మంది ప్రతిపక్ష సభ్యులను మూడు రోజుల పాటు సస్పెండ్ చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే గురువారం ఉదయం ఆతిశీ సహా పలువురు ఆప్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వద్దకు రాగా... పోలీసులు అడ్డుకున్నారు. స్పీకర్ ఉత్తర్వుల కారణంగా లోనికి వెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు. దీంతో మాజీ సిఎం వారితో వాగ్వాదానికి దిగారు.

# ట్రంప్ ఎదుట నోరెత్తని మోదీ

## సుంకాలు తొలగిస్తే ఆర్థిక వ్యవస్థ పతనమే: కాంగ్రెస్



**న్యూఢిల్లీ:** అమెరికా వస్తు, సామాగ్రిపై సుంకాలు తొలగిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ నాశనం అవుతుందని కాంగ్రెస్ నేత అజయ్ కుమార్ అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల విధానాన్ని మోదీ ప్రభుత్వం ఎండగట్టాలన్నారు. అజయ్ కుమార్ గురువారం విలేకరుల సమావేశంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌తో ట్రంప్ భేటీకి సంబంధించిన వీడియోలు ప్రదర్శిస్తూ... మోదీ తీరును ఆక్షేపించారు. ట్రంప్‌ను మాక్రాన్ తప్పుపట్టడం ఆ వీడియోల్లో కనిపించింది. ట్రంప్‌తో భేటీ అయినప్పుడు మన దేశాన్ని దూషిస్తున్నా మోదీ నోరు మెదపలేదని విమర్శించారు. 'భారత్‌ను సుంకాల వసూలీ దేశమని చెబుతూ తిరిగి సుంకాలు విధిస్తామని ట్రంప్ అన్నారు. భారత్‌ను పదేపదే అవమానించే ప్రయత్నం చేశారు. మోదీ మాత్రం ఎదురు చెప్పలేదు. ఆయనను ఆక్షేపించలేదు. ఆపిల్స్‌పై సుంకాలు తొలగిస్తే హిమాచల్ ఆపిల్ వర్తకులు నష్టపోతారు. ద్రాక్షపై సుంకం ఎత్తివేస్తే ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రపై దాని ప్రభావం పడుతుంది. వాహనాలపై సుంకాలు తొలగిస్తే కార్ల మార్కెట్ కుదేలవుతుంది' అని అజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ట్రంప్ విధానం వల్ల జీడీపీ 0.50.6శాతం మేర తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ... ఆర్థిక వ్యవస్థకు శుత్రువని అజయ్ దుయ్యబట్టారు.

## కఠినచర్యలు అవసరం: జస్టిస్ చంద్రచూడ్



న్యూఢిల్లీ: మహారాష్ట్రలోని పూణెలో 26 ఏళ్ల యువతిపై బస్సులో ఓ దుండగుడు అత్యాచారానికి పాల్పడిన ఘటన ప్రజల్లో ఆగ్రహానికి కారణమైంది. రాజకీయంగా దుమారం రేపుతోంది. దీనిపై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఢివై చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'నిర్భయ ఘటన తర్వాత చట్టాల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. కేవలం చట్టాలతోనే అలాంటి ఘటనలను నివారించలేం. మహిళల కోసం తీసుకొచ్చిన చట్టాలను సక్రమంగా అమలు చేయాలి. ఎక్కడికి వెళ్లినా తాము సురక్షితంగా ఉన్నామనే నమ్మకాన్ని కలిగించాలి. ఇలాంటి కేసుల్లో సరైన దర్యాప్తు, కఠిన చర్యలు అత్యంత కీలకం. న్యాయవ్యవస్థ, పోలీసులకు పెద్ద బాధ్యత ఉంది. వీరితో పాటు సమాజానికి కూడా బాధ్యత ఉంది' అని జస్టిస్ డీవై చంద్రచూడ్ అన్నారు

# ఎన్నికల సంఘం కార్యాలయం ముందు నిరవధిక దీక్ష చేస్తా: మమత



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. ఎన్నికల సంఘం సహాయంతో ఇతర రాష్ట్రాలు ప్రత్యేకించి హర్యానా నుంచి నకిలీ ఓటర్లను తమ రాష్ట్ర జాబితాలో బి జెపి చేర్చుతోందని దుయ్యబట్టారు. వెంటనే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం కార్యాలయం ముందు నిరవధిక దీక్ష చేపడతానని హెచ్చరించారు. తణమూల్ కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడిన మమత... భారత ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్‌ను నియమించడంపైనా ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘాన్ని బిజెపి ప్రభావితం చేస్తోందని ఆరోపించారు. 2006లో భూసేకరణ వ్యతిరేక ఆందోళనల క్రమంలో చేపట్టిన 26 రోజుల నిరాహార దీక్షను ఆమె గుర్తుచేశారు. ఓటర్ల జాబితాను సరిచేసి, తప్పుడు ఓటర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. లే దంటే ఈసీ కార్యాలయం ముం దు దీక్ష చేపడతానని అన్నారు. ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు హర్యానా, గుజరాత్ ఓటర్లను తమ రాష్ట్ర జాబితాలో చేర్చుతోందని మమతా బెనర్జీ ఆరోపించారు. ఢిల్లీ, మహారాష్ట్రల్లోనూ బిజెపి ఈ తరహా వ్యూహాలు అమలు చేసిందన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తే విజయం సాధించలేమని బిజెపికి తెలుసునని, అందుకే తప్పుడు జాబితా రూపొందించే పనిలో పడిందన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఇక్కడ రావని, బయట వ్యక్తులు (బిజెపి) బెంగాల్‌ను స్వాధీనం చేసుకోవడాన్ని తాము అనుమతించబోమన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 294 స్థానాలకు 215 చోట్ల విజయం సాధిస్తామని మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు.

# హిందితో ఉత్తర భారతంలో 25 భాషలు కనుమరుగు: స్టాలిన్



**చెన్నై:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, తమిళనాడులోని అధికార డిఎంకే మధ్య హిందీ భాష విషయంలో మాటల యుద్ధం నడుస్తోంది. కేంద్ర ప్రభుత్వం దేశంపై రుద్దాలనుకుంటున్న త్రిభాషా సూత్రంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. హిందీ కారణంగా 25 ఉత్తర భారతీయ భాషలు కనుమరుగైపోతున్నాయని విమర్శించారు. గురువారం ఎక్స్ వేదికగా ఆయన ఈ పోస్టు పెట్టారు. 'ఇతర రాష్ట్రాల సోదర, సోదరీమణులారా... హిందీ కారణంగా ఎన్ని భారతీయ భాషలు కనుమరుగయ్యాయో ఎప్పుడైనా ఆలోచించారా? వందేళ్లలో ఉత్తర భారతంలో 25 భాషలు కనుమరుగయ్యాయి. భోజ్‌పురి, మైథిలీ, బుందేలీ, గర్వాలీ, కుమావోని, మాగాహి, మార్వారీ, మాల్వీ, చత్తీస్‌గఢి, సంథాలీ, అంజికా ఇలా అనేక భాషలు మనుగడ కోసం ఎదురుచూస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, బీహార్ హిందీ రాష్ట్రాలు కావు. వాటి అసలు భాషలు గతంలో కలసిపోయాయి. తమిళనాడుకు అలాంటి పరిస్థితి రాకూడదనే ప్రతిఘటిస్తున్నాం. జాతి, సంస్కతిని నాశనం చేయడానికి భాషలపై దాడి చేస్తున్నారు' అని స్టాలిన్ విమర్శించారు. జాతీయ విద్యావిధానం(ఎన్‌ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాష నేర్చుకోవాలని కేంద్రం పేర్కొంది. అయితే తాము ద్విభాషా సూత్రానికే కట్టుబడి ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డీఎంకే ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. తమిళభాషకు, రాష్ట్రానికి, ప్రజలకు నష్టం కలిగించే చర్యలను అనుమతించబోమని స్టాలిన్ పేర్కొన్నారు. దీనిపై కొన్ని రోజులుగా మాటల యుద్ధం నడుస్తోంది.

# తుది వరకు హిందువునే... కాంగ్రెస్‌ను వీడను బిజెపికి మద్దతు ఇవ్వను

: డికె శివకుమార్ స్పష్టీకరణ



**బెంగళూరు:** హిందువుగా పట్టాను... తుది వరకు హిందువుగానే ఉంటానని కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ అన్నారు. అలాగే చివరి వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని ఆయన ప్రకటించారు. తాను బిజెపికి మద్దతు ఇస్తున్నట్లు తప్పుడు ప్రచారం జరుగుతోందని, ఎట్టి పరిస్థితుల్లో ఆ పార్టీకి మద్దతు ఇవ్వనని స్పష్టంచేశారు. ఉత్తరప్రదేశ్‌లో మహా కుంభమేళ ఏర్పాట్లను తాను ప్రశంసించడాన్ని కొందరు తప్పుపడుతున్నారని, అందులో తప్పేముందని డికె శివ ప్రశ్నించారు. మహా కుంభమేళాలో పాల్గొనడం, ఈషా ఫౌండేషన్‌లో శివరాత్రి వేడుకలకు వెళ్లడం వల్ల తనపై తప్పుడు ప్రచారం సాగుతోందన్నారు. జైను, సిక్కు మతాలకు... దర్గాలు, చర్చీలకూ తాను వెళ్లినట్లు చెప్పారు. అన్ని మతాలను గౌరవిస్తానన్నారు. కాంగ్రెస్ అందరినీ సమైక్యంగా భావిస్తుందని, మహాత్మా గాంధీ, నెహ్రూ, ఇందిరా గాంధీ సమైక్య విధానం పాటించారని డికె శివకుమార్ అన్నారు. సోనియాగాంధీ ఉగాది జరుపుకోవడం చూశానన్నారు. 'మనకంటే ఎక్కువ భారతీయతను పాటించే వారి నాయకత్వంలో ఉన్నాను. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేది శివుడి పేరు. కాంగ్రెస్ పార్టీ శ్రేష్టమైనదని, దానికి ఓ గొప్ప చరిత్ర ఉంది. చివరి వరకు ఇదే పార్టీలో ఉంటా' అని డికె శివ కుమార్ వెల్లడించారు. సమష్టి నాయకత్వంలో ముందుకు వెళతామన్నారు. బోర్డులు, కార్పొరేషన్లలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులకు ప్రాధాన్యత ఇస్తామని డీకే శివకుమార్ అన్నారు.

# ఆ వీధుల పేర్లు మార్చండి



**న్యూఢిల్లీ:** మోదీ ప్రభుత్వం హిందూత్వ ఎజెండాను దూకుడుగా ముందుకు తీసుకువెళుతోంది. ఇప్పటికే అధికారంలోకి వచ్చిన ప్రతి రాష్ట్రంలోనూ నగరాలు, వీధులకు ఉన్న ముస్లిం పేర్లు తొలగిస్తున్నది. తాజాగా తమ నియోజకవర్గాల్లో ఉన్న ముస్లిం పేర్లు మార్చాలంటూ గురువారం బిజెపి ఎమ్మెల్యేలు ప్రతిపాదనలు ప్రవేశపెట్టారు. 'నజాఫ్‌గఢ్' పేరును 'నహర్‌ఘర్'గా మార్చాలని బిజెపి ఎమ్మెల్యే నీలం పహల్వాన్ తన ప్రతిపాదనలో పేర్కొన్నారు. మొఘల్ పాలకుడు ఔరంగజేబు నియోజకవర్గం పేరును మార్చారని, అసలు పేరును పునరుద్ధరించాలని కోరారు. ఆర్‌కేపురం నియోజకవర్గంలోని మహ్మద్‌పూర్ పేరును మాధవపూర్‌గా మార్చాలంటూ ఆర్‌కేపురం ఎమ్మెల్యే అనిల్ శర్మ సైతం అసెంబ్లీలో ప్రతిపాదన సమర్పించారు. తన నియోజకవర్గం ఢిల్లీ గ్రామీణ ప్రాంతానికి చెందినదని, హర్యానాలోని మూడు ప్రాంతాలకు సరిహద్దుగా ఉందని నీలం పహలావ్న్ అసెంబ్లీకి తెలిపారు. మొఘల్ పాలకుడు, చక్రవర్తి షాఆలం2 నజఫ్‌గఢ్‌ను స్వాధీనం చేసుకున్నప్పుడు ఈ ప్రాంతంలో చాలా అణచివేత జరిగిందని అన్నారు. అనంతరం 1857 తిరుగుబాటు సమయంలో... రాజానహర్ సింగ్ పోరాడి తిరిగి ఈ ప్రాంతాన్ని ఢిల్లీ ప్రావిన్స్‌లోకి తీసుకువచ్చారని అన్నారు. అప్పటి నుండి ఎంపి పర్వేశ్ వర్మ సహా తాము నజాఫ్‌గఢ్ పేరును నహర్‌ఘర్‌గా మార్చేందుకు యత్నిస్తున్నామని అన్నారు. ఈ మార్పు చాలా ముఖ్యమని, ముస్లింల హయాంలో ప్రజలు తీవ్ర అణచివేతకు గురయ్యారని, ఈ ప్రాంత రాజులు వారి ఉనికి కోసం పోరాడారని అన్నారు.

# కోమాలో భారతీయ విద్యార్థిని...

## కేంద్రం చొరవతో వీసా ఇంటర్వ్యూకు అమెరికా ఓకే



న్యూఢిల్లీ: కోమాలో ఉన్న భారతీయ విద్యార్థిని కుటుంబం అభ్యర్థనపై అమెరికా నుంచి స్పందన వచ్చింది. భారత ప్రభుత్వం సంప్రదింపుల నేపథ్యంలో వీసా ఇంటర్వ్యూకు అమెరికా అవకాశం కల్పించింది. శుక్రవారం ఉదయం 9 గంటలకు స్లాట్ కేటాయించింది. వీసా కోసం బాధితురాలి తండ్రి చేస్తోన్న ప్రయత్నాలు తమ దృష్టికి రావడంతో భారత విదేశాంగ శాఖ అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరిపింది. దీంతో అమెరికా సానుకూలంగా స్పందించింది. కోమాలో ఉన్న భారతీయ విద్యార్థిని కుటుంబానికి సహాయం అందించేందుకు కేంద్రం ప్రభుత్వం ముందుకొచ్చింది. బాధితురాలి తండ్రి ఆవేదన తమ దష్టికి రావడంతో అమెరికా ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించింది. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. వీసా లేక అత్యవసర ప్రయాణానికి అనుమతి ఇవ్వాలంటూ భారత విదేశాంగశాఖకు చెందిన అమెరికా విభాగం అక్కడి ప్రభుత్వాన్ని సంప్రదించింది. కాలిఫోర్నియా యూనివర్సిటీలో పీజీ చేస్తోన్న నీలమ్ షిండే ఫిబ్రవరి 14న రోడ్డు ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. కారు ఢీకొనడంతో షిండే తల, ఛాతి భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఉంటున్న ఆమె కుటుంబానికి ఫిబ్రవరి 16న ఈ విషయం తెలిసింది. నీలమ్ తండ్రి వెంటనే వీసా కోసం దరఖాస్తు చేసుకున్నా... అది ఇంకా పెండింగ్‌లోనే ఉంది. ఎన్‌సీపీ(ఎస్‌పీ) ఎంపీ సుప్రియా సూలే చేసిన సోషల్ మీడియా పోస్టు ద్వారా ఆ కుటుంబం ఆవేదన అందరి దష్టికి చేరింది. 'నీలమ్ షిండే అనే విద్యార్థి అమెరికాలో ప్రమాదానికి గురై అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మెడికల్ ఎమర్జెన్సీ కారణంగా కుమార్తె వద్దకు వెళ్లేందుకు ఆమె తండ్రి ప్రయత్నిస్తున్నారు. ఆయన అత్యవసర వీసా కోసం దరఖాస్తు చేస్తున్నారు. ఆయనకు సహాయం చేయాలని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్, భారత దౌత్య కార్యాలయాన్ని కోరుతున్నా' అని ఎంపీ సుప్రియా సూలే ఎక్స్ వేదికగా కోరారు.

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 869 of 2024**

Between :-

**Sri Sai Thirumala Chit Funds Pvt Ltd., Bhoopalpally-Branch**

**..... Disputant**

And

**Kududula Srinivas & Others**

**.....Opponents**

4. Pidugu Srinivas, S/o, Rayanarsu, Age: 52 Yrs, Occu: General Mazdoor, O/o: RG-5-Incline, Godavarikhani, R/o: Q.No: 9-121, Godavarikhani, Peddapally-505209.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **07-03-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 870 of 2024**

Between :-

**Sri Sai Thirumala Chit Funds Pvt Ltd., Bhoopalpally-Branch**

**..... Disputant**

And

**Kancharakuntla Sarala & Others**

**.....Opponents**

3. Pasunooti Rajender, S/o, Kanakaiah, Age: 50 Yrs, Occu: General Mazdoor, R/o: Q.No: T2-311, Krishna Colony, Bhupalaplly-506169.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **07-03-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 871 of 2024**

Between :-

**Sri Sai Thirumala Chit Funds Pvt Ltd., Bhoopalpally-Branch**

**..... Disputant**

And

**Chittampelli Shankar & Others**

**.....Opponents**

3. Besta Srinivas, S/o, Ashalu, R/o: Plot No.882, Subash Colony, Bhupalpally, Jayashankar Bhupalpally.
4. Gundu Rajashekar, S/o, Narsaiah, R/o: H.No: 17-412, Jawaharnagar, Bhupalpally, Jayashankar Bhupalpally.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **07-03-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 872 of 2024**

Between :-

**Sri Sai Thirumala Chit Funds Pvt Ltd., Bhoopalpally-Branch**

**..... Disputant**

And

**Bhupelly Ravinder & Others**

**.....Opponents**

2. ParsaVenkateshwarlu,S/o,Lingaiah, R/o: Q.No: D-1380, Jawaharnagar, Godavarikhani, Peddpally.
3. Patakula Ramesh Babu, S/o, Hanumanthu, R/o: H.No: 14-2-84, Parusuramnagar, Godavarikhani, Peddapally.
4. Erukala Mallesh, S/o, Lingaiah, R/o: H.No: 14-2-129, Parusaramnagar, Godavarikhani, Peddapally.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **07-03-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 676 of 2024**

Between :-

**Shri Kamalajoythi Chits Pvt Ltd., Thorrur-Branch**

**..... Disputant**

And

**THUMMA NAGARAJU & Others**

**.....Opponents**

1. Sri. Thumma Nagaraju, S/o, Sadaiah, Age: 38 Yrs, Occu: Business, R/o: H.No: 5-68, Kodakandla, Jangaon.
2. Sri. Masuram Rajesh Kumar, S/o, Mohan, Age: 41 Yrs, Occ: S.G.T, O/o: UPS, Gantlakunta, Peddavangara, R/o: H.No: 2-181/A, Opp: Saibaba Temple, Kodakandla, Jangaon.
3. Sri. Bandarai Saidulu, S/o, Venkataiah, Age: Yrs, Occ: PET, O/o: ZPHS, Wanaparthy, Lingahlaghanpur, R/o: H.No: 1-6, Ward No.1, Kodakandla, Jangaon.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **07-03-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 677 of 2024**

Between :-

**Shri Kamalajoythi Chits Pvt Ltd., Thorrur-Branch**

**..... Disputant**

And

**YARRAMREDDY AMARENDAR REDDY & Others**

**.....Opponents**

1. Sri. Yarramreddy Amarendar Reddy, S/o, Madhusudhan Reddy, Age: 61 Yrs, Occ: Business, R/o: H.No: 2-99, Pothireddypally, Rayaparthy, Warangal.
2. Sri. Banda Ram Reddy, S/o, Venkat Reddy, Age: 55 Yrs, Occ: S.G.T, O/o: MPPS, Kistapuram, Rayaparthy, R/o: H.No: 2-4-1214/5, Vidhya Nagar, Hanamkonda Dist.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **07-03-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 680 of 2024**

Between :-

**Shri Kamalajoythi Chits Pvt Ltd., Thorrur-Branch**

**..... Disputant**

And

**BOMMERABOINA SUDHAKAR & Others**

**.....Opponents**

1. Sri. Bommeraboina Sudhakar, S/o, Yellaiah, Age: 34 Yrs, Occ: Business, R/o: Authapuram, Peddavangara, Mahabubabad.
2. Sri. Nanabala Krishna, S/o, Somaiah, Age: 40 Yrs, Occ: Business, R/o: H.No: 16-65/2, Teachers Colony, Thorrur, Mahabubabad.
3. Sri. Thammi Upender Rao, S/o, Narayana, Age: 65 Yrs, Occu: Business, R/o: H.No: 15-21, Main Road, Thorrur, Mahabubabad.
5. Sri. Mohammed Sajith, S/o, Sabbeer Ali, Age: 48 Yrs, Occ: Multi Health Supervisor(M), O/o:PHC, Thaicherla, Malharrao, Bhupalpally, R/o: H.No: 19-6-256, Rangashaipet, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **07-03-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 867 of 2024**

Between :-

**Sri Sai Thirumala Chit Funds Pvt Ltd., Bhoopalpally-Branch**

**..... Disputant**

And

**Samala Harish Reddy & Others**

**.....Opponents**

1. Samala Harish Reddy, S/o, Mohan Reddy, Age: 39 Yrs, Occu: Pvt. Employee, R/o:H.No:9-184, Karalmarks Colony, Bhupalpally, Jayashankar Bhupalpally.
2. Ramagiri Ilaiah, S/o, Komuraiah, Age: 46 Yrs, Occu: Operarter, O/o: KTK-1-Incline, SCCL, Bhupalpally, R/o: Q.No: 163, Block-12, KL Mahendra Colony, Bhupalpally, Jayashankar Bhupalpally.
3. Venuganti Laxmana, S/o, Kistaiah, Age: 48 Yrs, Occu: General Mazdoor, O/o:KTK-1 Incline, SCCL Bhupalpally, R/o:H.No:7-58, Reddy Colony, Bhupalpally, Jayashankar Bhupalpally.
5. Banda Devender Reddy, S/o, Ramnarsimha Reddy, Age: 53 Yrs, Occu: General Mazdoor, O/o: KTK-1 Incline, R/o:H.No:208, Krishna Colony, Bhupalpally, Jayashankar Bhupalpally.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **07-03-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 865 of 2024**

Between :-

**Sri Sai Thirumala Chit Funds Pvt Ltd., Bhoopalpally-Branch**

**..... Disputant**

And

**PILLALA INDHIRA & Others**

**.....Opponents**

3. Nerella Prabhakar, S/o, Manikyam, R/o: H.No: 10-32, Kakatiya Colony, Bhupalpally, Jayashankar Bhupalpally-506169.
4. Bathini Sudharshan, S/o, Veeresham, R/o: Kakatiya Colony, Bhupalpally, Jayashankar Bhupalpally - 506169.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **07-03-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 868 of 2024**

Between :-

**Sri Sai Thirumala Chit Funds Pvt Ltd., Bhoopalpally-Branch**

**..... Disputant**

And

**Palakura John Victor & Others**

**.....Opponents**

1. Palakura John Victor, S/o, Sathiraju, R/o: Q.No: T2-450, Krishna Colony, Bhupalpally, Jayashankar Bhupalpally.
2. Lanka Venkataiah, S/o, Rajaiah, Plot No. 514, Krishna Colony, Bhupalpally, Jayashankar Bhupalpally.
4. Pillala Kumaraswamy, S/o, Cheralu, R/o: Q.No: T2-451, Krishna Colony, Bhupalpally, Jayashankar Bhupalpally.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **07-03-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

---

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ARB.NO. 866 of 2024**

Between :-

**Sri Sai Thirumala Chit Funds Pvt Ltd., Bhoopalpally-Branch**

**..... Disputant**

And

**Kathula Saraiah & Others**

**.....Opponents**

5. Erukala Mallesh, S/o, Lingaiah, Age: 54 Yrs, Occu: Business, R/o: H.No: 14-2-129, Parusharamnagar, Godavarikhani, Peddapally.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **07-03-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

# ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్



## 'వెబ్ కాస్టింగ్' ద్వారా పోలింగ్ సరళి పరిశీలించిన అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** నల్లగొండ,వరంగల్,ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. జిల్లాలోని 23 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా పోలింగ్ జరుగుతున్న తీరు, ప్రతి రెండు గంటలకు ఒకసారి ఎన్నికల సరళిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 2664 ఓట్లకుగాను 2530 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో ముగిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఈడిఎం గఫార్, సిబ్బంది పాల్గొన్నారు.

మోతె: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఇన్ చార్జ్ తహసీల్దార్ వంశీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 44 మంది ఉపాధ్యాయులు ఉండగా వారి ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో వినియోగించుకున్నట్లు తెలిపారు. పోలింగ్ అధికారి నాగలక్ష్మి, ఎంపిడిఓ ఆంజనేయులు, సిఐ రామకృష్ణారెడ్డి,లు ఉన్నారు.

## 95.8 ఓటింగ్ శాతం నమోదు



**ప్రజాపక్షం/భూధాన్ పోచంపల్లి:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసినట్లు యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్పష్టం చేశారు. ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 137 బూత్ కేంద్రాన్ని, ఓటింగ్ సరళిని పరిశీలించిన ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు.జిల్లావ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉపాధ్యాయులు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును దాదాపు సంపూర్ణంగా వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. పోచంపల్లి మండలంలో48 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా ఎన్నికలు ముగిసే సమయానికి 46 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. పురుషులు 29 మహిళా ఉపాధ్యాయులు17 మంది ఓటింగ్లో పాల్గొన్నారు. 95.8 ఓటింగ్ శాతం నమోదయినట్లు ఇంచార్జి తహసిల్దార్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ, చౌటుప్పల్ ఎసిపి మధుసూదన రెడ్డిలు సందర్శించి పరిశీలించారు. ఓటు వేయడానికి గైర్హాజరైన ఒక ప్రధానోపాధ్యాయురాలు గురించి ఆరా తీయటం గమనార్హం.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులు 2 కాగా 17 మంది స్వతంత్ర అభ్యర్థులతో కలుపుకొని మొత్తం 19 మంది పోటీలో ఉన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఎస్సై భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు చేసి పోలింగ్ కేంద్రానికి సమీపంలో 144 సెక్షన్ అమలు చేశారు.

## ఉపాధి అవకాశాలకు రుణ మంజూరు ప్రక్రియను వేగవంతం

### జిల్లా కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశం

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి :** జిల్లాలో ఉపాధి అవకాశాలను కల్పించేందుకు బ్యాకర్లు రుణ మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సంతోష్ సంబంధిత అధికారలను ఆదేశించారు. గురువారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స హాల్లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు.మార్చి 2న సిఎం రేవంత్ రెడ్డి వనపర్తికి రానున్న నేపథ్యంలో ఉద్యోగ,రుణ మేళా స్టాల్స్ ఏర్పాట్లపై అధికారులతో వీడియో కాన్పరెన్స్ ద్వారా సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని అధికారలను ఆదేశించారు. జిల్లాలో విద్య,గృహ నిర్మాణాలకు రుణాల మంజూరు తక్కువగా ఉండడంతో ,నిర్దేశించిన లక్ష్యాల మేరకు నిబందనల మేరకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిసిసిబి చైర్మెన్ మామిళ్లపల్లి విష్ణువర్దన్ రెడ్డి,అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సిండరావు,ఎల్.ఎం.డి అయ్యపురెడ్డి,నాబార్డు డిడిఎం మనోహర్ రెడ్డి, రామలింగేశ్వర్ గౌడ్,రమేష్ బాబు,గోవిందయ్య పాల్గొన్నారు.

## అనర్హత వేటు భయంతోనే ఎమ్మెల్యే కండువా డ్రామ

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి :** గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బిఆర్ఎస్ పార్టీ నుంచి ఫిరాయింపు ఎమ్మెల్యేలను అనర్హత వేటు వేయాలని ఆ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో తాజా పరిమాణాలతో అనర్హత వేటు భయంతోనే ఎమ్మెల్యే కండువ డ్రామ ఆడుతున్నాడని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గద్వాల జిల్లా ప్రతిష్టను రాష్ట్ర వ్యాప్తంగా అప్రతిష్టపాలు చేశాడన్నారు. అభివృద్ధి పేరుతో పార్టీ ఫిరాయింపు చేయడంతో సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందనే భయంతోనే లీగల్గా ఎవిడెన్స్ కోసం గద్వాలలో ఫ్లెక్సీలలో తన పోటోకు కాంగ్రెస్ పార్టీ కండువా వాడుతున్నారని గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడన్నారు.

## ట్యాంకర్ల ద్వారా పొలానికి నీరు



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని పాచిల్ల గ్రామంలో రైతు తూనం నరేష్ తన పొలానికి నీరు సరిపోకపోవడంతో గురువారం ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకువచ్చి తన పొలం ఎండిపోకుండా కాపాడుకుంటున్న పరిస్థితి. మండల వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఈసారి భూగర్భ జలాలు కూడా లేక పొలాలలో ఉన్న బోర్లు కూడా పూర్తి స్థాయిలో ఎండిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో తమ పంటలను కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో డబ్బులు ఖర్చు చేసి మరి ట్యాంకర్లను కొనుగోలు చేసి పంట ఎండిపోకుండా కాపాడుకుంటున్నారు. గుండాల మండల వ్యాప్తంగా ఉన్న చెరువులను, కుంటలను నవాబుపేట రిజర్వాయర్ ద్వారా నీటిని పంపించి నింపినట్లయితే పంటలకు సాగు నీటి కష్టాలు తీరుతాయని కోరారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య స్పందించి నవాబు పేట రిజర్వాయర్ ద్వారా మండల వ్యాప్తంగా ఉన్న చెరువులను, కుంటల ను నింపి రైతులకు సాగు నీరు అందించి పంట పొలాలు ఎండిపోకుం డా, రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

### 2664 మందికి కాను 2530 మంది ఓటు హక్కు వినియోగం

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని మొత్తం 23 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 2664 మంది ఓటర్లు ఉండగా వీరిలో 2530 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ పర్యవేక్షణలో పోలీసులు పోలింగ్ కేంద్రాల వద్ద 300 మంది పోలీసులతో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని ఎవిఎం పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. పోలింగ్ సరళిని పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడుతు ఉదయం 8 గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని చెప్పారు. ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంతమైన వాతావ రణంలో వినియోగించుకునేలా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. ఆర్డిఓ వేణుమాధవ రావు, డిఎస్పి రవి, తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి ఉన్నారు.

### పోలింగ్ తీరు పరిశీలించిన అదనపు కలెక్టర్




**ప్రజాపక్షం/యాదాద్రి :** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ తీరును జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి పరిశీలించారు. గురువారం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆలేరు టౌన్లో గల పోలింగ్ స్టేషన్ నెంబర్.129 జరుగుతున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ నిర్వహణను అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి, రెవెన్యూ అదనపు కలెక్టర్ సరళిని పరిశీలించారు.

### 54 మంది ఓటు వేశారు



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** వరంగల్ఖమ్మంనల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సూర్యాపేట డిఎస్పి రవి తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రంలోని భద్రత ఏర్పాట్లను స్థానిక పోలీసులను అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా మొత్తం 54 మంది ఓటర్లు ఉండగా 54 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### మోటకొండూర్ మండలంలో 96 శాతం

**ప్రజాపక్షం /మోటకొండూర్:** వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం మోటకొండూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 96 శాతం పోలింగ్ నమోదయిందని తహసిల్దార్ నాగదివ్య తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటలకు వరకు పోలింగ్ జరగగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, పోలింగ్ సరళి పరిశీలించారు. ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. 144 సెక్షన్ అమలు చేశారు. 26 మందిలో 20 మంది పురుషులు కాగా 5 మంది మహిళా టీచర్లు తమ ఓటును వినియోగించుకున్నట్లు చెప్పారు.

### 25 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు ప్రశాంతంగా ముగిసింది. 125వ పోలింగ్ స్టేషన్లో 12 మంది పురుషులు 14 మంది మహిళ ఓటర్లు గాను 25 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఒక మహిళా ఓటరు ఓటింగ్లో పాల్గొన్న లేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.శ్రీధర్ తెలిపారు.

### ఎమ్మెల్సీ ఎన్నికలను పరిశీలించిన ఆర్డిఒ

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను ఆర్డిఓ కృష్ణారెడ్డి పరిశీలించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 46 మంది ఉపాధ్యాయులు గాను 43 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 25 మంది స్త్రీలు 18 మంది ఓటు వినియోగించుకున్నట్లు తహసిల్దార్ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ మల్లికార్జున్ రావు, వెంకటేశ్వర్లు, ఎంఈఓ మహాదేవ రెడ్డి పాల్గొనగా ఎస్సై కృష్ణయ్య బందోబస్తు నిర్వహించారు.

### ప్రశాంతంగా పోలింగ్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ, అధ్యాపక ఎంఎల్సి ఎన్నికల పోలింగ్లో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 193వ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 84 ఓటర్లు ఉండగా 80 పోలైనట్లు పిఓ అన్వర్ హుస్సేన్ తెలిపారు. ఒక ఓటు డబుల్ ఉన్నట్లు తెలిపారు. ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల విధుల్లో ఆర్ఐలు శ్యామ్ సుందర్రెడ్డి, శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏపివో, విపివోలు, మైక్రో అబ్జర్వర్ హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 30 మంది ఓటు వినియోగం

**ప్రజాపక్షం/ మాడ్గులపల్లి:** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి గురువారం నిర్వహించిన ఎన్నికల పోలింగ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం 32 మంది ఓటర్లు ఉండగా 30 మంది ఓటు హక్కును వినియోగించుకున్నార. పోలింగ్ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్లు పరిశీలించారు. అనంతరం వారు మండల కేంద్రంలో నిర్మించే పోలీస్ స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల నూతన భవనాల నిర్మాణానికి మూడు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. వారి వెంట తహసీల్దార్ సురేష్, ఎస్ఐ కృష్ణయ్య, ఆర్ఐ రేణుక, పంచాయతీ సెక్రటరీ ఖాసీం, నాగయ్య, జానయ్య పాల్గొన్నారు.



### డివిజన్ వ్యాప్తంగా 94.98 శాతం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా పది మండలాల పరిధిలో నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పది మండలాల పరిధిలో 1314 మంది ఓటర్లు ఉండగా 1248 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. డివిజన్ వ్యాప్తంగా 94.98 శాతం పోలింగ్ నమోదైంది. అడవిదేవులపల్లిలో వందశాతం నమోదు కాగా వేములపల్లిలో అత్యల్పంగా 88.89శాతం పోలింగ్ నమోదైంది. మాడ్గులపల్లి మండలంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్లు, మిర్యాలగూడ బకల్వాడి హైస్కూల్లోని పోలింగ్ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ పరిశీలించారు.

### పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పి



**ప్రజాపక్షం/చివ్వెంల:** నల్లగొండ,వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాన్ని కలియతిరిగారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట చివ్వెంల ఎస్ఐ మహేశ్వర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

### కోదాడలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ డివిజన్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. సాయంత్రం పోలింగ్ ముగిసే సమయం నాలుగు గంటల వరకు మొత్తం పోలింగ్ 95.22 శాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో 420 పురుషులు, 258 మంది మహిళలు మొత్తం 678 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**ప్రజా పక్షం /తిరుమలగిరి సాగర్ :** తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో భాగంగా గురువారం పోలింగ్ శాతం ముగిసింది, ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. తిరుమలగిరి (సాగర్ )లో 41 ఓట్ల గాను 39 ఓట్లు పోల్ కాగా 30 మంది పురుషులు 9 మంది మహిళలు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ 95 శాతం ఓట్లు పోలైనట్లు సెక్టోరల్ అధికారి యాదగిరి తెలిపారు.

# నల్లగొండలో 94.55 శాతం పోలింగ్



**ప్రజాపక్షం /నల్లగొండ ప్రతినిధి:** ఉమ్మడి వరంగల్,ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా సాగింది. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది.ఈ ఎన్నికల బరిలో 19 మంది పోటీలో ఉన్నారు. పోలింగ్ ప్రారంభం నుండి ఉపాధ్యాయ ఓటర్లుపోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఉమ్మడి వరంగల్,ఖమ్మం,నల్లగొండ జిల్లాలో ఉదయం 10 గంటలకు 16.78 ఓట్లు నమోదు కాగా ,మధ్యాహ్నం 12 గంటలకు 48.68 ,2 గంటలకు 76.33 పోలింగ్ ముగిసే 4 గంటల సమయానికి 93.55 ఓట్లు నమోదయ్యాయి.నల్లగొండ జిల్లాలో 94.66, సూర్యాపేట 94.97, యాదాద్రి భువనగిరి 96.54,ఖమ్మం 93.03,భద్రాద్రి 91.89,ములుగు 92.83,జయశంకర్ భూపాల్పల్లి 93.62,మహబూబాబాద్ 94.47, వరంగల్ 94.13,హనుమకొండ 91.66, జనగాం 94.31,సిద్దిపేట జిల్లాలో 93.98 శాతం పోలింగ్ నమోదు కావడం జరిగింది. వరంగల్ ,ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎంఎల్ సి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు.గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైన తర్వాత జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల, సెయింట్ అల్ఫాన్సస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. అంతేకాక పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు,పోలింగ్ నమోదు, తదితర విషయాలను పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా వరంగల్ ,ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పరిధిలోకి వచ్చే 12 జిల్లాల పోలింగ్ సరళిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా నియోజకవర్గ పరిధిలోకి వచ్చే అన్ని జిల్లాల పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని సాంకేతికంగా పర్యవేక్షించడం జరిగిందని, సాంకేతికత వల్ల ఇది చాలా సులభం అయిందని తెలిపారు. తనతో పాటు, అదనపు కలెక్టర్ ,ఏ ఆర్ ఓ, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, వారి ఏ ఆర్ ఓ లు ఇతర బృందాలు పూర్తిగా సహకారం అందించి సమన్వయంతో పని చేయడం జరిగిందని తెలిపారు. 12 జిల్లాల పరిధిలో ఎంఎల్ సి ఎన్నికలు జరగడం తమకు సవాల్ గా ఉన్నప్పటికీ అందరి సహకారంతో ఎన్నికలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల. లెక్కింపు కు సంబంధించి నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాల బావివద్ద ఉన్న గోదాములో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ,స్ట్రాంగ్ రూమ్ వద్ద ఎస్కార్ట్ ఏర్పాటు ,బందోబస్తును ఏర్పాటు చేశామని ,మార్చి 3 న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ జరగనుందని ఆమె తెలిపారు. ఉదయం 10 గంటలకు 20.31 ,మధ్యాహ్నం 12 గంటలకు 55.48 ,మధ్యాహ్నం 2:00కు 80.61 శాతం, సాయంత్రం 4 గంటలకు 94.6 ఓట్లు పోలయ్యాయి.అదనపు కలెక్టర్,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏ ఆర్ ఓ జె. శ్రీనివాస్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.





## మున్సిపాలిటీ అభివృద్ధి పనులు పెండింగ్ ఉండొద్దు

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మున్సిపల్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసి మున్సిపాలిటీ అభివృద్ధి పనులలో పెండింగ్ లేకుండా చూడాలని కమిషనర్ను ఆదేశించారు. గురువారం తనిఖీ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ మున్సిపాలిటీలో పరిధిలో ఉన్న టాక్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. టాక్స్ కలెక్షన్ డిమాండ్ సమయానికి నోటీసులు జారీ చేస్తున్నారా లేదా అని అడిగి టాక్స్ కలెక్షన్ స్పీడ్ అప్ చేయాలని కమిషనర్ను ఆదేశించారు. 40 శాతం టాక్స్ వసూలు అయినట్లుగా కమిషనర్ తెలిపారు. వార్డ్ ఆఫీసర్లు రోజువారీగా వసూలు చేసిన టాక్స్ డబ్బును బ్యాంకులో జమ చేస్తున్నారా లేదా అని తెలుసుకొని ఎప్పటికపుడు బ్యాంకులో జమ చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ మున్సిపా లిటీలో ఉందా లేదా అనితెలుసుకున్నారు. ఇంటింటికి తిరిగి తడి, పొడి చెత్త వేరు చేసి సేకరిస్తున్నారా లేదా అని అడిగి ప్రజలకు తడి పొడి చెత్త వేరు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. మున్సిపాలిటీలో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు ఉన్నాయా లేదా అని తెలుసుకొని నర్సరీ టార్గెట్ ఎంత అని అడిగి తెలుసుకున్నారు. టియుఎఫ్ఐడిసి పనులకు సంబంధించి పనులు ఎలా జరుగుతున్నాయో ఆరా తీశారు. పార్క్ పనులు పూర్తి అయిందా అని తెలుపగానే స్పందనగా కమిషనర్ పనులు పెండింగ్లో ఉన్నాయని తెలపగానే వెంటనే కలెక్టర్ యస్ఇ పబ్లిక్ హెల్త్ తో ఫోన్లో మాట్లాడి వెంటనే రీటెండర్ చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. హెచ్ఎండిఏకి సంబంధించిన లె ఔట్స్ రిజిస్ట్రేషన్ మెయింటైన్ చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేసిన్నారు. మున్సిపాలిటి పరిధిలో పబ్లిక్ టాయిలెట్స్ ఉన్నాయా లేవని అది తెలుసుకోవడం జరిగింది. మున్సిపాలిటీలో గ్రీన్ బడ్జెట్ సరిపోను ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉండకుండా ఎల్ఆర్ఎస్ అప్లికేషన్స్, బిల్డింగ్ పర్మిషన్స్ త్వరగా పూర్తి చేయాలనీ కమిషనర్ను ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం వార్డులలో శానిటేషన్ తప్పకుండా చేయాలనీ, వార్డులన్ని పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బంది అందరు కూడా వార్డులలో ఉండే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి, ఇన్చార్జి తహసిల్దార్ నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మిర్చి ధర పతనం..పరిష్కార మార్గం

### మార్చి 4న రైతు సంఘం ఆధ్వర్యంలో సెమినార్

**ప్రజాపక్షం/ఖమ్మం :** మిర్చి ధర పతనం... పరిష్కార మార్గం అనే అంశం పై మార్చి 4న జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో రైతు సంఘం ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సంఘం జిల్లా మహాసభలు మార్చి 20న వైరాలో జరగనున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా రైతాంగ సమస్యలపై సెమినార్, సభలు, సదస్సులు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని ఆ క్రమంలో సెమినార్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సెమినార్‌లో ముఖ్య వక్తగా ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త శరత్‌బాబు పాల్గొననున్నారని తెలిపారు. రైతు సంఘాల బాధ్యులు బాగం హేమంతరావు, పోతినేని సుదర్శన్‌రావు, ఎస్‌కెఎం జాతీయ నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, ఎంఎల్‌సి తాతా మధు, గుర్రం అచ్చయ్య పాల్గొంటారని వారు తెలిపారు.

## రేపు భవన నిర్మాణ కార్మిక సభ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాల్గవ మహాసభలు మార్చి ఒకటిన ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో జరగనున్నాయి. ఈ మహాసభలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆహ్వాన సంఘ అధ్యక్షులు పగడాల మల్లేష్ తెలిపారు. ఆహ్వాన సంఘ సమావేశం కొత్తగూడెంలోని సిపిఐ కార్యాలయంలో జరిగింది. సమావేశంలో మల్లేష్ మాట్లాడుతూ ఈ మహాసభలకు 21 మండలాల నుంచి 450 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. సమావేశంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, ఆహ్వాన సంఘ బాధ్యులు గాదె లక్ష్మి నారాయణ, రావుల హన్మంతరావు, ప్రతానపు రామనాథం, చింతకాయల వెంకటేశ్వర్లు, మాలకొండయ్య, మాదుగుల నాగేశ్వరరావు, వెంకట్, కంపసాటి వెంకన్న, బాబు, పగడాల చంద్రశేఖర్, రవి పాల్గొన్నారు.

## రైతులతో ఐటిడిఎ పిఒ రాహుల్

**ప్రజాపక్షం/ఆళ్లపల్లి :** రాయిపాడు ఎఫ్‌పిఒ డైరక్టర్లు, రైతులతో భద్రాచలం ఐటిడిఎ పిఒ బి.రాహుల్ ముఖాముఖి చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు చేస్తున్న పనులను పరిశీలించారు. గట్టుపై జామాయిల్ మొక్కలు నాటుట, కారం పొడి పరిశీలన, వరి ప్రకృతి వ్యవసాయం కొమ్మతేనె వరిలో ఎదచల్లె పద్ధతి రైతులు వేసిన పంటను పరిశీలించారు. కార్యక్రమంలో ఎపిఒ ఉదయ భాస్కర్, ఎఫ్‌పిఒ ఛైర్మన్ పెండకట్ల పాపారావు, వైస్‌ఛైర్మన్ ఊకే మర్రిమ్మ, డైరక్టర్ ఊకే నాగేశ్వరరావు, ఊకే శ్రీను, సమ్మిడి బుచ్చయ్య, ఊకే వెంకటమ్మ, పెండకట్ల విజయలక్ష్మి, రైతులు ఊకే విశ్వనాథం, పెండకట్ల యెర్రయ్య, తాటి సత్యం, వాగబోయిన సమ్మయ్య, పెండకట్ల రమణ, పెండకట్ల రాంబాబు, పెండకట్ల సుధీర్, పెండకట్ల రాజేందర్, ఈసం రమేష్, పెండకట్ల వెంకటేశ్వర్లు, వాగబోయిన రాంబాబు, పెండకట్ల సరస్వతి, వాగబోయిన సమ్మక్క పాల్గొన్నారు.

## మెకానిక్‌లకు యూనియన్ అండ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మెకానిక్ సోదరులకు యూనియన్ అండగా నిలుస్తుందని ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు వంగాల కొండలరావు తెలిపారు. యూనియన్ తరుపున మెకానిక్ సోదరుల ఇంట ఆడపిల్లల వివాహానికి రూ. 10వేల సహాయాన్ని అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం నగరంలో 40 ఏళ్లుగా మెకానిక్ వృత్తిలో కొనసాగుతున్న బంది అలీ కుమార్తె నీదా వివాహం జనవరి 12న జరిగింది. గురువారం యూనియన్ తరుపున రూ. 10వేల సహాయాన్ని అధ్యక్షులు వంగాల కొండలరావు ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు తొమ్మిది మంది మెకానిక్ సోదరుల ఇంట జరిగిన ఆడపిల్లల పెళ్లికి యూనియన్ తరుపున రూ.90వేలు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో లింగనబోయిన మురళి, బుల్లెట్ అన్వర్, తటుకునూరి బ్రహ్మచారి, మహంకాళి చారి, అల్లాడి రమేష్, గద్దం లాలయ్య, మీరా తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యను దర్శించుకున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. దర్శనం అనంతరం భక్తులతో ఆలయం వద్ద జాతర సందర్భంగా చేసిన ఏర్పాట్లు ఎలా ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని కలెక్టర్ తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను శాలువతో సత్కరించి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, దేవాదాయ శాఖాధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## రామయ్యను దర్శించుకున్న టూరిజం కార్పొరేషన్ చైర్మన్



**ప్రజాపక్షం/భద్రాచలం :** శ్రీ సీతారామ చంద్రస్వామివారి ఆలయాన్ని టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. స్థానిక బ్రిడ్జీ సెంటర్‌లో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పటేల్ రమేష్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయానికి చేరుకుని గర్భగుడిలో స్వామికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయం తరుపున ఆయనకు జ్ఞాపిక అందజేశారు. ఆయన వెంట తాళ్లపల్లి రమేష్ గౌడ్, సరెళ్ల నరేష్, దొడ్డిపట్ల కోటేష్, సరెళ్ల వెంకటేష్, రాగం సుధాకర్, కృష్ణారెడ్డి, ప్రసన్న ఉన్నారు.

# తల్లాడ, బోనకల్‌లో నూరు శాతం పోలింగ్

### ప్రశాంతంగా ముగిసిన ఎంఎల్‌సి పోలింగ్







**ప్రజాపక్షం/ఖమ్మం :** నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. బరిలో 19 మంది అభ్యర్థులు ఉండగా ఖమ్మ ంజిల్లాలో 26 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బోనకల్‌లో 34 ఓట్లకు గాను నూరు శాతం పోలింగ్ జరగగా తల్లాడలో 37 మంది ఓటర్లకు గాను 37 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. చింతకానిలో 88.89 శాతం పోలింగ్ జరగగా ఏన్కూరులో 86.67 శాతం పోలింగ్ జరిగింది. కామేపల్లిలో 95.29 శాతం, కల్లూరులో 94.68 శాతం, ఖమ్మం రూరల్‌లో 94.47 శాతం, ఖమ్మం రిక్కాబజార్ హైస్కూల్‌లో 93.24 శాతం పోలింగ్ జరిగింది. ఖమ్మం రిక్కాబజార్‌లోని 11వ బూత్‌లో 91.38 శాతం, మరో బూత్‌లో 90.85 శాతం, కొణిజర్లలో 90.91 శాతం, కూసుమంచిలో 92.42 శాతం, మధిరలో 96.55 శాతం పోలింగ్ జరిగింది. ముదిగొండలో 94.29 శాతం, నేలకొండపల్లిలో 92.73 శాతం, పెనుబల్లిలో 95.24 శాతం, రఘునాథపాలెంలో 95.12 శాతం, సత్తుపల్లిలో 93.50 శాతం, కారేపల్లిలో 94.92 శాతం పోలింగ్ నమోదైంది. తిరుమలాయపాలెంలో 85.29 శాతం, వేంసూరులో 98.46 శాతం, వైరాలో 92.04 శాతం, ఎర్రుపాలెంలో 93.22 శాతం పోలింగ్ నమోదైంది. భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలో మొత్తం 2022 ఓట్లకు గాను 1859 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం బరిలో 19 మంది అభ్యర్థులు ఉండగా ఆ అభ్యర్థుల అనుచరులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పోటా పోటీగా ప్రచారం నిర్వహించారు. కొన్ని చోట్ల బిజెపి కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఉపాధ్యాయులకే పరిమితం కావాల్సిన ఈ ఎన్నిక రాజకీయ రంగును పులుముకున్నది. బరిలో 19 మంది ఉన్నప్పటికీ కేవలం నలుగురి మధ్యనే పోటీ నెలకొందన్న ప్రచారం జరుగుతుంది. పిఆర్‌టియు అభ్యర్థి పింగళి శ్రీపాల్‌రెడ్డి, యుటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి, బిజెపి అభ్యర్థి సరోత్తమ్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి పూల రవీందర్ మధ్య పోటీ నెలకొందని ప్రచారం జరుగుతుంది. ఖమ్మంజిల్లాలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సిపి సునీల్ దత్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు.

**భద్రాచలం :** ఉపాద్యాయ ఎంఎల్‌సి పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయలు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. జిల్లాలో 23 మండలాలకు గానూ మండలానికి ఒక పోలింగ్ కేంద్రం చొప్పున పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మొత్తంగా 2022 మంది ఉపాధ్యాయ ఓట్లు ఉండగా, 1859 మంది ఓటు వేశారు. ఇందులో పురుషులు 973 మంది, మహిళలు 886 మంది ఉన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ బ్యాలెంట్ బాక్సులను నల్గొండ రిసెప్షన్ సెంటర్‌కు తరలించారు.

**పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన అధికారులు :** జిల్లాలో ఉపాధ్యాయ ఎంఎల్‌సి పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్‌పి రోహిత్ రాజ్ పరిశీలించారు. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. పటిష్టమైన బందోబస్తు నడుమ బ్యాలెంట్ బాక్సులు తరలించాలని కలెక్టర్ సూచించారు.

## మెరుగైన ఫలితాల సాధనకు కృషి

### గురుకులాల సంస్థ జోనల్ ఆఫీసర్ స్వరూపరాణి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** గురుకులాలలో పది, ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు గురుకులాల జోనల్ ఆఫీసర్ కె.స్వరూపరాణి తెలిపారు. నేలకొండపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను గురువారం సందర్శించారు. తరగతి గదులు, వంట గదులను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంటలు ఎలా ఉన్నాయి అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. భద్రాది జోన్‌లో ఐదు జిల్లాలలో మొత్తం 19,300మంది విద్యార్థులు, ఖమ్మం జిల్లాలోనే 12 పాఠశాలలో 925 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. వారికి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం పౌష్టికాహారంఅందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులలో వెనకబడిన వారిని గుర్తించి వారి కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. సబ్జెక్ట్ వారీగా ఉపాధ్యాయుల ప్రతీ రోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతినకుండా ప్రత్యేకమైన ఫ్రూట్స్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. గురుకులాల ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్షలకు మంచి స్పందన లభించిందన్నారు. జోనల్ పరిధిలో మొత్తం 25,318 మంది పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారని వారిలో 97 శాతం మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నేలకొండపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.పద్మావతి, సిబ్బంది పాకనాటి కన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ విడతల వారీగా ఇండ్ల మంజూరు





### ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

**ప్రజాపక్షం/ఏన్కూరు :** అర్హులందరికీ విడతల వారీగా ఇండ్లు మంజూరు చేస్తామని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన రేపల్లెవాడ గ్రామంలో గురువారం ఇళ్ళ లబ్దిదారులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇళ్ళ స్కీమ్‌లు పైలెట్‌గా రేపల్లెవాడ ( గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇళ్ల స్కీంను లబ్దిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లబ్దిదారులు ప్రభుత్వం ఇచ్చే సొమ్మును వృథా చేయకుండా ప్రణాళికాబద్ధంగా ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. సొంతింటి కల పదికాలాలపాటు మన్నికగా ఉండేటట్లు నిర్మించుకోవాలన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఎంపిడివో సకినాల రమేష్, తహసీల్దార్ సిహెచ్.శేషగిరిరావు, గ్రామ ప్రత్యేక అధికారి అనూష, గ్రామపంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్ పాల్గొన్నారు.

### విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి

విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలు ఎంచుకొని లక్ష్య సాధన దిశగా పట్టుదలతో కృషి చేయాలని కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో డార్మెంటరీ, హాల్, కిచెన్, భోజనశాల, ప్రహరీగోడ, తరగతి గదులను ఆయన పరిశీలించారు. ఇంటర్, పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు ఎలా సన్నద్ధమవుతున్నారో వివరాలను ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వీక్‌గా ఉన్న సబ్జెక్టుపై శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ రాబోయే నెల రోజుల పాటు సెల్‌ఫోన్, టివిలకు దూరంగా ఉండాలని, పూర్తి సమయం పరీక్షలకు సిద్ధమయ్యేందుకే కేటాయించాలన్నారు. ప్రతిరోజు ఉదయాన్నే లేచి చదువుకోవాలని కోరారు. ఉత్తమ ఫలితాల సాధనకు పట్టుదలతో చదవాలని సూచించారు. పాఠశాలలో ఉదయం అల్పాహారం నుండి మధ్యాహ్నం, రాత్రి భోజనం, స్నాక్స్ ఇస్తుంది ఎలా ఉంది రుచికరంగా ఉంటుందా అడిగి తెలుసుకున్నారు. క్రికెట్, పుట్‌బాల్, బ్యాడ్మెంటన్, వాలీబాల్ క్రీడలు ఆడేందుకు అవసరమైన కిట్లు కొనేందుకు ఆయన రూ.25వేలను చెక్కు రూపంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డికి అందజేశారు. పాఠశాల, కళాశాల కలియతిరిగి పాఠశాలకు కావాల్సిన సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్ బ్లాక్స్, ప్రహరీగోడ నిర్మాణానికి చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. కార్యక్రమలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపిడిఒ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన ఉండాలి






### భద్రాచలం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**ప్రజాపక్షం/భద్రాచలం :** మహిళా చట్టాలపై అవగాహన కలిగుండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సు కార్యదర్శి గొల్లపూడి భానుమతి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి హాజరై కలెక్టర్ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళా ఉద్యోగులపై తోటి సహోద్యోగులు లైంగిక వేదింపులకు పాల్పడితే మహిళా చట్టాలను ఉపయోగించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా మహిళలు వేదింపులకు గురైతే నేరుగా ఫిర్యాదు చేస్తే వారిపై విచారణ చేపట్టి క్రమ శిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా రిజర్వ్‌బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలకు ఆర్థిక అక్షరాస్యత కష్టపడి సంపాదించిన వాటికి విలువను, గుర్తింపును తీసుకువస్తుందన్నారు. భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్య కీలకపాత్ర పోషిస్తుందన్నారు. న్యాయ సేవాధికారి సమస్త కార్యదర్శి భానుమతి, అదనపు కలెక్టర్ విద్యా చందన్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, మహిళా శిశు వయోవృద్ధుల అధికారి స్వర్ణలత లెనీనా, జిల్లా భారత్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### గుత్తి కోయ ఆవాసాలలో పర్యటించిన కలెక్టర్

**లక్ష్మీదేవిపల్లి :** లక్ష్మీదేవిపల్లి మండలం పునుకుడు చెలక గ్రామపంచాయతీ పరిధిలోని చింతలమేది, మద్ది గుంపు గుత్తి కోయ ఆవాసాలలో గుత్తి కోయల జీవన స్థితిగతులను, వారికి అందుతున్న మౌలిక వసతుల గురించి తెలుసుకొనుటకు గురువారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ పర్యటించారు. మిషన్ భగీరథ ఇఇ తిరుమలేష్‌తో కలసి గుత్తి కోయ ఆవాసాలకు ద్విచక్ర వాహనంపై చేరుకున్నారు. గొత్తి కోయలు తాగునీరు కొరకు ఏర్పాటు చేసుకున్న చెలమలను పరిశీలించారు. గుత్తి కోయలతో మాట్లాడి వారి జీవన విధానం స్థితిగతులను, ఉపాధి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ సంపదను కాపాడాలని, పోడు కొట్టడం చట్ట వ్యతిరేకమని, ఎవరు చెట్లను నరకరాదని సూచించారు. గుత్తి కోయల అభివృద్ధికి విద్య, వైద్య, రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామంలో తాగునీరు కోసం సంపు నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఈఈని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ చలపతిరావు, మిషన్ భగీరథ డిఇ శివయ్య, ఎఇ వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శులు, అటవీశాఖ అధికారులుపాల్గొన్నారు.

### సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ పనులు వేగవంతం

అన్నపురెడ్డి పల్లి మండల పరిధిలోని ఎర్రగుంట వద్ద చేపడుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ పనులను కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కెనాల్ పనులు త్వరితగతిన పూర్తయితే నీటి పంపుల ద్వారా నీటిని తరలింపు చేయడానికి వీలుటుందన్నారు. పనుల్లో జాప్యం లేకుండా వేగవంత చేయాలని ఆదేశిచారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ శ్రీనివాస్‌రెడ్డి, ఇఇ అర్జున్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## చిన్న పరిశ్రమలను బతికించండి

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ బొగ్గు ధర తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. తొలిసారిగా అన్ని ఏరియాల జిఎంలు, క్వాలిటీ జిఎంలు, క్వాలిటీ ఇంచార్జీలతో కలిసి సింగరేణి భవన్‌లో గురువారం జరిగిన వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సిఎండి ఎన్.బలరామ్ తెలుసుకున్నారు. దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ సింగరేణితో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా మరియు విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్‌ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని సిఎండి స్పష్టం చేశారు. సమావేశంలో సింగరేణి అధికారులు డి.సత్యనారాయణరావు, ఎల్వీ సూర్యనారాయణ, ఎం.సుభానీ, డి.రవిప్రసాద్, మనోహర్, ఎన్.వి.రాజశేఖరరావు, సురేందర్ రాజు, వాస్తవ, మహేందర్‌రెడ్డితో పలు పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు.



## వేతనం మూరెడు.. చాకిరీ బారెడు

# అవస్థల్లో అంగన్‌వాడీలు !

**ప్రజాపక్షం/ఖమ్మం:** అసంఘటితరంగంలో శ్రమ దోపిడీ రోజురోజుకు పెరుగుతుంది. ముఖ్యంగా అంగన్‌వాడీల పరిస్థితి వేతనం మూరెడు.. చాకిరి బారెడు అన్న చందంగా తయారైంది. చాకిరితో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వపరంగా ఏ కార్యక్రమం చేయాలన్న మొదటిగా గుర్తుకొచ్చేది అంగన్‌వాడీ ఉపాధ్యాయులే. శ్రమకు తగిన వేతనం గుర్తింపు రావడం లేదన్న ఆవేదన అంగన్‌వాడీ సిబ్బందిలో వ్యక్తమవుతుంది. అంగన్‌వాడీ ఉపాధ్యాయులుగా వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలు వారికి అదనపు భారంగా మారాయి. బూత్ లెవల్ అధికారిగా అంగన్‌వాడీలను నియమించారు. ఓట్ల చేర్పింపుల నుంచి ఆయా ఎన్నికల పోలింగ్ ముగింపు వరకు అంగన్‌వాడీలకే ఎక్కువ బాధ్యత ఉంది. గత ప్రభుత్వం బిఎల్‌ఒలుగా పనిచేసిన వారికి వారి అకౌంట్‌లో కొంత జమ చేసింది. కాని ఈ ప్రభుత్వం ఏర్పడిన 14 మాసాల కాలంలో ఏమి జమ చేయలేదన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులను బాధ్యులుగా చేశారు. ఇంటింటికి తిరిగి సర్వేలో పాల్గొన్న ఆర్థికంగా లబ్ధి చేకూరలేదు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమానికి లబ్దిదారుల ఎంపిక, పథకాల అమలులో వీరు కీలక భూమిక పోషిస్తున్నారు. నెలకు రూ.13,650 అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలి వేతనం కాగా ఆయాలకు రూ.6,700 ఇస్తున్నారు.





**నింద ఒకరికి... లాభం మరొకరికి..** అంగన్‌వాడీలో పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం, బాలింతలు, గర్బిణీలకు ఆహార విషయంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు, తమకు ఎటువంటి సంబంధం లేకపోయిన తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కోడిగుడ్డు, ఉప్పు, కారం, చింతపండు, పప్పు తదితర వస్తువులను సరఫరా చేసేందుకు కాంట్రాక్ట్ వ్యవస్థను తీసుకువచ్చారు. మురిగిన, అతి చిన్నగుడ్లను సరఫరా చేస్తున్నారు. ఇక పప్పులో పప్పు, కారంలో కారం ఉండదన్న సత్యం అందరికీ తెలిసిందే. ఐసిడిసి అధికారులు కాంట్రాక్టర్ల విషయంలో చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారుల నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా కాంట్రాక్టర్లకు సహకారం అందుతుండడంతో కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా నాణ్యత లేని ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్నారు. అంగన్‌వాడీ భవనాలు లేని చోట పట్టణాల్లో అయితే రూ. 3,500, గ్రామీణ ప్రాంతాల్లో రూ.3వేలు అద్దె చెల్లిస్తున్నారు. ఈ మొత్తాన్ని నెల నెల చెల్లించకపోవడంతో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాల అమలు సమాచారం కోసం అంగన్‌వాడీ సిబ్బందిపై ఆధారపడక తప్పడం లేదు. విద్యార్థుల ఎదుగుదల, బరువు, ఎత్తు, కొలతలు తీసుకోనుట, యాప్‌లో అప్‌లోడ్ చేయడం, బాలింతలు, గర్బిణీలకు పౌష్టికాహారం అందించడం తదితర బాధ్యతలు నిర్వహించాలి. అధికారులు ఆదేశించిన కార్యక్రమాలు చేసినప్పటికీ అందుకు ఖర్చు అయిన మొత్తానికి చెల్లింపులు జరగడం లేదు. ఉదాహరణకు సీమంతాలు నిర్వహించాలని ఆదేశించే అధికారులు ఖర్చు సంగతి గురించి స్పందించరన్న వాదన వినపడుతుంది. గతంలో ప్రాజెక్టు పరిధిలో సమావేశాలు నిర్వహించి టిఏ ఇచ్చేవారు. ఇప్పుడు క్లస్టర్ స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నా టిఏలు ఇవ్వకపోవడం, వసతులు కల్పించకపోవడం శోచనీయం. అంగన్‌వాడీ ఉపాధ్యాయులు క్షేత్ర స్థాయిలో కీలకంగా వ్యవహరిస్తున్నందున శ్రమకు తగిన వేతనం చెల్లించాలని అంగన్‌వాడీ సిబ్బంది కోరుతున్నారు.



## పోలింగ్ సరళి పరిశీలన

**ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధిః**కరీంనగర్‌లోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. డాక్టర్ స్ట్రీట్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్‌ను సందర్శించారు. పోలింగ్ సరళిపై ప్రిసైడింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల గుర్తింపు కార్డు పరిశీలించి లోపలికి అనుమతించాలని అన్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు



**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం పెంచికలపేట గ్రామంలో శివరాత్రి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. నిర్వాహకులు నైట్ క్రికెట్ సర్కిల్ టోర్నమెంట్‌ను పిడుగు రాజు పెగడపల్లి రాఖీ ఇరుగురాళ్ల శ్రీధర్ పిడుగు విష్ణు,ఆవుల విజయ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో విజేత గా లింగాల రాజేందర్ టీం, రెండవ బహుమతి విజేతగా పిడుగు విష్ణు గెలు పొందగా వీరికి బహుమతులు అందజేశారు. నిర్వాహకులు పల్లె నారాయణ సిరివెన్నెల రాజు అన్న వేణ వేణు ఫిల్లింగ్ స్టేషన్ ఐట్ల పవన్ కళ్యాణ్, తాళ్ల సురేష్, డీలర్ మల్లేష్, బైరి అంజయ్య గౌడ్, అన్నవేళ మల్లేష్ లింగాల కుమార్ దాడి ఎల్లయ్య , గ్రామపంచాయతీ కార్యదర్శి మలమూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బేస్‌బాల్ పోటీలకు రైజింగ్‌సన్' విద్యార్థి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఈనెల 21వ తేదీన కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి బేస్‌బాల్ సబ్ జూనియర్స్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 27వ తేదీ నుండి మార్చి 2 వరకు సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి ఆర్షిద్ ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీం ఖాన్ విద్యార్థిని అభినందించారు.

## చట్టాలపై అవగాహన ఉండాలి




**ప్రజాపక్షం/గొల్లపల్లి :**బాలికలుచట్టాలపైఅవగాహనకలిగిఉండాలని జిల్లా న్యాయ సేవ సంస్థ అధికారి సీనియర్ సివిల్ జడ్జి కె ప్రసాద్ అన్నారు .గురువారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలో బాలికలకు సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సివిల్ ,క్రిమినల్ ,ట్రాఫిక్ చట్టం ,బాల కార్మిక ,బాల్య వివాహాలు ,అక్రమ రవాణా ,పిల్లలకు న్యాయ సేవలను అందించడం తదితర చట్టాలపై వారు అవగాహన కల్పించారు. అనంతరం చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పోలవేణి భూమేష్ మాట్లాడుతూ ఆడపిల్లలు 18 సంవత్సరాలు నిండిన తరువాతే పెళ్లి చేసుకోవాలని,బాల్య వివాహాలు చేయడం చట్ట రిత్యా నేరమని అన్నారు. జిల్లా న్యాయ సేవాసంస్థఅధికారి సీనియర్‌సివిల్‌జడ్జి కె.ప్రసాద్, చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పోలవేణి భూమేష్ ,ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విషజ్వరంతో యువకుడు మృతి

**ప్రజాపక్షం/ముత్తారం :** విష జ్వరంతో బాధ పడుతూ చికిత్స పొందుతున్న ముత్తారం మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన చిలువేరి కుమారస్వామి (22) గురువారం మృతి చెందాడు. గ్రామానికి చెందిన శంకరమ్మ నర్సయ్య దంపతుల కుమారుడు కుమారస్వామి గత రెండు రోజులుగా జ్వరంతో బాధ పడుతుండగా, ఒక్కసారిగా ఫిట్స్ రావడంతో అతన్ని కరీంనగర్ అపోలోరీచ్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం పరిస్థితి విషమించి మృతి చెందినట్లు వారి బంధువులు తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు 'యూనివర్సల్' విద్యార్థులు



**ప్రజాపక్షం/పాలకుర్తి:**పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్ శ్యామ్ దాస్‌నగర్‌లోని యూనివర్సల్ ఐఐటీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎ. అఖిలేశ్వర్, భరత్‌చంద్ర, కె.సిద్దార్థ 4వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంటు మహ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అఫ్జల్‌లు తెలిపారు. ఈనెల 21న కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి బేస్‌బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈనెల 27 నుంచి మార్చి 2వ తేదీ వరకు సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు కల్వల సంతోష్, ఉపాధ్యాయులు అభినందించారు.

## పాముకాటుతో రైతు మృతి



**ప్రజాపక్షం/చొప్పదండిః** చొప్పదండి మండలం రాగంపేట అనుబంధ గ్రామం భీరం రాజయ్యపల్లికి చెందిన ఎర్రం మల్లారెడ్డి (44) పాముకాటుతో చనిపోయాడు. ఎస్సై గొల్లపల్లి అనూష అందించిన వివరాల ప్రకారం రేవెల్లి శివారులోని తన పొలం పనులు చేస్తుండగా పాము కాటు వేసింది. కుటుంబ సభ్యులు వెంటనే చొప్పదండి ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకువచ్చి పాముకాటు నివారణ ఇంజక్షన్ వేయించి మెరుగైన ట్రీట్‌మెంట్ కోసం కరీంనగర్‌లోని హాస్పిటల్‌కు తరలిస్తుండగా పరిస్థితి విషమించి మార్గమధ్యలోని నగునూరు వద్ద చనిపోయాడు. మృతుని భార్య మంజుల కంప్లైట్ మేరకు కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

# ముగిసిన ఎంఎల్‌సి పోలింగ్



**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్లప్రతినిధిః** ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లాలోని ఆయా పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం పరిశీలించారు. సిరిసిల్ల పట్టణం కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 374, 375,376 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 371, 372, 373 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 187 ఉపాధ్యాయ కేంద్రం, కోనరావుపేట మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 363, 364 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాన్ని, 183 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, వీర్నపల్లి మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 385 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాన్ని, 192 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, గంభీరావుపేట మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 379, 380 పట్టభద్రుల పోలింగ్‌కేంద్రాలను, 189 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని386,387 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 193 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, ముస్తాబాద్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 381, 382 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 190 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలను పరి శీలించారు. ఇదిలా ఉండగా జిల్లా వ్యాప్తంగా సాయంత్రం 4 గంటల వరకు పట్టభద్రుల 61.68శాతం,అలాగే టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ 94.11 శాతం నమోదు అయింది.

## కరీంనగర్ జిల్లాలో తగ్గిన గ్రాడ్యుయేట్ పోలింగ్

### గ్రాడ్యుయేట్లు 66.4 శాతం, టీచర్లు 89.92 శాతం నమోదు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ జిల్లాలో గ్రాడ్యుయేట్ ఓట్ల పోలింగ్ శాతం 66.64 శాతం నమోదయ్యింది. టీచర్ల ఓటర్ల పోలింగ్ 89.92 శాతం నమోదయ్యింది. కరీంనగర్ జిల్లాలో గ్రాడ్యుయేట్ పురుషుల ఓటర్లు 42806, మహిళా ఓటర్లు 28,739 ఉండగా మొత్తం 71545 మంది ఓటర్లు ఉన్నారు. కాగా 28012 మంది పురుషుల ఓటర్లు , 18235 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీచర్స్ ఓటర్ల విషయానికొస్తే జిల్లాలో 2663 మంది పురుషుల ఓటర్లు, 1642 మంది మహిళా ఓటర్లు కలిపి మొత్తంగా 4305 మంది ఉపాధ్యాయ ఓటర్లున్నారు. 2409 మంది పురుష ఓటర్లు, 1462 మంది మహిళా ఓటర్లు మొత్తంగా 3871 మంది ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## 'సిద్దిపేట'లో పట్టభద్రులు 72.83శాతం,ఉపాధ్యాయ94.83%

### ఎంఎల్‌సి ఎన్నికల నమోదు వివరాలు వెల్లడించిన ఎన్నికలఅధికారి,కలెక్టర్ మనుచౌదరి



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** శాసన మండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. జిల్లాలో పట్టభద్రుల్లో 72.83 శాతం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో 94.83 శాతం నమోదైనట్లు కలెక్టర్ తెలిపారు. పట్టభద్రులకు 32589 ఓటర్లకు 23736ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 16143 పురుషులు, 7593 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఉపాధ్యాయ నియోజక వర్గంలో మొత్తం 3212 ఓట్లకు 3046 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 1958 పురుషులు, 1121 మహిళలున్నారు.వరంగల్,ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 166 ఓటర్లకు 156 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 93.97 పోలింగ్ శాతం నమోదైంది. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎంఎల్‌సి ఎన్నికల కేంద్రాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల,చిన్నకోడూరు మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన మెదక్‌కరీంనగర్‌నిజామాబాద్‌ఆదిలాబాద్ పట్ట భద్రుల,ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలనుల సందర్శించారు. కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ మెదక్,కరీంనగర్, నిజామాబాద్,ఆదిలాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మె ల్సీ ఎన్నికల్లో పోలింగ్, జిల్లా పరిధిలోని కొమురవెల్లి. చేర్యాల, దుల్మిట్ట.మద్దూరు మండలాల్లో వరంగల్. ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. జిల్లాలో మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్. నిజామాబాద్ పట్టభద్రులకు40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలో 32590 ఓటర్లు ఉన్నారన్నారు. కరీంనగర్. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు 23పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని,3212 ఓటర్లు ఉన్నారన్నారు. అలాగే వరంగల్,నల్గొండ,ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పరిధిలో గల జిల్లాలోనికొమురవెల్లి,చేర్యాల,మద్దూరు. దుల్మిట్ట మండలాల్లో 4పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసామని. 166 ఓటర్లు ఉన్నారన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికల్లో 'ప్రలోభాల' ఎర

### పలుచోట్ల ఆయా పార్టీల ఆందోళనలు

### గత ఎన్నికలకు భిన్నంగా విస్మయం

**ప్రజాపక్షం/కరీంనగర్ః** కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు గురువారం జరిగిన పోలింగ్‌లో పలు చోట్ల రచ్చ రచ్చ జరిగింది. ప్రలోభాలతో పాటు దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు పలు పార్టీలు, అభ్యర్థుల అనుచరులు కొన్ని చోట్ల ఆందోళనలు చేశారు. పరిమితసంఖ్యలోఓటర్లున్నప్పటికీ ఆయా పార్టీల నాయకులు అత్యుత్సాహం ప్రదర్శించడం విస్మయం కలిగించింది. కరీంనగర్‌జిల్లా,మంచిర్యాలజిల్లాల్లోఈ ఆందోళనలు సోషల్ మీడియాలోనూ వైరల్‌గా మారాయి.పోలీసులుఆందోళనకారులను నిలువరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 3.55 లక్షల పట్టభద్రుల ఓటర్లుండగా , 27088 మంది టీచర్ ఓటర్లున్నారు. ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో ఉండే ఓటర్ల సంఖ్యతో పోల్చుకుంటే పది శాతం మంది సైతం ఆయా నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య ఉండదు. కానీ ఈ సారి ఓటర్ల నమోదు సంఖ్యపెరగడం,కాంగ్రెస్, బిజెపి సహా ఇతర పార్టీలు, అభ్యర్థులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో తీవ్ర స్థాయిలో ప్రలోభాలపరంపర కొనసాగినట్లు తెలుస్తోంది. పోలింగుబూతుల వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విద్యావంతులు మాత్రమే హాజరయ్యే ఈ ఎన్నికల్లో సాధారణ కార్యకర్తలు, నాయకులు సైతం తమ వంతు పాత్ర పోషించిన తీరు సరికొత్త చర్చకు దారి తీసింది. ప్రచార పర్వం నుంచి ప్రలోభ పర్వం వరకు దూకుడుగానే వ్యవహరించడం చర్చనీయాంశమయ్యింది.

## 4గంటలకు వరకు పోలింగ్ కేంద్రాలకు వచ్చేవారిని అనుమతించాలి



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** మెదక్‌కరీంనగర్, నిజామాబాద్‌ఆదిలాబాద్ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల పోలింగ్ సర్వేను ఎన్నికల అబ్జర్వర్ జ్యోతి బుద్ధప్రకాశ్ పరిశీలించారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కోఎడ్యూకేషన్‌లో ఏర్పాటుచేసిన మెదక్ కరీంనగర్, నిజామాబాద్‌ఆదిలాబాద్ పట్టభద్రుల శాసనమండలి పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ మనుచౌదరి కలసి ఎన్నికల పరిశీలకులు జ్యోతి బుద్ధ ప్రసాద్ సందర్శించారు. ఈసందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు.ఓటర్లు ఓటు వేస్తున్న పద్ధతిని పరిశీలించారు. ఓటర్లు అధిక సంఖ్యలో క్యూలైన్లో ఉండటం గ్రాడ్యుయట్ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించాల్సిన బాధ్యత గ్రాడ్యుయేటర్ ఓటర్‌పై ఉందన్నారు. ఓటర్లు అధిక సంఖ్యలో క్యూలైన్లో ఉండటం సాయంత్రం 4 గంటలకు వరకు పోలీం గ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు సీరియల్ నెంబర్లు స్లిప్పులను అందించి ఎంత ఆలస్యమైన అందరు ఓటు వేసేవరకు పోలింగ్ నిర్వహించాలని పోలింగ్ సిబ్బందిని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం వద్ద జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట ఆర్డీఓ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నియోజకవర్గ పరిధిలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. రామగుండం ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గోదావరిఖని, రామగుండం పట్టణాలతోపాటు అంతర్గాం, పాలకుర్తి మండలాల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని యువతీ, యువకులను ఆయన కోరారు. అదేవిధంగా ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ ఓటింగ్ సరళిని పరిశీలించారు. అదేవిధంగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సతిమణి మనాలి ఠాకూర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఠాకూర్ అయోధ్యసింగ్‌లు రామగుండం, అంతర్గాంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

## 71 కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతం



**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి:** జగిత్యాల జిల్లాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. జగిత్యాల జిల్లాలో మొత్తం పట్టభద్రుల ఓటర్లు 35,281కాగా అం దులో పురుషులు 21,667, మహిళలు13,667 ఓటర్లున్నారు. ఉపాధ్యాయుల టీచర్స్ ఓటర్స్ మొత్తం 1760 గాను పురుషులు 1232,మహిళలు 537 ఉన్నారు. జగిత్యాల జిల్లాలో మొత్తం పోలింగ్ 71 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో పట్టభద్రుల ఎమ్మెల్సీకి 53, టీచర్ ఎలక్షన్స్ 18 పోలింగు కేంద్రాలు ఏర్పాటు చేశారు.జగిత్యాల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ నం. 188 లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ దంపతులు కలిసి ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్య ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు.జగిత్యాలలోని పురానిపేట హైస్కు లో ఎమ్మెల్సీతాటిపర్తిజీవన్‌రెడ్డి, కోరుట్లలో ఎమ్మె ల్యే కల్వకుంట్ల సంజయ్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.బుగ్గారంలో జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పెండెం మహేందర్ జగిత్యాలలోఓటు హక్కు వినియోగించుకున్నారు.

### సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకుంటాం

ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ సిట్టింగు స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మాజీ మంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల ఓటు హక్క వినియోగించుకున్న అనంతరం జీవన్ రెడ్డి మీడియతో మాట్లాడుతూ నాలుగు ఉమ్మడి జిల్లాలో పోలింగును చూస్తుంటే కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్‌రెడ్డి గెలుపు ఖాయంగా కనిపిస్తుందన్నారు.ఎప్పటికప్పుడు పోలింగు సరళని జీవన్ రెడ్డి పరిశీలించారు.ఎమ్మెల్సీ వెంట కొత్త మోహన్, గాజుల రాజేందర్, వల్లెపు మొగిలి, గౌతమ్ రెడ్డి, చిట్ల అంజన్న,బింగి రవి, మానపురి మహేష్, ఆడెపు రాజేష్, తదితరులున్నారు.

## ఓటు వేసేందుకు భారీ 'క్యూ'



**ప్రజాపక్షం/ముత్తారం :** ఉమ్మడి కరీంనగర్, మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ ముత్తారం మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4గంటల వరకు సాగింది. 4 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అధికారులు అనుమతి ఇచ్చారు. ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో 771 మందికి ఎమ్మెల్సీ ఓటు హక్కు ఉండగా అందులోపోలింగ్ బూత్162 నంబర్‌లో 17 ఓట్లు ఉపాధ్యాయులవి ఉండగా 15 మంది టీచర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.అలాగే పోలింగ్ బూత్ 274 నెంబర్ లో 754 గ్రాడ్యుయేట్ ఓట్లు ఉండగా 584 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారిని తెలిపారు.



**చందుర్తిః**ఉమ్మడి కరీంనగర్,నిజామాబాద్,ఆదిలాబాద్,మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు మండలం లో ప్రశాంతంగా ముగిశాయి. మండలం లో గ్రాడ్యుయేట్ల ఓట్లు 962 కు గాను 707 (73.49 శాతం) ,టీచర్స్ ఓట్లు 28 కి గాను 28 (100శాతం) నమోదైనట్లు ఎన్నికల అధికారి అఖిల తెలిపారు.



**జగదేవ్‌పూర్:** మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్,కరీంనగర్ నియోజక వర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరిగిన ఎన్నికలు జగదేవ్‌పూర్ మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. స్థానిక బాలికల ఉన్నతా పాఠశాలలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటర్ల కోసం వేర్వేరుగా పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా ఉదయం 8 గంటలకు పోలింగు ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు పోలింగు కొనసాగింది. మండలంలో పట్టభద్రులు మొత్తం 974 మంది ఓటర్లకు గాను 742 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 50 మంది ఉపాధ్యాయ ఓటర్లకు 49 మంది తమ ఒటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగు కేంద్రాల వద్ద ఎస్ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేశారు. కాగా ఒటింగు సరళిని మాజీ ఎమ్మెల్సీ, బిజెపి నాయకులు రామచంద్రరావు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డిలు పరిశీలించారు.

## టీచర్ ఎమ్మెల్సీకి 94.9శాతం నమోదు

### పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లాలో జరుగుతున్న పట్టభద్రులు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న పట్టభద్రులు, టీచర్స్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ శాసన మండలి లో గ్రాడ్యుయేట్స్, టీచర్స్ స్థానాల కోసం ఈ రోజు ఎన్నికల పోలింగ్ జరుగుతుందని , 36 పోలింగ్ కేంద్రాలలో గ్రాడ్యుయేట్స్, 14 పోలింగ్ కేంద్రాలలో టీచర్స్ తమ ఓటు హక్కు వినియోగిస్తున్నారని తెలిపారు.జిల్లాలో దాదాపు 31 వేల గ్రాడ్యుయేట్ ఓటర్స్, 1100 మంది టీచర్ ఓటర్స్ ఉన్నారని, 7 రూట్ లలో 50 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రతి దగ్గర జిల్లాలో పోలింగ్ సకాలంలో ప్రారంభమైందని, సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నారని, సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలిస్తున్నామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, సాయంత్రం నాలుగు గంటల తర్వాత కూడా గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో ఓటర్లు క్యూలైన్లో ఉండి తమ ఓటు హక్కును వినియో ఉంచుకుంటున్నారని, టీచర్స్ ఎన్నికలలో మొత్తంగా 94.9 శాతం పోలింగ్ జరిగిందని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కరీంనగర్ లో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కోసం అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లంతా పోలింగ్ లో పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తాహసిల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 'పెద్దపల్లి'లో పట్టభద్రుల స్థానానికి 68.5%పోలింగ్

### ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా

### ఉపాధ్యాయుల స్థానానికి 94.42% పోలింగ్ నమోదు




**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధిః** పెద్దపల్లి జిల్లాలో పట్ట భద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి సభ్యుల ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్‌దత్ ఏక్కా అన్నారు. గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉన్న పట్టభద్రులు, టీచర్స్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా మాట్లాడుతూ జిల్లాలోని 50 పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసాయని, సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షించామన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలవరకు పోలింగ్ జరిగిందని, గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో పురుషులు 13098మంది, మహిళలు 8160 మొత్తం 21259 మంది ఓటర్లు అనగా 68.50% శాతం, టీచర్స్ ఎన్నికలలో పురుషులు 611 మంది, మహిళలు 438 మొత్తం 1049 మంది ఓటర్లు అనగా 94.42 శాతం పోలింగ్ జరిగిందని ఆయన తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కరీంనగర్ లో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్‌లను తరలించామని అన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ రామగుండం లోని సేక్రేడ్ హార్ట్ హైస్కూల్ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ పర్యటనలో రామగుండం తాహసిల్దార్ కుమారస్వామి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## చేనేత హస్తకళలను ప్రోత్సహించాలి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా కేంద్రంలో ఆర్ ఈసి రోడ్‌లో గల తార గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన "చేనేత హస్తకళ హ్యాండ్లూమ్, హ్యాండిక్రాఫ్ట్ ప్రదర్శన అమ్మకం " స్టాల్స్ లను గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత హస్త కళలు పురాతనమైనవన్నారు. విభిన్న రూపాల్లో సంప్రదాయాలను దాటి చేనేత హస్తకళలను అందరూ ప్రోత్సహించి ఆద రించాలన్నారు. ప్రదర్శన ఉంచిన ఉత్పత్తులు ఎంతగానో ఆకట్టుకుందని, ప్రతి ఒక్కరూ ప్రదర్శనను సందర్శించి, ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మి రెడ్డి,డివిజన్ అధ్యక్షులు రామామల్లారెడ్డి ,సింగారపు రవి ప్రసాద్,నాయకులు రఘుపాల్ రెడ్డి,పవన్ కుమార్, చేనేత హస్తకళల నిర్వాహకులు ఉన్నారు.

## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన అమెరికా కౌన్సిల్ జనరల్ జెన్నిఫర్



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని గురువారం అమెరికా కౌన్సిల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ సందర్శించారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకరులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయం మండపంలో పట్టు వస్త్రాలు సమర్పించి ఆశీర్వచనం అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ ద్వారా తెలుసుకొని మాట్లాడుతూ రామప్ప టెంపుల్ అద్భుతంగా ఉందని అని కొనియాడారు. రామప్ప సందర్శనకు వచ్చిన విద్యార్థులతో కాసేపు మాట్లా డు ఉన్నత లక్ష్యాలు సాధించడానికి బాగా కష్టపడి చదవాలని సూచించారు. వారికి ఉమ్మడి జిల్లా టూరిజం అధికారి శివాజీ రామప్ప డోసియర్ ను ఆర్డిఓ వెంకటేష్‌తో కలిసి అందజేశారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. ఆమె వెంట ఆర్‌డిఓ వెంకటేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా టూరిజం అధికారి శివాజీ, ఆర్ ఐ, ఎస్సై సతీష్ లోకేష్, చిరంజీవి, శరత్, తదితరులు ఉన్నారు.

## నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** తాగునీరు, సాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో నీటిపారుదల శాఖ అధికారులతో నీటి వినియోగంపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచు కుని నీరు వృథా కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. కాలువలను సందర్శించాలని, నీటి వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని పొదుపుగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొస్తూ నీటి కొరత రాకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో నీటిపా రుదల శాఖ అధికారులు ఎస్ఈ సుధీర్, ఈఈలు వినయ్‌బాబు, ప్రవీణ్, మంగీలాల్, సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యామును పేల్చేసిన దుండగులు



చట్టపరమైన చర్యలు తప్పవు : ఐబి ఇఇ ప్రసాద్

**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని నవాబుపేట మొగుళ్లపల్లి శివారులో గల రైతుల కోసం నీటిని నిలువ చేసేందుకు భూగర్భ జలాలు పెంపొందించడం కోసం ఏర్పాటు చేసి చెక్ డ్యామును గుర్తు తెలియని వ్యక్తులు పేల్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. బ్లాస్టింగ్ చేసిన పరిసర ప్రాంతాలను ఇరిగేషన్ అధికారులు గురువారం సందర్శించి పరిశీలించారు. అనంతరం ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బసవ ప్రసాద్ మాట్లాడుతూ చెక్ డ్యామును ధ్వంసం చేశారు. ఈ సమాచారం అందడంతో హుటాహుటిన సంబంధిత శాఖ బృందంతో చెక్ డ్యామ్‌కు చేరుకున్నామని చెక్ డ్యాము లో ఉన్న నీటిని విడుదల కోసం ఈ చెక్ డ్యామును రాత్రికి రాత్రే బ్లాస్టింగ్ చేసి నీటిని బయటికి వదిలిపెట్టిన గుర్తుతెలియని దుండగులను సంబంధిత పై అధికారులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల సహకారంతో వారిని అదుపులోకి తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇరిగేషన్ శాఖ డిఇ ఆమ్రపాల్, ఎఇ భాస్కర్ రాజేశ్వర్ రెడ్డి, సిబ్బంది ,రైతులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా



**ప్రజాపక్షం/వాజేడు:** ఎమ్మె ల్సీ ఎన్నికల నేపథ్యంలో మా వోయిస్టు కదలికల పై గురువారం పోలీసులు ప్రత్యేకమైన డ్రోన్ కెమెరాతో నిఘా పెట్టారు. ములుగు జిల్లా ఎస్‌పి శబరిష్ ఆదేశాల మేరకు ఏ టూరు నాగారం ఎఎస్‌పి శివం ఉపాధ్యాయ పర్యవేక్షణలో వాజేడు మండలంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఉద్దేశ్యంతో వాజేడు, పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఏజెన్సీ గ్రామాలు, అటవీ ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా జాగ్రత్తలు భద్రత చర్య లు దృశ్య ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి డ్రోన్ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షణ చేశామని

# ఎంఎల్‌సి ఎన్నికలు 'ప్రశాంతం'

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలు వరంగల్ జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. వరంగల్ జిల్లాలో మొత్తం 94.13 శాతం పోలింగ్ నమోదు అయింది. వరంగల్ జిల్లాలో మొత్తం 13మండలాలలో ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో మొత్తం 2352 ఓటర్లు ఉండగా పురుషులు 1474, స్త్రీలు878లు ఉన్నారు. వీరిలో పురుషులు 1397, స్త్రీలు 817 మొత్తం 2214 ఓటర్లు ఓటు హ క్కు ను వినియోగించుకున్నారు.వరంగల్ జిల్లాలో మొత్తం 94.13శాతం నమోదు అయినట్లు జిల్లా కలెక్టర్ సత్య శారద తెలిపారు. వర్ధన్నపేట 97.82 శాతం, రాయపర్తి 90.90శాతం, నెక్కొండ 97.18, ఖానాపూరం 94.52, నర్సంపేట 94.71, చెన్నారావుపేట 94.91, పర్వతగిరి 97.43, సంగెం 98.48, నల్లబెల్లి 95.23, దుగ్గొండి 91.66, గీసుగొండ 94.44, వరంగల్ 93.99, ఖిలా వరంగల్ 93.99శాతం, వరంగల్ జిల్లాలో మొత్తం 94.13శాతం నమోదు అయింది.

**ప్రజాపక్షం/వేలేరు :** మండల కేంద్రంలో గురువారం ఎస్ఐ ఎ.సురేష్ శాంతిభద్రలతో ఎంఎల్‌సి పట్ట భద్రులు, టీచర్స్ ఎన్నికల పోలింగ్ నిర్వహించారు. ఈ కేంద్రాలను వేలేరు మండలతహశీల్దార్ కోమి ఆధ్వర్యంలో హనుమకొండ ఆర్‌డిఓ రమేష్ రాథోడ్ సందర్శించారు. తహశీల్దార్ మాట్లాడుతూ వేలేరు మండలంలోని ఎర్రబెల్లి,కన్నారం గ్రామలలోని కరీంనగర్,ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రులు 90శాతం ఓటర్లు, మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ ఎంఎల్‌సి ఎన్నికలలో 100 శాతం ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారన్నారు.





### పోలింగ్‌సరళిని పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గానికి సంబంధించి జరిగిన ఎన్నికలకు హనుమకొండ జిల్లాలో గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు 15 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ సాగింది. హనుమకొండలోని యూనివర్సిటీ లా కాలేజీ , కాకతీయ డిగ్రీ కళాశాలలోని పోలింగ్ కేం ద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావిణ్య సందర్శించి పోలింగ్ సరళీని గురించి పోలింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో సాగుతున్న పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలో 5215 ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా ఇందులో 4780 మంది ఓటర్లు తమఓటుహక్కును వినియోగించుకున్నారు. దీనికి సంబంధించి 91.66 ఓటింగ్ శాతం నమోదయింది.

### జనగామలో 94.31 శాతం పోలింగ్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ గురువారం జనగామ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. 1002 మంది ఓటర్లు ఉండగా 945 మంది ఓట్లు వేయగా 94.31 శాతం పోలింగ్ జరిగింది. జఫర్‌గడ్, తరిగొప్పుల మండలాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం పోలింగ్ జరగగా స్టేషన్‌ఘనపూర్‌లో 98.14 శాతం, పోలింగ్ జరిగింది. అత్యధికంగా జఫర్‌గడ్, తరిగొప్పులలో వంద శాతం జరగగా అత్యల్పంగా బచ్చన్నపేటలో 87.14 శాతం పోలింగ్ జరిగింది. దాదాపుగా 94.55 శాతం పోలింగ్ జరిగిందన్నారు.

## పట్టణాభివృద్ధికి తోడ్పడండి

స్వయంగా ఆస్తి పన్నులు వసూలు చేసిన కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాటీ అభివృద్ధికి సహకరించాలని జనగామ జి ల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ కోరారు. గురువారం జనగామ పట్టణంలోని వ్యాపార సంస్థల వద్ద స్వయంగా పన్నులు వసూలు చేశారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల జూనియర్ కళాశాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించేందుకు వెళ్లిన కలెక్టర్ ఓ షాపుకు వెళ్లి మున్సిపల్ సిబ్బంది చేస్తున్న ఆస్తి పన్ను వసూలు విధానాన్ని అడిగి తెలు సుకున్నారు. షాపు యజమాని చెల్లించాల్సిన ఆస్థి పన్ను మొత్తాన్ని కలెక్టర్ చేతులు మీదుగా కమిషనర్‌కు అందజేశారు. కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ మాట్లాడుతూ జిల్లాలో పన్నుల వసూలు వేగవంతంగా జరు గుతుందని, గ్రామ పంచాయతీల్లో 95 శాతం పన్ను వసూలు పూర్తి అయ్యిందన్నారు. మున్సిపల్ పరిధలో 30 యాక్షన్‌టీంలు, స్పెషల్ టీంలు ఏర్పాటు చేశామని, మార్చి 31 వరకు వంద శాతం పన్ను వసూలు చేయాల్సిన బాధ్యత సిబ్బం దికి అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలి

యువజన సమ్మేళనంలో కలెక్టర్



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి కార్యక్ర మాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకోవాలని అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండలోని హరిత హోటల్‌లో భారత ప్రభుత్వ యువజన, క్రీడల శాఖ, నెహ్రూ యువ కేంద్ర ఆధ్వ ర్యంలో తెలంగాణ కేరళ అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. భారత యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జాతీయ సమై క్యతను పెంపొందించేందుకు ఒక రాష్ట్రం మరొక రాష్ట్రానికి యువతను పంపించి ఆ రాష్ట్రభాషా, సం స్కృతి, సంప్ర దాయాలను తెలుసుకోవడం భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనంలో భాగంగా పరస్పర సంస్కృతి సాంప్రదాయ పద్ధతులను తెలు సు నేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. ఇక్కడి సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకునేందుకు ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. కేరళ యువత తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను, అదేవిధంగా స్థానిక చారిత్రక, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలను క్షేత్రస్థాయిలో సందర్శించి తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా కేరళ సంస్కృతి సంప్రదాయాలను గురించి ఇక్కడ యువత తెలుసుకోవాలన్నారు. జిల్లాకు వచ్చిన కేరళ యువత గురువారం నుంచి ఐదు రోజుల పాటు (ఫిబ్రవరి 27 నుండి మార్చి 3 వరకూ) పల్లె పట్టణ, చారిత్రక ప్రదేశాలను సందర్శించి తెలు సుకుంటారు. జిల్లా పర్యటనకు విచ్చే సిన కేరళ యువతకు డ్రెస్, టోపీలతో కూడిన కిట్లను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల గురించి నిపుణుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్ర మాలు నిర్వహించడంతో పాటు క్షేత్ర స్థాయి పర్యటనలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాజ్‌కుమార్, అధికారులతో పాటు నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధులు, కేరళ యువతి యువకులు పాల్గొన్నారు.

## నూతన గనులు రాకుంటే సింగరేణి మనుగడకు ప్రమాదం

ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి రమేష్

జిఎం కార్యాలయం ఎదుట ధర్నా



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సింగరేణి యాజమాన్యం భూపాలపల్లి ఏరియాలోని కెటికె 8–ఇంక్లైన్2 సిమ్ ప్రైవేటుపరం చేయడాన్ని వెంటనే ఉపసం హరించుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. కేటీకే8 ఇంక్లైన్ సిమ్ టూను ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం భూపాలపల్లి జిఎం కార్యాలయం ముందు ఎఐటియుసి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. 25,26 నుండి రెండు రోజులు నల్లబ్యా డ్జీలు, మెమొరాండాలు ఇచ్చినట్లు, చివరి రోజుగా జీఎం కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. కేటీకే 8 ఇంక్లైన్ ప్రైవేటు పరం చేయడం వల్ల సింగరేణికే కాకుండా ప్రభుత్వ ఆదా యానికి గండి పడుతుందని, వెంటనే సింగరేణి యాజమాన్యం సిమ్ 2 సింగరేణి ఆధ్వర్యంలోనే బొగ్గు వెలికి తీయాలని ఆయన కోరారు. ఎన్నో సంవత్సరాల నుండి సింగరేణి సంస్థ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని, ప్రైవేటు పరం చేయడం వల్ల డిపెండెంట్ ఉద్యోగాలు రాక కార్మిక పిల్లలు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. అంతే కాకుండా సింగరేణిలో నూతన గనులు ఏర్పాటుకు యాజమాన్యం చర్యలు చేపట్టాలని లేదంటే సింగరేణి మనుగడకే ప్రమాదం పొంచి ఉందన్నారు. సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడ్డ 20 వేల కోట్ల అప్పులను వెంటనే సింగరేణి కి చెల్లించాలని అన్నారు. . అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎస్ఓటు జిఎంకు అందజేశారు. ఎఐటియుసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు గురుజపెల్లి సుధాకర్ రెడ్డి, ఎం.విజేందర్, జి.శ్రీనివాస్, ఎండి. ఆసిఫ్ పాష, రవికుమార్, తోట రామచందర్, నూకల చంద్రమౌళి, ఫిట్ సెక్రటరీలు సదయ్య, దోర్నాల తిరుపతి, గణేష్, ఎల్ శంకర్, కరిముల్లా, శ్రీనివాస్, రమేష్, కృష్ణారెడ్డి, మల్లికార్జున్ కార్మికులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహాయ సహకారం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** భద్రకాళి, వీరభద్ర స్వామివారి ఆలయానికి, సహాయ సహకారాలు అందజేస్తానని స్టేషన్‌ఘణపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, హామీ ఇచ్చారు. బుధవారం మహాశివరాత్రి, పండుగ పురస్కరించుకొని, మండల కేంద్రంలోని, స్వయంభుగా నిలిచిన, వీరన్న గుట్టలోని, భద్రకాళి వీరభద్ర స్వామి, కళ్యాణ మహోత్సవానికి, ఆలయ నిర్వాహకులు, ఆహ్వానించగా, ఆయన ముఖ్య అతిథిగా, కడియం శ్రీహరి హాజరై, స్వామివారి కళ్యాణం లో పాల్గొన్నారు. స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా అర్చకుల నిర్వహించగా, ఈ కళ్యాణ వేడుకల్లో, 18 మంది భక్తులు, కళ్యాణం లో కూర్చున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అత్యంత పవిత్రమైన మహాశివరాత్రి రోజున, భద్రకాళి వీరభద్ర స్వామి కళ్యాణ, వేడుకల్లో, పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తూ, అర్ధనారి నాదీశ్వరుడైన బోల శంకరుని ఆశీస్సులతో, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ దేవుని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, అవ్వారు రమానాద్, మహేశ్వరం శివశంకర్, ఆలయ నిర్వహకులు, బంద్రు సత్తయ్య, మాజీ ఎంపీటీసీ, కేమెడీ బిక్షపతి, ఏదునూరి వీరన్న, బుట్రే రెడ్డి రాజా రవీందర్ రెడ్డి, కే.వెంకటేష్, కే.రామచందర్, శ్రీశైలం, కే.వీరన్న, జనగామ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్, జీడికల్ దేవస్థాన చైర్మన్, మూర్తి, సోషల్ మీడియా ఇంచార్జ్, దేవర రాజు, యువజన రాష్ట్ర కార్యదర్శి, కీసర దిలీప్ రెడ్డి, బస్వాగాని అనిల్ గౌడ్, సంపత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని కోనాయిచలం గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు జోగు బాబు, రాజు ఇల్లు విద్యుదాఘాతంతో పూర్తిగా కాలిపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి ఇంటికి వెళ్లి దగ్ధం అయిన ఇంటిని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆందోళన చెం దాల్సిన అవసరం లేదని వెంటనే బాధితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. జోగుబాబు, రాజు కుటుంబాలకు 1 క్వింటాల్ బియ్యంతోపాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల కేంద్రంలో మాజీ ఎంపిటిసి తల్లి దశదినకర్మలో కడియం పాల్గొన్నారు.

## జనగామలో అన్నదాతల ఆందోళన

కలెక్టరేట్, ఎమ్మెల్యే ఇంటి ముందు నిరసన



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** పంట పొలాలకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జనగామలో అన్నదాతలు ఆందోళనకు దిగారు. గురువారం జిల్లా కలెక్టరేట్, ఇరిగేషన్ కార్యాలయం, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇంటి ఎదుట నిరసన చేపట్టారు. ఇర్రిగేషన్ అధికారులు వెంటనే చిటకోడూరు, గండిరామారం, వెల్దండ తదితర రిజర్వాయర్ల నుండి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వాయర్ల నుండి నీటిని విడుదల చేయకపోవడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయి. పొట్టదశలో ఉన్న వరి చేల్లు ఎండిపోతుండడంతో రైతులు ఇరిగేషన్ అధికారుల్ని రిజర్వాయర్ల నుండి నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు. అధికారులు ఎంతకు స్పందించకపోవడంతో గురువారం జనగామ మం డలంలోని వడ్లకొండ, గానుగపహాడ్, చిటకోడూరు, చౌడారం, మరిగడి, పెద్దపహాడ్ తదితర గ్రామాలకు చెందిన రైతులు కలెక్టరేట్ ముందు ఆందోళన చేసి నిరసన తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రిజర్వాయర్ల నుండి నీటిని విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. అనంతరం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. ఎమ్మెల్యేగా అధికారులతో మాట్లాడి వెంటనే నీటి సరఫరా జరిగే విధంగా చూడాలని కోరారు. అనంతరం వారు అధికారులకు మెమొరాండం అందజేశారు.

## అడ్డుగా ఉన్నాడని భర్త హత్యకు పథకం

అడ్డంగా దొరికిన భార్య..

వివాహేతర బంధమే ఈ హత్యకు కుట్ర

ప్రియుడు శామ్యూల్, సహకరించిన

ఎఆర్ కానిస్టేబుల్ అరెస్ట్

వివరాలు వెల్లడించిన ఎసిపి



**ప్రజాపక్షం/వరంగల్ క్రైం:** వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తనే చంపించేందుకు ప్లాన్ వేసింది భార్య. ఇటీవల వరంగల్ వైద్యుడిపై హత్యాయత్నం కేసును మిల్స్ కాలనీ పోలీసులు ఛేదించారు. డాక్టర్ భార్యే ప్రధాన సూత్రధారిగా తేల్చారు. ఈమేరకు వరంగల్ ఎసిపి కేసు వివరాలను వెల్లడించారు. వరంగల్‌కు చెందిన డాక్టర్ సుమంత్ రెడ్డికి ఫ్లోరా మరియాతో 2016లో ప్రేమ వివాహం జరిగింది. 2018లో సంగారెడ్డిలో సుమంత్ రెడ్డి బంధువుల విద్యాసంస్థలు ఉండగా వాటిని చూసుకోవడానికి అతని భార్య ఫ్లోరా మరియా, డాక్టర్ సుమంత్ రెడ్డి సంగారెడ్డికి షిఫ్ట్ అయ్యారు. అక్కడ డాక్టర్ సుమంత్ రెడ్డి సంగారెడ్డి పీహెచ్‌సీలో కాంట్రాక్టు పద్ధతిన మెడికల్ ఆఫీసర్ గా పని చేస్తుండగా, ఫ్లోరా స్కూల్లో టీచర్ గా పని చేస్తోంది. ఫ్లోరా బరువు తగ్గడానికి సంగారెడ్డిలోని సిద్ధు జి మ్ సెంటర్ కి వెళ్తుండేది. జిమ్ సెంటర్లో కోచ్ గా పని చేస్తున్న ఏర్రోల్ల శామ్యూల్ పరిచయమయ్యాడు. పరిచయం కాస్తా వివాహేతర బంధంగా మారింది. ఈ విషయం సుమంత్‌రెడ్డికి తెలియడంతో కుటుంబంలో గొడవలు మొదలయ్యాయి. దీంతో డాక్టర్ సుమంత్ రెడ్డి ఫ్యామిలీతో వరంగల్‌కు మకాం మార్చారు. 2019లో ఫ్లోరా మరియా లెక్చరర్ ఉద్యోగం సాధించి జనగామ జిల్లాలోని పెంబర్తి సోషల్ వెల్ఫేర్ కాలేజీలో విధులు నిర్వహిస్తూ అక్కడే ఉండేవారు. తర్వాత కాలేజీ వరంగల్‌లోని రంగశాయిపేటకు మారడంతో డాక్టర్ సుమంత్‌రెడ్డి వరంగల్‌ని వాసవి కాలనీలో ఉంటూ కాజీపేటలో ప్రైవేట్ హాస్పిటల్ నడుపుకుంటూ ఉదయం వెళ్లి రాత్రి తన ఇంటికి వస్తుండేవాడు. ఫ్లోరా మరియా సంగారెడ్డిలో పరిచయమై శామ్యూల్‌తో తరచుగా ఫోన్ లో మాట్లాడడం వీడియో కాల్స్ మాట్లాడడం డాక్టర్ సుమంత్‌రెడ్డి లేని సమయంలో అతడిని ఇంటికి పిలిపించుకునేది. ఇది తెలుసుకున్న డాక్టర్ సుమంత్ రెడ్డి ఆమెను మందలించేవారు. ఈ విషయంలో వారిద్దరి మధ్య తరుచుగా గొడవలు జరుగుతుండేవి. దీంతో ఫ్లోరా మరియా, శామ్యూల్ డాక్టర్‌ను ఎలాగైనా అంతమొందించాలని నిర్ణయించుకున్నారు. శామ్యూల్ ఈవిషయాన్ని స్నేహితుడైన ఏఆర్ కానిస్టేబుల్ రాజ్ కుమార్‌కు చెప్పాడు. డాక్టర్ సుమంత్ రెడ్డి హత్యకి సహకరిస్తే సంగారెడ్డిలో ఇల్లు కట్టిస్తానని చెప్పగా హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ ఒప్పుకొన్నాడు. ఫ్లోరా మరియా 15 రోజుల క్రితం లక్ష రూపాయలను శామ్యూల్‌కి పంపింది. అందులో నుంచి ఖర్చుల కు రూ. 50 వేలు శామ్యూల్ తీసుకోని, మిగిలిన 50 వేలను ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్‌కు ఇచ్చాడు. 20న మధ్యాహ్నం సంగారెడ్డిలో సుత్తిని కొనుగోలు చేసి రాజకుమార్ రాయల్ ఎన్ ఫీల్డ్ మోటార్ సైకిల్‌పై బయలుదేరి కాజీపేటకు వచ్చి ముందుగా వారు అనుకున్న ప్రకారం డాక్టర్ సుమంత్ రెడ్డిని హత్యచేసేందుకు సీసీ కెమెరాలు, జనసంచారం లేని చీకటి ప్రదేశాన్ని ఎంచుకున్నారు. సుమంత్‌రెడ్డి రాత్రి తనక్లినిక్ ముగించుకొని కారులో బట్టుపల్లి రోడ్డు నుంచి రంగాశాయపేట వెళ్తున్న క్రమంలో వెనుకే వచ్చిన శామ్యూల్, రాజ్ కుమార్ డాక్టర్ సుమంత్ రెడ్డి కారును ఆపి విచక్షణారహితంగా కొట్టి గాయపర్చారు. చనిపోయాడని భావించి అక్కడి నుంచి వారు పారిపోయారు. డాక్టర్ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఈ కేసును వరంగల్ ఎసిపి నంది రామ్ ఆధ్వర్యంలో మిల్స్ కాలనీ సిఐ వెంకటరత్నం దర్యాప్తు చేసి ప్రత్యక బృందాలుగా ఏర్పడి నిందితులను అరెస్ట్ చేశారు

## ఆశ్రమ పాఠశాలను తనిఖీ

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** గురువారం ఏటూరు నాగారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్, వారి బృందంతో గురువారం ములుగు మండలం జగ్గన్నపేట ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలికలు సందర్శించి అవసరమైన మరమ్మతు పనులను పరిశీలించారు. కిచెన్ డైనింగ్ ఏరియాను పరిశీలించి, రెండు ప్రాంతాలలో ఫ్లోరింగ్ మరమ్మతు పనులు చేపట్టాలని ఇంజనీర్లను ఆదేశించారు. ఆవరణను శుభ్రంగా ఉంచాలని హెడ్ మాస్టర్ వార్డెన్‌లను ఆదేశించారు. విద్యార్థులకు వేడిగా వండిన ఆహారాన్ని అందించాలని, టాయిలెట్ బ్లాకులను పరిశీలించి, పని నాణ్యత పెయింటింగ్‌తో అదనపు టాయిలెట్ బ్లాక్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. జిసిసిఆహార పదార్థాల సరఫరా, ఆహార పదార్థాల సరైన నిల్వ, స్టాక్ రిజిస్టర్ నిర్వహణ, అనుసరించిన రోజువారీ మెనూ మొదలైన వాటిపై హెడ్ మాస్టర్ వార్డెన్‌తో విచారించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్ డి.వీరభద్రం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రశాంత్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మణ్, టెక్నికల్ ఆఫీసర్ సురేష్, సంబంధిత హెడ్ మాస్టర్ వార్డెన్ సిబ్బంది ప్రాజెక్ట్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



## 28 నుండి ఎన్‌ఐటిలో 'స్ప్రింగ్ స్ప్రీ' ప్రారంభం

ఎన్‌ఐటి డైరెక్టర్ బిద్యాదర్ సుబుధి



**ప్రజాపక్షం/కాజీపేట:** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ (ఎన్‌ఐటి) ప్రతిష్టాత్మక సాంస్కృతిక ఉత్సవం'స్ప్రింగ్‌స్ప్రీ–'కార్యక్రమం28 నుండి మార్చి–2, వరకు నిర్వహినున్నట్లు ఎన్‌ఐటి డైరెక్టర్ బిద్యాదర్ సుబుధి తెలిపారు. గురువారం నిట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1978లో ఆవిర్భవించిన స్ప్రింగ్ స్ప్రీ దక్షిణ భారతదేశంలో అతిపెద్ద సాంస్కృతిక ఉత్సవాల్లో ఒకటిగా గుర్తింపు పొందిందని, ఇది వినోదం, మేధోపరమైన స్ఫూర్తిని కలిగించే కార్యక్రమాలు, అద్భుతమైన ప్రోషోలు కలయికగా జీవితాంతం గుర్తుండిపోయే అను భూతిని అందిస్తుందన్నారు. స్ప్రి ంగ్ స్ప్రీ కళ, సాహిత్యం, నాటకం, నృత్యం, సంగీతం, క్విజ్, ఫోటోగ్రఫీ, పెయింటింగ్, ఫ్యాషన్ షోలు, రాక్ మ్యూజిక్ పోటీలు, మోడల్ యునైటెడ్ నేషన్స్, మినిట్ మేడ్ వంటి విభిన్న రంగాల్లో ఆసక్తికరమైన కార్యక్రమాలను ప్రదర్శిస్తుందని,విద్యార్థులతో పాటు వరంగల్ నలుమూలల నుండి ప్రజలను ఇది ఆకర్షిస్తుందన్నారు. మొదటిరోజు కె. బ్రహ్మానందం ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులతో ముచ్చటించనున్నారని, రెండు, మూడవరోజు పలువురి ప్రదర్శనతో సందడి చేయనున్నారని ఆయన తెలిపారు.

## ప్రశాంతంగా కొనసాగిన ఎంఎల్‌సి ఎన్నికలు

ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం/మంచిర్యాల:** జిల్లాలో మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నియోజకవర్గాల పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించి అధికారులు, సిబ్బంది పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన వెబ్కాస్టింగ్ ద్వారా జిల్లాలో కొనసాగుతున్న పోలింగ్ సరళిని పర్యవేక్షించి, నస్పూర్ మండలం తీగల్పహాడ్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తహశిల్దార్ శ్రీనివాస కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 60 మంది ప్రిసైడింగ్ అధికారులు, 181 మంది పోలింగ్ అధికారులు, 25 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలు, పట్టభద్రులు ఎంఎల్‌సి ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇందులో 8 కామన్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శిరీష, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్స్ మెన్స్ సమస్యలను ఎఐటియుసి కృషి



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** ట్రేడ్స్ మెన్స్ సమస్యలను ఎఐటియుసి కృషి చేస్తుందని, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం (ఎఐటియుసి) శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ ట్రేడ్స్ మెన్స్ సబ్ కమిటీ సమావేశాన్ని మార్చి 2న సిసిసి కార్నర్‌లోని నర్సయ్య భవన్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీ సైదా తెలిపారు. గురువారం ఎస్ఆర్‌పి 3 గనిలో ఏర్పాటు చేసిన టెక్నీషియన్స్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఫోర్ మెన్స్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ట్రేడ్స్ మెన్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ సూపర్వైజర్ల తరపున ఎఐటియుసి అనేక పోరాటాలు నిర్వహించి పలు హక్కులు సాధించిందన్నారు. ప్రస్తుతం ట్రేడ్స్ మెన్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి యూనియన్ కట్టుబడి ఉందని, భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేపడతామని చెప్పారు. ఏరియాలోని ట్రేడ్స్ మెన్స్ సోదరులు అందరూ మార్చి 2న జరిగే సమావేశానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, నాగభూషణం, సురేష్, ఆళ్ల వెంకట్ రెడ్డి, మురళీ చౌదరి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతు చిక్కని వైరస్.. వేలాది కోళ్లు మృత్యువాత...



**ప్రజాపక్షం/ హత్నూర:** అంతు చిక్కని వైరస్తో వేలాది కోళ్లు మృతి చెందిన ఘటన తాజాగ హత్నూర మండల కాసాల గ్రామ శివార్లు లోని పౌల్ట్రీ ఫామ్ లో చోటు చేసుకొంది. పౌల్ట్రీ ఫామ్‌లో ఉన్న కోళ్లు సుమారుగా 1000 మృతి చెందినట్లు సమాచారం మృతి చెందిన కోళ్లను ట్రాక్టర్‌పై తీసుకువెళ్లి జేసిబితో ఏర్పాటు చేసి గుంతల్లో కోళ్లను పూడ్చి పెడుతున్నారు. అంతు చిక్కని లక్షణాలతో మృత్యువాత పడుతుండటం పౌల్ట్రీ వర్గాలను కలవపరుస్తోంది. కొన్ని పౌల్ట్రీ నిర్వాహకులు తీవ్ర అందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబందిత పశు సంవర్ధక శాఖ అధికారులు వైరస్ నివారించే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పిఎం కిసాన్ నిధి డబ్బులు రాలేదా..?

పోస్టాఫీసు ఖాతాను చెక్ చేసుకోండి




**ప్రజాపక్షం/నందిపేట్:** రైతులారా మీకు పిఎం కిసాన్ నిధి డబ్బులు బ్యాంకులో జమ కాకుంటే పోస్టాపీసులో ఉన్న ఖాతాను చెక్‌చేసుకుంటే బాగుంటుందని జిల్లా అధికారులు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం చిన్న సన్నకారు రైతులకు తమ వంతు పెట్టుబడి సహాయంగా ప్రతి నాలుగునెలలకు ఒకసారి రెండు వేల రూపాయల చొప్పున సంవత్సరానికి ఆరువేల రూపాయలు అందజేస్తుంది. ప్రభుత్వం ఈపాటికి 18 విడతలు డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాలో వేసింది. ఈనెల 24న అనుకున్న ప్రకారం 19వ విడత డబ్బులు రైతుల ఖాతాలోకి వేసింది. కానీ చాలా మంది రైతులు మాకు డబ్బులు రాలేవని వ్యవసాయ అధికారుల చుట్టు తిరుగుతున్నారు. కొందరికి బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ లేదని, వ్యక్తిగత కెవైసి లేదని అధికారులు చెబుతున్నారే తప్ప సరియైన సమాధానం ఇవ్వడం లేదని రైతుల ఆరోపణ. అందుకే రైతులారా మీరు ఒకసారి పోస్టాఫీసులో ఉన్న సేవింగ్ ఖాతాను తనిఖీ చేయించుకొంటే డబ్బులు పడ్డాయా లేవా తెలుస్తుంది. ఒకవేళ డబ్బులు ఆ ఖాతాలో జమ కాకుంటే వ్యవసాయాధికారులను కలవండి అంటు జిల్లా వ్యవసాయాధికారులు అంటున్నారు.

## మొదటి బ్రిడ్జివద్ద గుర్తుతెలియని మృతదేహం



**ప్రజాపక్షం/కొల్చారం:** ఏడుపాయల వెళ్లే మార్గంలో మొదటి వంతెన పై గుర్తు తెలియని శవం పడి ఉన్నట్లు ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కొల్చారం మండల పరిధిలోని పోతం శెట్టిపల్లి గ్రామ శివారులో గల ఏడుపాయల దేవస్థానం కు వెళ్ళు మార్గంలో ఫస్ట్ బ్రిడ్జి పై ఎడమ వైపు ఫుట్పాత్ పై ఒక గుర్తు తెలియని మృతదేహం కలదు. అట్టి వ్యక్తి యొక్క వయసు అందాజ 35 నుండి 40 సంవత్సరాలు ఉంటుంది అట్టి వ్యక్తి ఒంటిపై బూడిద రంగు దానిపై డిజైన్తో కూడిన ఫుల్ షర్టు మరియు బ్లూ కలర్ జీన్స్ పాయింట్ మరియు చాక్లెట్ కలర్ డ్రాయర్ కలవు మరియు కుడి చేయికి పసుపు పచ్చని మరియు ఎరుపు రంగు గల దారము కలదు. అని పోతంశెట్టిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి విస్లావత్ అరుంధతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ గౌస్ వెల్లడించారు. ఈ వ్యక్తి యొక్క ఆచూకీ తెలిసినచో ఎస్ఐ కొల్చారం phone no.8712657919 మరియు సిఐపి మెదక్ రూరల్ phone no.8712657916 ఈ నంబర్లకు ఫోన్ చేసి తెలుపగలరు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం



**ప్రజాపక్షం/మెదక్‌ప్రతినిధి:** తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన సంవత్సర కాలంలోనే అభివృద్ధిని చూసిన మేధావులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టబోనున్నారని మెదక్ ఎమ్మెల్యే డా॥ మైనంపల్లి రోహిత్ స్పష్టం చేశారు. గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తన ఓటు హక్కును చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని జడ్పీహైస్కూల్ లో ఓటు ను వేసి వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిజెపి గ్లోబల్ ప్రచారంతో పాటు డబ్బులు పంచినప్పటికి మేధావులు ఎవరు కూడా లొంగలేరని ఆయన అన్నారు. అభివృద్ధిని చూసి ప్రజాకురుక్షేత్రంలో ధర్మమే అభివృద్ధికి పట్టం కట్టనుందని ఆయన జోస్యం చెప్పారు. అనంతరం మెదక్ పట్టణంలోని జూనియర్ కళాశాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించి అక్కడ ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం హావేళిఘణపురం మండలం, పాపన్న పేట మండలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించి అక్కడ ఉన్న నాయకులు, కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెదక్, పాపన్నపేట, చిన్నశంకరంపేట, హావేళిఘణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి, సాన సత్య నారాయణ, ఆవుల రాజిరెడ్డి, పరుశురాం, లక్కరు శ్రీనివాస్, నాగిరెడ్డి, శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, సూపి లతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, బొజ్జ పవన్, ఆదిల్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:** నగరంలోని ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లో తన ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటును రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి క్యూలో నిలబడి ఓటు వేసి ఓటు హక్కును వ ఇనియోగించుకున్నారు.
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న జర్నలిస్ట్ : కర్క రమేష్ దంపతులు.
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 'ప్రజాపక్షం' జిల్లా స్టాఫర్, ప్రముఖ జర్నలిస్ట్ కర్క రమేష్, సుస్మిత దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.




## ఓటు హక్కును వినియోగించుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్



**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:** కాంగ్రెస్ నాయకులతో పాటు కోటగిరి మండలంలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నటు సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ తెలిపారు. పట్టభద్రులు ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## కులాలు వేరైనా... అందరం ఒక్కటే

ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి



**ప్రజాపక్షం/నందిపేట్ :** చేతివృత్తులను బట్టి నీది ఆ కులం అంటు మనం పుట్టించుకున్నవే కానీ మనమందరం ఒక్కటేనని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. కుంభమేళాలో అన్ని కులాల వారు స్నానాలు చేశారని మనం గుర్తుంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. లక్ష దీపార్చనలో పాల్గొన్నారు. నందిపేట్ మండల కేంద్రానికి దగ్గరలో ఉన్న కేదారేశ్వర ఆశ్రమంలో మంగిరాములు మహారాజ్ ఆద్వర్యంలో లక్ష దీపార్చన మహోత్సవం మహా శివరాత్రి సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. మహా కుంభమేలా నుంచి తీసుకువచ్చిన ఆరు లక్షల రుద్రాక్షలను, శివలింగానికి ఎమ్మెల్యే దంపతులు పూజలు చేశారు. ఈ దృశ్యం చూపరులను ఆకట్టుకుంది. వేలాది మంది భక్తులు ఉపవాస దీక్ష, జాగరణ చేశారు. శివ నామస్మరణతో పలుగు గుట్ట మారుమోగింది. అలాగే నందిపేట్‌లో నందికేశ్వర ఆలయంలో దీపార్చన జరిపారు. ఉమ్మెడ గ్రామ శివారులో గోదావరి నది ఒడ్డున ఉన్న ఉమామహేశ్వర ఆలయం ఆవరణలో ఉన్న దీప స్తంభంలో దీపాలను వెలిగించారు. అంతేకాకుండా ఆలయం చుట్టు గ్రామ ప్రజలు దీపాలు వెలిగించి జాగరణ చేశారు. శివరాత్రి ఉత్సవాలను భక్తులు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు పరిశీలన

కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల ఇంజనీరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి నమోదైన ఓటింగ్ శాతం వివరాలను కంట్రోల్ రూమ్‌నకు అందజేయాలన్నారు. ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన త్రాగునీరు, అత్యవసర వైద్య, శిబిరాన్ని పరిశీలించారు. ఎన్నికలు పూర్తయ్యేంతవరకు నిరంతరం పటిష్ట పోలీసు బందోబస్తు కొనసాగించాలన్నారు. ఇప్పటివరకు నమోదైన పోలింగ్ శాతం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలోకి సెల్ ఫోన్లు అనుమతించకూడదని సూచించారు. వరుసలో నిలబడిన ఓటర్లను, పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని కోరారు. అనంతరం కడెం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్‌కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్‌కు అందజేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో వాగ్వివాదం



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** నస్పూర్ మున్సిపల్ పరిధి లోని తీగల్పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రశాంత వాతావరణంలో జరగాల్సిన ఎంఎల్‌సి (శాసన మండలి) ఎన్నికలు ఉద్రిక్తతకు దారి తీశాయి. వివరాల్లోకి వెళితే... నస్పూర్ ఎస్ఐ సుగుణాకర్ ఎన్నికల ప్రాంగణాన్ని పర్యవేక్షిస్తున్న సమయంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎన్నికలకు సంబంధించి ఇరుపక్షాలు మాటల యుద్ధానికి దిగాయి. ఈ క్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు కమలాకర్ రావు తనపై ఎస్ఐ చేయి చేసుకున్నాడని ఆరోపించారు. అయితే, ఎస్సై కమలాకర్ రావుపై చేయి చేసుకోలేదని కాంగ్రెస్ శ్రేణులు వాదించాయి. ఈ ఘర్షణలో అధికార పార్టీ కాంగ్రెస్‌కు ఎస్ఐ సహకరిస్తున్నాడని బిజెపి కార్యకర్తలు కోపోద్రిక్తులై, తమ నాయకుడిపై దాడి జరిగిందంటూ జాతీయ రహదారిపై బైఠాయించారు. పోలీసుల జులుం నశించాలి, ఎస్ఐ క్షమాపణ చెప్పాలి, ఆయనను సస్పెండ్ చేయాలి అంటూ నినాదాలు చేశారు. సంఘటన స్థలానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ చేరుకొని ఎస్ఐని ప్రశ్నించగా, తాను ఎలాంటి దౌర్జన్యం చేయలేదని ఎస్ఐ వివరణ ఇచ్చారు. ఈ ఉద్రిక్తతలో ఇరుపక్షాలు పరస్పరం రాళ్లు రువ్వుకోవడంతో వాతావరణం మరింత తీవ్రంగా మారింది. ఈ ఘటనతో జాతీయ రహదారిపై ప్రయాణికులు, ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటేయడానికి వచ్చిన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పరిస్థితి అదుపు తప్పుతున్న నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాసులు రంగంలోకి దిగారు. అల్లరి మూకలను చెదరగొట్టి, శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇరు పార్టీల కార్యకర్తలను హెచ్చరించారు.

**ఘటన కారకులపై చర్యలు .. సిపి శ్రీనివాస్**

సంఘటనపై విలేకరులు సిపి శ్రీనివాస్‌ను ప్రశ్నించగా, సిసి టివి ఫుటేజీలను పరిశీలించి, దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంతలోనే పరిస్థితి సద్దుమణిగింది.

# '130' పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**ప్రజాపక్షం/మాక్లూర్ :** నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాలతో కూడిన కరీంనగర్ శాసనమండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియలో భాగంగా మాక్లూర్ మండలంలోని మాదాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల నియోజకవర్గ 10 పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సందర్శించారు. అధికారులు ఏర్పాటు చేసిన సదుపాయాలను, పోలింగ్ నిర్వహణ తీరును పరిశీలించారు. అదికారులకు తగు సూచనలు జారీచేశారు. పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యింది.మొదటి రెండు గంటల వరకు ఒక మోస్తరుగా సాగిన ఓటింగ్, అనంతరం వేగం పుంజుకుంది. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ బ్యాలెట్ బాక్సులను ప్రత్యేక వాహనాలలో కరీంనగర్‌లోని రిసెప్షన్ సెంటర్‌కు తరలించేలా కలెక్టర్ పర్యవేక్షణ జరిపారు. 130 పోలింగ్ కేంద్రంలో పూర్తి అయ్యేసరికి పట్టభద్రులు మొత్తం 789 గాను, 629 ఓట్లు పోలింగ్ అయినట్టు అధికారులు తెలిపారు. వీరిలోపురుషులు 382, మహిళలు 247 మంది పాల్గొన్నారని తెలిపారు.



**ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్**

నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాలతో కూడిన కరీంనగర్ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ నెం. 122 లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఓటు వేశారు. ప్రజాస్వామ్య ప్రాముఖ్యతను గుర్తిస్తూ ఓటు కలిగిన ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## పోలింగ్ కేంద్రానికి: కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** మెదక్ ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల పోలింగ్ కేంద్రాన్ని గురువారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి పోలింగ్ ప్రక్రియ, పోలింగ్ సరళిని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్, టీచర్స్ మొత్తం పోలింగ్ కేంద్రాలు 43 ఉన్నాయని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్ల పట్ల ప్రజల్లో మంచి స్పందన లభించిందని చెప్పారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు గ్రాడ్యుయేట్43 శాతం పోలింగ్ నమోదు కాగా, టీచర్స్77 పోలింగ్ నమోదైందని తెలిపారు. పట్టబద్రులు ఓటర్స్ జిల్లాలో ఎక్కువ ఉన్నందువల్ల 3.30 వరకు పోలింగ్ కేంద్రం లోపల ఉన్న వారికి మాత్రమే ఓటు వేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. పట్టభద్రుల పోలింగ్ ఇంకా కొనసాగుతుందని అన్నారు పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలని ఎటువంటి పొరపాట్లుకుతావు లేకుండా సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం నిర్దేశించిన రూట్ మ్యాప్ ద్వారా కరీంనగర్ రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్స్ లను తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసిల్దార్ లక్ష్మణ్ బాబు సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన డిఎస్‌పి వెంకట్ రెడ్డి



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని గురువారం తూప్రాన్ డిఎస్పి వెంకట్రెడ్డి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత చర్యలను పరిశీలించి, ఓటింగ్ పరిస్థితిలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఓటు వేయడానికి వచ్చిన ప్రతి ఒక్కర క్యూ పద్ధతిలో వెళ్లి ఓటు వేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీల నేతలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# దళారుల దందాకు అడ్డుకట్ట ఎప్పుడో..?

క్వింటాలుకు 2 కిలోలు చొప్పున తరుగు తీస్తూ రైతును మోసగిస్తున్న దళారులు..



**ప్రజాపక్షం/ముథోల్:** మండల కేంద్రంలో భూసార్ కేంద్రాలుగా కొన్ని దుకాణాలు ఏర్పాటు చేసి కొందరు దళారులు ఏకంగా రైతు పండించిన ధాన్యాన్నే కొనుగోలు చేస్తున్నారు.ఎలాంటి అనుమతుల్లేకుండా ఇష్టారీతిన ధాన్యం కొనుగోలు చేస్తూ దళారీ వ్యవస్థను కొనసాగిస్తున్నారు.పకనీసం గ్రామ పంచాయతీ నుండి ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా బజాప్తుగా దళారీ దందా నడిపిస్తున్నారు.పెద్ద మొత్తంలో దళారులు ఇష్టారీతిన ధాన్యం కొనుగోలు చేస్తున్న అడ్డుకట్ట వేసే అధికారులు మౌనంగా ఉండడం విస్మయానికి గురి చేస్తోంది.విద్యుత్ అధికారులు సైతం వీరికి ఏ ప్రాతిపదికన కనెక్షన్లు ఇచ్చారో,రైతులందరికీ ఒకటే ధర కాకుండా భూస్వాములకు అధిక ధర తక్కువ భూములున్న రైతుల ధాన్యానికి తక్కువ ధర పెడుతూ రైతులకు ఎగనామం పెడుతున్నారు.ప్రతి క్వింటాలుకు 2ఆపై కిలోలు చొప్పున తరుగు తీస్తూ రైతులను మోసం చేస్తున్నారు.కొన్ని దుకాణాలు ఏర్పడి 3 నుండి 4 సంవత్సరాలు కాగా మరికొన్ని దుకాణాలు ఇటీవలే ఏర్పడ్డాయి.ఒకరిని చూసి మరొకరు దళారి దందావైపు మొగ్గు చూపుతున్నారు.దళారి దందాతో డబ్బులు సంపాదించడం సులువైన మార్గం ఉండడంతో ప్రతి సీజన్ కు దుకాణాలు పెరుగుతూనే ఉన్నాయి.ఇలా కొన్నేళ్లుగా కొనసాగుతున్న దుకాణాలపై సంబంధిత అధికార యంత్రాంగం వీరిపై చర్యలు తీసుకోకపోవడంతో దళారులు ఈ దందావైపు మొగ్గు చూపి అందిన కాడికి దోచుకుంటూ కోట్లల్లో లాభార్జిస్తున్నారు.ధాన్యం కొనుగోలుకు లైసెన్స్ జారీ గుర్చి బైంసా మార్కెట్ కమిటీ సెక్రటరీని సంప్రతించగా ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు.ఈ దంగాచేసే వారికి ఎలాంటి నష్టమైతే లేకపోవడం,వీరిపై చర్యలు తీసుకునే అధికారులకు సైతం ఎలాంటి నష్టం లేకున్నా రైతులకు వాటిల్లుతున్న నష్టాన్ని పూడ్చేదెవరో !

**దళారుల దుకాణాలకు ఇచ్చిన విద్యుత్ కనెక్షన్లపై వివరణ..**

ఎలాంటి ప్రభుత్వ అనుమతిలేకుండా ధాన్యం కోనుగోలు చేస్తున్న దుకాణాలకు విద్యుత్ కనెక్షన్లు ఏ ప్రాతిపదికన ఇచ్చారని స్థానిక ఏఈ,విద్యుత్ సిబ్బందితో వివరణ కోరగా కనెక్షన్ల కొరకు వారు సమర్పించిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తామన్నారు.సరైన పత్రాలు సమర్పించనీ యెడల వాటికి విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

క్రీడ

# పాకిస్థాన్, బంగ్లాదేశ్ మ్యాచ్ వర్షార్పణం



ఛాంపియన్స్ ట్రోఫీని ఆతిథ్య పాకిస్థాన్ ఒక్క విజయం లేకుండా ముగించింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఆ జట్టు మొదటి రెండు మ్యాచ్‌ల్లో ఓడి లీగ్ దశలోనే ఇంటిముఖం పట్టింది. దీంతో బంగ్లాదేశ్‌తో చివరి లీగ్ మ్యాచ్‌లో గెలిచి పరువు కాపాడుకోవాలనుకున్న పాక్ ఆశలపై వరుణుడు నీళ్లు చల్లాడు. వర్షం కారణంగా పాక్, బంగ్లా మ్యాచ్ టాస్ పడకుండానే రద్దయింది. గురువారం రావల్పిండిలో ఉదయం నుంచి వర్షం కురిసింది. దీంతో మైదానమంతా చిత్తడిగా మారింది. ఔట్‌ఫీల్డ్ మొత్తం జలమయం అవడంతో మ్యాచ్ నిర్వహణ సాధ్యం కాలేదు. టాస్ కూడా వేయకుండానే మ్యాచ్‌ను రద్దు చేసిన అంపైర్లు.. ఇరు జట్లకు చెరో పాయింటు కేటాయించారు. పాకిస్థాన్‌తో పాటు బంగ్లాదేశ్ ఒక్క విజయం లేకుండానే టోర్నీని ముగించింది. మరోవైపు.. గ్రూప్ ఎ నుంచి భారత్, న్యూజిలాండ్ ఇప్పటికే సెమీస్‌కు చేరాయి. ఆదివారం టీమ్ఇండియా, కివీస్ మధ్య జరిగే పోరులో గెలిచిన జట్టు గ్రూప్‌ఎలో అగ్రస్థానంలో నిలుస్తుంది. రావల్పిండిలో మంగళవారం ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరగాల్సిన మ్యాచ్ కూడా వర్షార్పణమైన విషయం తెలిసిందే.

## ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్‌గా పీటర్సన్



ఐపీఎల్ 2025 ముంగిట ఢిల్లీ క్యాపిటల్స్ కీలక ప్రకటన చేసింది. ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్‌ను మెంటార్‌గా నియమించింది. ఈ మేరకు గురువారం డీసీ సామాజిక మాధ్యమాల్లో ప్రకటన చేసింది. హెడ్ కోచ్ హేమంగ్ బాదానీతో కలిసి పీటర్సన్ పనిచేయనున్నాడు. ఐపీఎల్‌లో పీటర్సన్ మెంటార్‌గా వ్యవహరించడం ఇదే తొలిసారి. ఈ ఇంగ్లాండ్ మాజీ బ్యాటర్ 2009, 2010, 2012, 2014, 2016 సీజన్లలో ఐపీఎల్‌లో ఆడాడు. 2012 2014 మధ్య ఢిల్లీకి ప్రాతినిధ్యం వహించాడు.

2014లో డీసీకి నాయకత్వం వహించాడు. కానీ, ఆ సీజన్‌లో ఢిల్లీ రెండే విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. వచ్చే సీజన్ లో ఛాంపియన్‌గా జట్టును ఛాంపియన్‌గా నిలపడమే లక్ష్యంగా ఢిల్లీ క్యాపిటల్స్ తమ కోచింగ్ స్టాఫ్‌ను మార్చేసింది. రికీ పాంటింగ్ స్థానంలో భారత మాజీ ఆటగాడు హేమంగ్ బదానీని హెడ్ కోచ్‌గా నియమించింది. బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లోనూ కోచ్‌లను మార్చింది. అయితే, ఐపీఎల్ 2025 కోసం ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా ఎవరుంటారనే ఇంకా ఫ్రాంఛైజీ ప్రకటించలేదు. కొత్తగా జట్టులోకి తీసుకున్న కేఎల్ రాహుల్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

### మార్చి 22 నుంచి ఐపీఎల్ 2025

మార్చి 22 నుంచి మే 25 వరకు ఐపీఎల్ 2025 సీజన్ అలరించనుంది. మొత్తం 74 మ్యాచులు 65 రోజులపాటు జరుగుతాయి. తొలి మ్యాచ్ మార్చి 22న డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ప్రారంభం కానుంది. మే 25న కోల్‌కతాలోనే ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

## ప్రముఖ బాక్సర్‌కు వరకట్న వేధింపులు!



**ఛండీగఢ్:** అర్జున అవార్డు గ్రహీత, ప్రపంచ మాజీ ఛాంపియన్ బాక్సర్ స్వీటీ బూర వరకట్న వేధింపులు ఎదుర్కొంటున్నారు. అడిగినంత ఇచ్చినా... అదనపు కట్నం కోసం తన భర్త, అత్తింటివారు వేధిస్తున్నారని, భౌతిక దాడికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆమె పోలీసులను ఆశ్రయించారు. దీంతో భర్త దీపక్ హుడా, అతడి కుటుంబంపై పోలీసులు కేసు నమోదు చేశారు. హర్యానాకు చెందిన కబడ్డీ ఆటగాడు దీపక్ హుడాతో 2022లో స్వీటీకి వివాహమైంది. పెళ్లి సమయంలో తన పుట్టింటి వారు రూ.కోటి కట్నంతో పాటు ఫార్చునర్ కారును కానుకగా ఇచ్చారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అయినప్పటికీ ఇంకా కట్నం తీసుకురావాలని తనపై దాడి చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు... దీపక్ హుడాకు సమన్లు జారీ చేశారు. అయితే, అనారోగ్య కారణాలతో అతడు విచారణకు రాలేదు. దీంతో అతడిపై కేసు నమోదు చేశారు. మరోవైపు, భర్త నుంచి విడాకులు కోరుతూ స్వీటీ బూర ఫ్యామిలీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రొఫెషనల్ బాక్సర్ అయిన స్వీటీ... 2023లో జరిగిన మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం గెలిచింది. గతేడాది ఫిబ్రవరిలో భర్తతో కలిసి బీజేపీలో చేరింది. గత నెల్లోనే రాష్ట్రపతి చేతుల మీదుగా అర్జున్ అవార్డు అందుకుంది. 2016లో జరిగిన సౌత్ ఏషియన్ గేమ్స్‌లో స్వర్ణ పతకం, 2014 ఏషియన్ గేమ్స్‌లో కాంస్యం సాధించిన భారత కబడ్డీ జట్టులో దీపక్ హుడా సభ్యుడిగా ఉన్నాడు. ప్రో కబడ్డీ లీగ్‌లోనూ ఆడాడు. గతేడాది హర్యానాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. దీపక్ కూడా అర్జున్ అవార్డు గ్రహీత.

## 'కన్నప్ప' నాలో మార్పు తెచ్చింది

మంచు విష్ణు



మంచు విష్ణు హీరోగా నటిస్తోన్న సరికొత్త చిత్రం 'కన్నప్ప'. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకుడు. ప్రీతి ముకుందన్ కథ నాయికగా నటిస్తున్నారు. ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇందులో బాలీవుడ్ హీరో అక్షయ్‌కుమార్ శివుడిగా కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రం హిందీ టీజర్ లాంఛ్ ఈవెంట్‌లో అక్షయ్‌కుమార్‌పై మంచు మనోజ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శివుడి గురించి ఈ తరంలో ఎవరు ఆలోచించినా అక్షయ్‌కుమార్ రూపమే గుర్తుకువస్తుందన్నారు. మీడియా వాళ్ల కోసం ప్రత్యేకంగా దీని హిందీ టీజర్‌ను లాంఛ్ చేశారు. "నేను మోహన్‌బాబు కుమారుడిని అని చెప్పడానికి గర్వపడతాను. ఆయన లేకపోతే నేను నటుడిని అయ్యేవాడిని కాదు. ఆయన కారణంగానే అక్షయ్ కుమార్ కూడా ఈ చిత్రంలో నటించారు. చిత్రీకరణ సమయంలో అక్షయ్ నుంచి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను. ఈ చిత్రంలో చేసిన ప్రతిఒక్కరూ వారి పాత్రలకు వందశాతం న్యాయం చేశారు. ఈ చిత్రీకరణ ప్రారంభం అయ్యాక నాలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఉన్నతంగా ఆలోచిస్తున్నా. మోహన్‌లాల్, ప్రభాస్ అందరూ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. ఈ తరంలో శివుడు అంటే మొదట గుర్తుకు వచ్చే పేరు అక్షయ్‌కుమారే' అని విష్ణు చెప్పారు. 'కన్నప్ప'ను రెండుసార్లు రిజెక్ట్ చేసినట్లు అక్షయ్ కుమార్ చెప్పారు. విష్ణు, మోహన్‌బాబు ఎన్నోసార్లు ఫోన్ చేశారని కానీ, బిజీగా ఉండడంతో మాట్లాడలేకపోయానన్నారు.

రీల్

## కన్నప్ప నుంచి ప్రభాస్ కొత్త మాస్ పోస్టర్

ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా పలు సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రాల్లో తాను హీరోగా మాత్రమే కాకుండా గెస్ట్ పాత్రలో కూడా చేస్తున్న ఓ సినిమా ఉంది. మరి ఆ చిత్రమే కన్నప్ప. మంచు హీరో మంచు విష్ణు కెరీర్లో భారీ ప్రాజెక్ట్ మాత్రమే కాకుండా తన డ్రీం ప్రాజెక్ట్ కూడా ఇదే కావడం ఈ సినిమా కోసం పాన్ ఇండియా వైడ్‌గా అనేకమంది స్టార్స్ కూడా రంగంలో దిగడం జరిగింది. ఇలా మంచి హైప్‌ని అందుకున్న ఈ చిత్రంలో రెబల్ స్టార్ కూడా రుద్రా అనే పవర్ఫుల్ పాత్రలో చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది. అయితే ఇటీవల వచ్చిన ఫస్ట్ లుక్ పై కొంచెం భిన్నమైన స్పందన వచ్చింది. కానీ ఇపుడు మరో పోస్టర్ అయితే ఫ్యాన్స్‌ని ఖుషి చేసింది అని చెప్పాలి. మరి ఇందులో మాత్రం డార్లింగ్ హీరో మంచి హ్యాండ్సమ్‌గా మాత్రమే కాకుండా మాస్‌గా కూడా కనిపిస్తున్నాడు. దీనితో ఈ కొత్త లుక్ పోస్టర్ మాత్రం ఇపుడు సోషల్ మీడియాలో ఫ్యాన్స్‌లో వైరల్ గా మారింది.



## పుట్టబోయే పిల్లల గురించి కామెంట్స్ చేస్తున్నారు



ప్రియమణి

యంగ్ హీరోయిన్‌లకు పోటీగా అగ్ర హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకుంటున్నారు నటి ప్రియమణి. టాలీవుడ్, బాలీవుడ్‌లలో బిజీగా మారారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. వివాహం చేసుకున్నప్పటినుంచి కొందరు ప్రజలు తనను విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. తనకు పుట్టబోయే పిల్లల గురించి కూడా కామెంట్స్ చేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. 2017లో ముస్తాఫారాజ్‌తో ప్రియమణి ఏడడుగులు వేసిన విషయం తెలిసిందే. 2016లో వీరి నిశ్చితార్థం జరిగిన నాటి నుంచి ఆన్‌లైన్ వేదికగా విమర్శలు ఎదురవ్వడం ప్రారంభమయ్యాయని ప్రియమణి అన్నారు. "నాకు ఎంగేజ్‌మెంట్ జరగ్గానే నా మనుషులంతా ఆనందిస్తారని అనుకున్నాను. వారితో ఈ సంతోషకరమైన క్షణాలను పంచుకోవాలనుకున్నా. కానీ, అప్పటినుంచి నాపై అనవసరమైన ద్వేషం ప్రారంభమైంది. లవ్ జిహాద్ ఆరోపణలు వచ్చాయి. పిల్లలు పుట్టాక వారిని ఐసిస్‌లో జాయిన్ చేస్తారా అంటూ కామెంట్స్ పెడుతున్నారు. అవి ఎంతగానో బాధ పెడుతున్నాయి. నేను మీడియా పర్సన్‌ను కాబట్టి అలాంటివాటిని పట్టించుకోను. కానీ, నా భర్తపై అలాంటి కామెంట్స్‌తో ఎందుకు దాడి చేస్తున్నారు. అతడి గురించి వివరాలు కూడా మీకు తెలియవు. కానీ, కామెంట్స్ మాత్రం చేసేస్తారు. ఇప్పటికీ కూడా నేను నా భర్తతో దిగిన ఫొటోను పోస్ట్ చేస్తే.. పదిలో తొమ్మిది కామెంట్స్ మా వివాహం మీదనే ఉంటాయి. వాటివల్ల బాధపడాల్సి వస్తోంది" అని ప్రియమణి అన్నారు.

# అసౌకర్యానికి గురైతే క్షమించండి



కుంభమేళా భక్తులకు మోదీ అభ్యర్థన

**న్యూఢిల్లీ:** 'మహాకుంభమేళా' ఘనంగా ముగియడంతో 45 రోజుల పాటు సాగిన కుంభమేళా విశేషాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బ్లాగ్‌లో రాశారు. ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం అంత సులువు కాదన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులెవరైనా అసౌకర్యానికి గురైతే... క్షమించాలని కోరారు. 'ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది. భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచింది. అంచనాలను మించి వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. భారత్ కొత్త శక్తితో ముందుకుసాగుతోందని, నవ భారత్‌ను నిర్మించే కొత్త శకం వచ్చిందని చెప్పేందుకు ఇదే నిదర్శనం. ఇంత గొప్ప కార్యక్రమాన్ని దేనితోనూ పోల్చలేం. త్రివేణి సంగమం నదీ తీరానికి అన్ని కోట్ల మంది ఎలా వచ్చారా అని యావత్ ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ భక్తులెవరికీ అధికారిక ఆహ్వానాలు పంపలేదు. అయినా పవిత్ర సంగమంలో పుణ్యస్నానాల కోసం వారంతా తరలివచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కనిపించిన సంతోషం, సంతప్తి నేనెప్పటికీ మర్చిపోలేను. చిన్నపిల్లల నుంచి వద్ధుల వరకు చాలామంది వ్యయప్రయాసలకోర్చి కుంభమేళాకు రావడం ఆనందంగా ఉంది' అని మోదీ పేర్కొన్నారు. మహాకుంభమేళాను విజయవంతం చేసిన యూపీ ప్రభుత్వం, సహకరించిన ప్రయాగ్‌రాజ్ ప్రజలు, భక్తులకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. 'ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించడం అనేది అంత సులువు కాదని తెలుసు. మా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని ఆ గంగా, యమునా, సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నా. భగవంతుని స్వరూపాలుగా భావించే భక్తులకు సేవ చేయడంలో ఏదైనా లోపం ఉంటే అందుకు ప్రజలు కూడా క్షమించాలని కోరుతున్నా' అని మోదీ వేడుకున్నారు.

## కుంభమేళాకు గిన్నిస్ రికార్డులు

లక్నో: ఉత్తరప్రదేశ్, ప్రయాగ్‌రాజ్‌లో 45 రోజుల పాటు జరిగిన మహా కుంభమేళ గిన్నిస్ రికార్డులు నమోదు చేసుకొంది. కుంభమేళలో 65 కోట్ల మంది భక్తులు పాల్గొన్నారు. కుంభమేళాలో భాగంగా 10,102 మంది హ్యాండ్ పెయింటింగ్ చేయడంతో గిన్నిస్ రికార్డు నమోదైంది. వారంతా సమైక్యత, సామాజిక సామరస్యం, సమగ్రతలో ఏకత్వం అనే స్ఫూర్తితో తమ భావాలను వ్యక్తపరిచారు. అలాగే, 15వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో డ్రైవ్ నిర్వహించడం, ప్రపంచంలోనే తొలిసారి సామూహికంగా నది ప్రక్షాళన కార్యక్రమం జరగడంతో గిన్నిస్ రికార్డులు నమోదయ్యాయి.

## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 93.55 శాతం పోలింగ్ నమోదు

**ప్రజాపక్షం /నల్లగొండ ప్రతినిధి:** ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా సాగింది. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల బరిలో 19 మంది పోటీలో ఉన్నారు. పోలింగ్ ప్రారంభం నుండి ఉపాధ్యాయ ఓటర్లుపోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలో ఉదయం 10 గంటలకు 16.78 ఓట్లు నమోదు కాగా, మధ్యాహ్నం 12 గంటలకు 48.68, 2 గంటలకు 76.33 పోలింగ్ ముగిసే 4 గంటల సమయానికి 93.55 ఓట్లు నమోదయ్యాయి. నల్లగొండ జిల్లాలో 94.66, సూర్యాపేట 94.97, యాదాద్రి భువనగిరి 96.54, ఖమ్మం 93.03, భద్రాద్రి 91.89, ములుగు 92.83, జయశంకర్ భూపాల్ పల్లి 93.62, మహబూబాబాద్ 94.47, వరంగల్ 94.13, హనుమకొండ 91.66, జనగాం 94.31, సిద్దిపేట జిల్లాలో 93.98శాతం పోలింగ్ నమోదు కావడం జరిగింది.

# మహాకుంభమేళాలో రైల్వే అసాధారణ కృషి

రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కితాబు

'మహాకుంభ్ 2025లో రికార్డు స్థాయిలో 17000+ రైళ్లు నడిపినట్లు వెల్లడి



**న్యూఢిల్లీ:** రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం ఉదయం ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించారు. మహాకుంభ్ 2025 కోసం భారత రైల్వేలు విస్తృతమైన సన్నాహాలను వ్యక్తిగతంగా సమీక్షించడానికి ఆయన సందర్శించారు. ఈ గొప్ప మతపరమైన సమావేశం పరిధి మరియు ప్రాముఖ్యతను గుర్తించి, ఆయన నార్త్ సెంట్రల్ రైల్వే (ఎన్‌సిఆర్ ), నార్త్ ఈస్టర్న్ రైల్వే (ఎన్ఇఆర్) ఉత్తర రైల్వే (ఎన్‌ఆర్) పరిధిలోని వివిధ స్టేషన్లను సందర్శించి ప్రత్యక్ష కార్యకలాపాలను అంచనా వేశారు. ఈ పర్యటన సందర్భంగా ఆయన రైల్వే సిబ్బందితో సంభాషించారు, కీలక ఏర్పాట్లను పరిశీలించారు. అపూర్వమైన భక్తుల ప్రవాహాన్ని నిర్వహించడానికి అన్ని వ్యవస్థలు సజావుగా పనిచేస్తున్నాయని నిర్ధారించారు. వివిధ విభాగాల మధ్య సజావుగా సమన్వయాన్ని మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రశంసించారు అన్ని యాత్రికులకు సురక్షితమైన, సమర్థవంతమైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని సులభతరం చేయడంలో భారత రైల్వే నిబద్ధతను పునరుద్ఘాటించారు. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ నిరంతర మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు హోంమంత్రి అమిత్ షా, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, పొరుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు యాత్రికుల భారీ ప్రవాహాన్ని నిర్వహించడంలో అచంచలమైన సహకారాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

**రైల్వే కర్మయోగుల విశిష్ట అంకితభావం**

ఈ పర్యటన సందర్భంగా రైల్వే మంత్రి స్వయంగా సమావేశమై, ఇంత పెద్ద ఎత్తున జరిగిన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన రైల్వే సిబ్బందికి కృతజ్ఞతలుతెలిపారు. ప్రయాణికులకు సహాయం చేసే ఫ్రంట్‌లైన్ సిబ్బంది నుండి ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి, భద్రతను నిర్ధారించే పోలీసు సిబ్బంది వరకు, సజావుగా రైలు కార్యకలాపాలను నిర్వహించే ఇంజనీర్ల నుండి పరిశుభ్రతను కాపాడే సఫాయి కర్మీల వరకు, వైద్య సహాయం అందించే వైద్యులు పారామెడిక్స్ నుండి సహాయ కేంద్రాల అధికారులు ప్రయాణాన్ని సులభతరం చేసే బుకింగ్ సిబ్బంది వరకూ ప్రతి సహకారాన్ని గుర్తించారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని సజావుగా అమలు చేయడంలో సమన్వయంతో కృషి చేసిన టి.టి.ఈలు, డ్రైవర్లు, అసిస్టెంట్ డ్రైవర్లు, సిగ్నల్ టెలికాం సిబ్బంది, టి.ఆర్‌డి విద్యుత్ బృందాలు, సహాయక స్టేషన్ మాస్టర్లు, నియంత్రణ అధికారులు, ట్రాక్‌మెన్ రైల్వే నిర్వాహకులకు మొదటి నుండి చివరి వరుస వరకు ప్రతి ఉద్యోగికి ఆయన వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలిపారు. మొదటి నుండి చివరి వరస వరకు, స్టేషన్ల గుండా నడుస్తూ, ప్రోత్సాహకరమైన మాటలు పంచుకుంటూ, లక్షలాది మంది యాత్రికులకు సజావుగా మహాకుంభ మేళా 2025 అనుభవాన్ని నిర్ధారించడానికి 24 గంటలూ అవిశ్రాంతంగా పనిచేసిన వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## 7 గంటలకుపైగా విచారణ

పోసాని సహకరించలేదు: పోలీసులు



**ప్రజాపక్షం/రైల్వే కోడూరు:** ప్రముఖ సినీనటుడు పోసాని కృష్ణమురళిని గురువారం కోర్టు ఎదుట హాజరుపరిచారు. అంతకుముందు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆయనను సుదీర్ఘంగా విచారించారు. దాదాపు ఏడు గంటలకుపైగా ప్రశ్నించారు. అనంతరం గట్టి బందోబస్తు నడుమ రైల్వే కోడూరు జూనియర్ సివిల్ కోర్టులో పోసానిని పోలీసులు హాజరుపరిచారు. వైసీపీ తరపు న్యాయవాది పొన్నవోలు సుధాకర రెడ్డి కోర్టులో పోసాని కృష్ణమురళి బెయిల్ కోసం పిటిషన్ వేశారు. కోర్టు వద్దకు వైసీపీ నేతలు, కార్యకర్తలు చేరుకోవడంతో గందరగోళనం నెలకొంది. అయితే తమ విచారణకు పోసాని ఏ మాత్రం సహకరించడం లేదని పోలీసులు తెలిపారు. ఏ ప్రశ్న అడిగినా తెలియదు, గుర్తు లేదు, అవునా! అంటూ సమాధానాలు దాటవేస్తున్నారన్నారు. మీడియా సమావేశాల్లో మాట్లాడిన వీడియోలు ముందు పెట్టి ప్రశ్నించినాగానీ 'లవ్ యు రాజా' అంటూ తనదైన శైలిలో పోసాని ప్రవర్తిస్తున్నట్టు సమాచారం. అంతకు ముందు ఓబులవారిపల్లె పీఎస్‌లోనే పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించగా ఆయనకు ఆరోగ్య సమస్యలేమీ లేవని నిర్ధరించారు. ఆపై జిల్లా ఎస్పీ విద్యాసాగర్ అధ్వర్యంలో విచారణ జరిగింది. వైసీపీ అధికారంలో ఉండగా టీడీపీ నాయకులు చంద్రబాబు, నారా లోకేశ్, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పోసానిపై ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దీంతో ఆయనను హైదరాబాద్‌లో అరెస్టు చేసి అన్నమయ్య జిల్లాకు తరలించారు. వర్గాల మధ్య విభేదాలు రెచ్చగొట్టడం, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం, వ్యవస్థీకత నేరానికి పాల్పడడం వంటి అభియోగాలపై బీఎన్‌ఎస్‌లోని 196, 353(2), 111 రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదైంది.

# ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

పర్యవేక్షించిన కలెక్టర్ పమేలా సత్పతి

పట్టభద్రుల్లో 63.09 శాతం, టీచర్స్‌లో 85.12 శాతం (సాయంత్రం 4 వరకు)

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లాలో మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. దీంతో ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా ముగిసింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ స్థానానికి 16 మంది అభ్యర్థులు పోటీ చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు 3 లక్షల 55 వేల 159 ఉన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 27 వేల 88 మంది ఉన్నారు. అన్ని జిల్లాల్లో కలిపి 499 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 274 టీచర్స్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. 93 కామన్ పోలింగ్ స్టేషన్లు (గ్రాడ్యుయేట్, టీచర్స్) ఏర్పాటు చేశారు. మొత్తంగా అన్ని జిల్లాల్లో 773 పోలింగ్ స్టేషన్లలో ఎన్నికలు జరిగాయి. కరీంనగర్ జిల్లాలో 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 18 టీచర్స్ పోలింగ్ స్టేషన్లలో గ్రాడ్యుయేట్లు ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా చోట్ల ఆరు, ఏడు గంటల వరకు పోలింగ్ జరిగింది. పోలింగ్ ముగిసిన అనంతరం 15 జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో గల రిసెప్షన్ సెంటర్‌కు తరలించనున్నారు. గురువారం అర్ధరాత్రి వరకు అన్ని జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూములకు చేరుకోనున్నాయి. కరీంనగర్‌లోని డాక్టర్ స్ట్రీట్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గల గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. కరీంనగర్‌లోని ముకరంపురలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఎన్నికల పోలింగ్ స్టేషన్‌లో కలెక్టర్ క్యూలైన్‌లో వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదే పోలింగ్ కేంద్రంలో అడిషినల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పట్టభద్రుల అభ్యర్థి నరేందర్ రెడ్డి వారి సతీమణితో కరీంనగర్ దన్గర్ వాడీ పాఠశాలలో, కరీంనగర్ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపి వినోద్ కుమార్‌లు వాణిని కేతన్‌లో, బిఎస్‌పి అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ సతీమణితో కరీంనగర్‌లో ఓటు వేశారు. పట్టభద్రులు ఓటు నమోదులో చూపించిన ఉత్సాహం ఓటు వినియోగించుకోవడంలో చూపించలేదనే తెలుస్తోంది.

**భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో..**

మార్చి మూడో తేదీన కరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నారు. గతానికి భిన్నంగా జరిగిన ఈ ఎన్నికల్లో పోటీ పెరిగింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ స్థానానికి 16 మంది అభ్యర్థులు పోటీ చేసిన నేపథ్యంలో ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com